RNI.No. APTEL/2014/57702 Estd.: 2000 www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం


Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 12 ‖ సంచిక : 44 ‖ గుంటూరు ‖ సోమవారం, జూన్ 16, 2025 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 1.00 ‖ పేజీలు : 12

# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

- హాస్టల్లో ఉండే విద్యార్థులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త.
- సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు ఆరోగ్య బీమా




రాష్ట్రం మొత్తం గోల్డెన్ అవర్ బీమా పథకం అమలుఇంటికి దూరంగా హాస్టళ్లలో ఉండే విద్యార్థుల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వారికి 50 వేల రూపాయల వరకు ఆరోగ్య బీమా సదుపాయం కల్పించేందుకు ప్రణాళికలు రచిస్తోంది. సంక్షేమ వసతి గృహాల్లో ఉండే విద్యార్థుల కోసం ఈ పథకాన్ని తీసుకురాబోతుంది. విద్యార్థులకు చిన్నచిన్న అనారోగ్య సమస్యలు, దెబ్బలు తగిలినప్పుడు.. ఆలస్యం చేస్తే అవి దీర్ఘకాలిక సమస్యలుగా మారుతున్నాయి. వారిని ఆస్పత్రులకు తీసుకెళ్తే.. ఆ ఖర్చు సంక్షేమ అధికారులపై పడుతుండటంతో.. వారు వెనకాడాల్సిన పరిస్థితి ఉంది. ఈ క్రమంలో విద్యార్థులకి 50 వేల రూపాయల వరకు బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే ఈడాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల ఈ తరహా పథకాన్ని అమలు చేస్తున్నారు.సంక్షేమ వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు ఆరోగ్య భరోసా కల్పించేందుకు గాను గతేడాది అనగా 2024లో కోనసీమ జిల్లా కలెక్టర్ 'గోల్డెన్ అవర్ బీమా' పథకాన్ని తీసుకు వచ్చారు. ఈ క్రమంలో ఏపీలోని కూటమి ప్రభుత్వం.. రాష్ట్రవ్యాప్తంగా అన్ని హాస్టళ్లలో దీన్ని అమలు చేయాలని భావిస్తోంది. ఇందుకోసం అంబేద్కర్ జిల్లాలో ఈ పథకం అమలు తీరును పరిశీలిస్తోంది. అంబేద్కర్ జిల్లాలో వసతి గృహాల్లో ఉండే సుమారు 8వేల మందికి గోల్డెన్ అవర్ బీమా పథకం అమలు చేస్తున్నారు. వేదాంత సంస్థ వీరందరికి ఒక్కొక్కరికి రూ.200 చొప్పున ప్రీమియం చెల్లిస్తుంది. కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద ఈ బీమా ప్రీమియం మొత్తాన్ని వేదాంత కంపెనీ భరిస్తుంది.ఈ సమస్య పరిష్కారం కోసం గోల్డెన్ అవర్ బీమా పథకాన్ని తీసుకువచ్చారు. దీని ద్వారా ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం పొందేందుకు అవకాశం కలగడమే కాక.. ఒకటి, రెండు రోజులు ఆస్పత్రిలో ఇన్‌పేషెంట్లుగా చికిత్స పొందేందుకు కూడా అవకాశం ఉంది. ప్రస్తుతం అంబేద్కర్ జిల్లాలో దీని అమలు తీరును పరిశీలిస్తున్నారు. త్వరలోనే రాష్ట్రంలోని అని సంక్షేమ వసతి గృహాల్లో కూడా దీన్ని అమలు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోబోతుంది. ఇది విద్యార్థులకు శుభవార్త వంటిదే అని చెప్పవచ్చు.

## 18 ఏళ్లు పైబడిన మహిళలకు
# ఏపీ ప్రభుత్వం శుభవార్త

- త్వరలోనే మరో పథకం అమలుకు శ్రీకారం
- వారి ఖాతాలో రూ.18




ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చ దిశగా అడుగులు ముందుకు వేస్తుంది. ఇప్పటికే తల్లికి వందనం పథకం నిధులు విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే త్వరలోనే మరో పథకాన్ని ప్రారంభించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెడీ అవుతోంది. దీనిలో భాగంగా రాష్ట్రంలోని మహిళలకు శుభవార్త చెప్పింది. 18 ఏళ్లు నిండిన మహిళల ఖాతాలో రూ.18 వేలు జమ చేసేందుకు సిద్ధం అవుతోంది. ఆ వివరాలు..ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకంలో భాగంగా ఆడబిడ్డ నిధి పథకాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. దీని ద్వారా రాష్ట్రంలో 18 ఏళ్లు నిండిన అర్హులైన ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ.1500 చొప్పున ఏడాదికి రూ.18 వేలు ఆర్థిక సాయం అందించేందుకు రెడీ అయ్యింది. అర్హులైన ప్రతి మహిళకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించడమే ఈ పథకం ప్రధాన లక్ష్యం. దీని ద్వారా 18-59 ఏళ్ల మధ్య వయసు ఉన్న అర్హులైన ప్రతి మహిళకు నెలకు రూ.1500 నేరుగా వారి ఖాతాలో జమ చేయనున్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దీన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.మహిళలకు ఆర్థికంగా మద్దతు ఇవ్వడమే కాక.. వారి కుటుంబ ఆదాయాలను పెంచడమే లక్ష్యంగా ఆడబిడ్డ నిధి పథకం తీసుకు వచ్చిన కూటమి ప్రభుత్వం.. త్వరలోనే దాని అమలుకు శ్రీకారం చుట్టేందుకు సిద్ధమవుతుంది. 18 ఏళ్లు నిండిన బీపీఎల్ కుటుంబాలకు చెందిన మహిళలు ఈ పథకానికి అర్హులు. దీనికి ఎంపికైన లబ్ధిదారులకు నెలకు 1500 రూపాయల చొప్పున ఏడాదికి రూ.18 వేల ఆర్థిక సాయం అందనుంది . ఈపథకం ద్వారా ఆర్థిక సాయం పొందాలనుకున్న అర్హులైన లబ్ధిదారులు ఆన్‌లైన్, మీసేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ పథకం కోసం ఆధార్ కార్డ్, వయసు నిర్ధారణ కోసం డాక్యుమెంట్లు, బ్యాంక్ పాస్ బుక్ అవసరం.కూటమి ప్రభుత్వం ఆడబిడ్డ పథకం అమలు కోసం 2024-2025 బడ్జెట్‌లో రూ.3,341.82 కోట్లు నిధులు కేటాయించిన సంగతి తెలిసిందే. ఈ మొత్తంలో బీసీ మహిళలకు రూ.1069.78 కోట్లు కేటాయించగా.. మిగిలిన మొత్తంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన మహిళల కోసం రూ.629.37 కోట్లు, అలానే మైనారిటీ ఆడబిడ్డలకు రూ.83.79 కోట్లు, మిగతా మొత్తంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల మహిళల కోసం కేటాయించింది.

## ఏపీ విద్యార్థులకు ప్రభుత్వం మరో శుభవార్త




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థుల కోసం మరో కీలక నిర్ణయం తీసుకుంది. విద్యార్థుల చదువుకు ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదనే ఉద్దేశంతో విద్యా సంవత్సరం ప్రారంభం రోజునే.. విద్యార్థులకు కిట్లు, తల్లికి వందనం పథకం కింద నగదు అందజేసిన ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. పాఠశాల విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందించాలనే ఉద్దేశంతో.. విద్యార్థులకు విలువల విద్య పుస్తకాలను అందించనుంది. ప్రభుత్వ పాఠశాలల్లో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకూ చదివే విద్యార్థులకు విలువల విద్య పుస్తకాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందించనుంది. ఈ విద్యా సంవత్సరం నుంచే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు.మరోవైపు ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావును ఏపీ ప్రభుత్వం విద్యారంగ సలహాదారుగా నియమించుకున్న సంగతి తెలిసిందే . చాగంటి సూచనలతో రాష్ట్ర విద్య పరిశోధన, శిక్షణ మండలి.. ఈ విలువల విద్య పుస్తకాలను రూపొందించింది. ఒక్కో తరగతికి ఒక్కో పేరుతో ఈ విలువల విద్య పుస్తకాలను అందించనున్నారు. 6వ తరగతి చదివే విద్యార్థులకు 'తోరణాలు' పేరుతో.. 7వ తరగతి విద్యార్థులకు మనోవికాసం పేరిట, 8వ, 9వ తరగతి విద్యార్థులకు సూక్తి బోధ పేరుతో.. అలాగే పదో తరగతి విద్యార్థులకు అమృతధార పేరుతో ఈ విలువల విద్య పుస్తకాలను అందించనున్నారు.39 పేజీల వరకు ఉండే ఈ విలువల విద్య పుస్తకాల్లో.. అధికారులు క్యూఆర్ కోడ్ కూడా ఏర్పాటు చేశారు. ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా ఆయా పాఠ్యాంశాల వీడియోలు చూడొచ్చు. అలాగే ప్రముఖ క్యాన్సర్ వైద్యుడు నోరి దత్తాత్రేయుడు, ప్రముఖ చిత్రకారులు బాపు గురించి ఈ పుస్తకాల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. మరోవైపు విలువల విద్య పుస్తకాలతో పాటుగా.. 6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థుల వరకూ రాజ్యాంగం, లింగ సమానత్వంపైనా పుస్తకాలు అందిస్తారు.రాజ్యాంగం పౌరులకు కల్పించిన ప్రాథమిక హక్కులతో పాటుగా రాజ్యాంగం నిర్దేశించిన విధులు వంటి అంశాలను రాజ్యాంగం పుస్తకంలో వివరించనున్నారు. అలాగే వ్యవసాయ సంబంధిత పనుల్లో మహిళల భాగస్వామ్యం, ఇంటి పనులలో మహిళలకు పురుషులు సహాయం చేయాలనే వివరాలను లింగసమానత్వం పుస్తకంలో విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించనున్నారు. బాల్య వివాహాలు, వాటి వలన కలిగే అనర్థాలు వంటి అంశాలపైనా ఈ పుస్తకాల్లో విద్యార్థులకు వివరించనున్నారు.

## ఘనంగా వాషింగ్టన్‌లో
# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**రాణి రుద్రమగా కామసాని అనీలా ప్రత్యేక ఆకర్షణ**

వాషింగ్టన్: వాషింగ్టన్ తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. విభిన్న సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రాంగణం కళల కాంతులతో మెరిసిపోయింది. ఈ వేడుకలు స్థానిక ప్రవాస తెలంగాణ వాసుల్లో దేశభక్తిని, తెలంగాణ పట్ల అభిమానాన్ని చాటారు.వేడుకల్లో ముఖ్యాకర్షణగా నిలిచింది కలర్ ఫుల్ క్రియేషన్స్ అధినేత్రి కామసాని అనీలా ప్రదర్శించిన రాణీ రుద్రమ వేషధారణ. నేతన్న కళాకారులకు అండగా రూపొందించిన ప్రత్యేక డిజైన్లతో చేసిన ఫ్యాషన్ వాక్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ "రాయలసీమ బిడ్డ అయిన అనీలా తెలంగాణ కోడలిగా మా సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పడేలా రుద్రమదేవి వేషధారణలో చేసిన ప్రదర్శన అత్యంత ప్రశంసనీయం," అని కొనియాడారు. అలాగే సుప్రియ బండి మరియు అనీలా కామసానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో ఎంఎల్సీ ఎల్. రమణ, వాషింగ్టన్ తెలంగాణ అసోసియేషన్ అధ్యక్షుడు రాజేష్ బృందాల, ఇతర అసోసియేషన్ సభ్యులు, ప్రవాస భారతీయులు పెద్దఎత్తున పాల్గొన్నారు.తెలంగాణ



అభివృద్ధి, సంస్కృతి, స్వాభిమానాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పేలా ఈ వేడుకలు ప్రదర్శించిన తీరు అందరి ప్రశంసలు అందుకుంది.

**రాణి రుద్రమగా కామసాని అనీలా ప్రత్యేక ఆకర్షణ**

వాషింగ్టన్: వాషింగ్టన్ తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. విభిన్న సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రాంగణం కళల కాంతులతో మెరిసిపోయింది. ఈ వేడుకలు స్థానిక ప్రవాస తెలంగాణ వాసుల్లో దేశభక్తిని, తెలంగాణ పట్ల అభిమానాన్ని చాటారు.వేడుకల్లో ముఖ్యాకర్షణగా నిలిచింది కలర్ ఫుల్ క్రియేషన్స్ అధినేత్రి కామసాని అనీలా ప్రదర్శించిన రాణీ రుద్రమ వేషధారణ. నేతన్న కళాకారులకు అండగా రూపొందించిన ప్రత్యేక డిజైన్లతో చేసిన ఫ్యాషన్ వాక్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ "రాయలసీమ బిడ్డ అయిన అనీలా తెలంగాణ కోడలిగా మా సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పడేలా రుద్రమదేవి వేషధారణలో చేసిన ప్రదర్శన అత్యంత ప్రశంసనీయం," అని కొనియాడారు. అలాగే సుప్రియ బండి మరియు అనీలా కామసానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో ఎంఎల్సీ ఎల్. రమణ, వాషింగ్టన్ తెలంగాణ అసోసియేషన్ అధ్యక్షుడు రాజేష్ బృందాల, ఇతర అసోసియేషన్ సభ్యులు, ప్రవాస భారతీయులు పెద్దఎత్తున పాల్గొన్నారు.తెలంగాణ అభివృద్ధి, సంస్కృతి, స్వాభిమానాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పేలా ఈ వేడుకలు ప్రదర్శించిన తీరు అందరి ప్రశంసలు అందుకుంది.

## విమాన ప్రమాద మృతులకు
# నైటా సంతాపం

**ప్రమాదాల నివారణకు ఎయిర్ ఇండియా చర్యలు తీసుకోవాలి**

అహ్మదాబాద్ దుర్ఘటనలో చనిపోయిన మృతుల కుటుంబాలకు న్యూయార్క్ తెలంగాణ తెలుగు అసోసియేషన్ (నైటా) తీవ్ర సంతాపం ప్రకటించింది. న్యూయార్క్ లో జరిగిన ఓ కార్యక్రమంలో నైటా అధ్యక్షురాలు వాణి అనుగు, కార్యవర్గం, సభ్యులు మృతులకు నివాళులు అర్పించి, మౌనం పాటించారు. ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం ఎన్‌ఆర్‌ఐలుగా తమను తీవ్రంగా కలిచివేసిందని వారు అభిప్రాయపడ్డారు. విదేశాల్లో ఉ ంటున్న భారతీయుల సంఖ్య భారీగా పెరిగిందని, వారంతా భారతదేశం రాకపోకలకు తరచుగా ఎయిర్ ఇండియా విమానాల్లో ప్రయాణించేందుకు ప్రాధాన్యత ఇస్తారని తెలిపారు. ఎన్‌ఆర్‌ఐల్లో ఆత్మవిశ్వాసం నింపాలంటే భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు పునారావృతం కాకుండా తక్షణ చర్యలు చేపట్టాలని నైటా కార్యవర్గం భారత ప్రభుత్వాన్ని కోరింది.

# సంపాదకీయం

## పఠనాసక్తిని పాదుగొలిపే డిజిటల్ లైబ్రరీ

భారత ప్రభుత్వం పాఠశాల విద్యా మరియు సాక్షరత విభాగం ఆధ్వర్యంలో ప్రారంభించిన రాష్ట్రీయ ఇ-పుస్తకాలయం (జాతీయ డిజిటల్ లైబ్రరీ) అనేది దేశంలోని విద్యార్థులు, పిల్లలు, యువతలో పఠనపు అలవాట్లను పెంపొందించేందుకు తీసుకువచ్చిన వినూత్న కార్యక్రమం. నేషనల్ బుక్ ట్రస్ట్ ఇండియా (ఎన్‌బిటి ఇండియా) ద్వారా అభివృద్ధి చేయబడిన ఈ డిజిటల్ గ్రంథాలయం, భారతదేశంలోని ప్రతి పౌరుడికి ఉచితంగా నాణ్యమైన, సమగ్రమైన విజ్ఞానాన్ని అందించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే ఎన్‌డిఎల్ఐ వేదికగా దశల వారీగా 10 కోట్లకు పైగా పుస్తకాలు, రచనలు, డిజిటల్ వనరులు అందుబాటులో ఉన్నాయి. ఈ ప్రాజెక్ట్ యొక్క ప్రధాన లక్ష్యం కేవలం సమాచారాన్ని అందుబాటులో ఉంచడమే కాకుండా, ప్రత్యేకించి పిల్లలు, విద్యార్థులు, యువతలో చదవడం పట్ల ఆసక్తిని పెంపొందించడం, వారి జ్ఞానాన్ని విస్తృతం చేయడం. ఈ డిజిటల్ లైబ్రరీ (%ణఱస్త్రఱ్‌శ్రీ ూఱbతీaతీవ%) వివిధ రకాలైన కథలు, విజ్ఞాన వనరులు, సాహిత్యం మరియు అకాడెమిక్ కాని పుస్తకాలను జాతీయ స్థాయిలో సేకరించి, వాటిని డిజిటల్ రూపంలో అందిస్తుంది. ఇది ఆధునిక విద్యకు ఒక కొత్త మార్గాన్ని సుగమం చేస్తూ, జ్ఞాన సముపార్జనకు సరిహద్దులు లేవని నిరూపిస్తుంది. ఈ మహత్తర ప్రాజెక్టును నేషనల్ బుక్ ట్రస్ట్ ఇండియా (ఎన్‌బిటి), విద్యా మంత్రిత్వ శాఖ తన మార్గదర్శకత్వంలో అభివృద్ధి చేసింది. రాష్ట్రీయ ఇ-పుస్తకాలయం పిల్లలలో పఠనాభిరుచిని పెంపొందించడమే కాకుండా, భారతదేశం యొక్క గొప్ప సంస్కృతి, చరిత్ర, మరియు వైజ్ఞానిక ప్రగతి పట్ల లోతైన అవగాహన కల్పించడానికి నిరంతరం కృషి చేస్తుంది. 'మీ గ్రంథాలయం మీ జేబులో' అనే ఆకర్షణీయమైన భావనతో, ఇది భౌగోళిక, భాషా, ఆర్థిక అడ్డంకులను సమర్థవంతంగా తొలగిస్తుంది.తద్వారా సమాజంలోని ప్రతి వర్గానికి సమానమైన విద్యా అవకాశాలను కల్పిస్తుంది. ఈ లైబ్రరీలో కథలు, కవితలు, జీవిత చరిత్రలు, శాస్త్రీయ గ్రంథాలు, కామిక్స్, నవలలు, సైకాలజీ, ఆరోగ్యం, యోగా, ఆయుర్వేదం, మనస్తత్వశాస్త్రం, రాజకీయాలు, కంప్యూటర్ టెక్నాలజీ వంటి 1,000కు పైగా విభిన్న విషయాలు అందుబాటులో ఉన్నాయి.ప్రత్యేకంగా, భారతీయ సంస్కృతి, చరిత్ర, వివిధ భాషలు (హిందీ, తెలుగు, బెంగాలీ, సంస్కృతం, మరాఠీ మొదలైనవి)పై అపారమైన పుస్తకాలు ఉన్నాయి. అంతేకాకుండా, మతపరమైన గ్రంథాలు (హిందూ, బౌద్ధ, జైన, ఇస్లాం, క్రైస్తవ) కూడా విరివిగా అందుబాటులో ఉన్నాయి. ఈ వనరులు పిల్లలలో నైపుణ్యాలు, సామాజిక విలువలు, సమయ పాలన, మానవత్వం వంటి ఉత్తమ గుణాలను పెంపొందిస్తాయి. ఈ విస్తృతమైన సేకరణ ప్రతి ఒక్కరికీ, వారి ఆసక్తులకు అనుగుణంగా విజ్ఞానాన్ని అందిస్తుంది. రాష్ట్రీయ ఇ-పుస్తకాలయం యొక్క సేవలు అత్యంత ఆధునిక సాంకేతికతతో అనుసంధానించబడి ఉన్నాయి.ఇది వెబ్‌సైట్, ఆండ్రాయిడ్ మరియు ఐఓఎస్ యాప్‌ల ద్వారా విస్తృతంగా అందుబాటులో ఉంది.ఎలక్ట్రానిక్ పరికరాలు (మొబైల్, ట్యాబ్లెట్, ల్యాప్‌టాప్) ఉన్న ఏ వినియోగదారునికైనా సులభంగా డౌన్‌లోడ్ చేసుకోవడానికి లేదా ఆన్‌లైన్‌లో చదవడానికి ఇది అనుకూలంగా ఉంటుంది. భవిష్యత్తులో, మరిన్ని అంతర్జాతీయ మరియు స్థానిక ప్రచురణ సంస్థలతో సహకారంతో నాణ్యమైన పుస్తకాలను జోడించడానికి సమగ్ర ప్రణాళికలు రూపొందించబడ్డాయి. అయితే, ఈ సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవడానికి పాఠశాలలు, కళాశాలలలో డిజిటల్ లైబ్రరీ ట్రైనింగ్‌లు, ఎలక్ట్రానిక్ పరికరాల లభ్యతను పెంపొందించాల్సిన అవసరం ఉంది. ప్రతి విద్యా సంస్థలో గ్రంథపాలకులు (లైబ్రేరియన్లు) ఈ డిజిటల్ వనరులను ఎలా ఉపయోగించుకోవాలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మార్గదర్శకత్వం వహించాలి. ఇది డిజిటల్ అక్షరాస్యతను పెంపొందించి, విద్యను మరింత సులభతరం చేస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు మౌలిక వనరుల కొరతతో విద్యలో వెనుకబడతారు. రాష్ట్రీయ ఇ-పుస్తకాలయం వంటి డిజిటల్ వేదికలు వారికి ఇంటి నుండే ఉచితంగా పుస్తకాలు చదివే అవకాశం కల్పిస్తాయి. మొబైల్, ట్యాబ్లెట్, కంప్యూటర్ వంటి సాధనాల ద్వారా విద్యార్థులు ఎన్నో కథలు, విజ్ఞాన వనరులు, పోటీలకు అనుగుణమైన పాఠ్యాంశాలు చదవొచ్చు. ఇది పఠన శక్తిని, ఆత్మవిశ్వాసాన్ని పెంచి వారిలో విజ్ఞానాభివృద్ధికి దోహదం చేస్తుంది. జ్ఞాన ఆధారిత సమాజ లక్ష్యానికి ఒక్క అడుగు కూడా వెనుకబడకుండా ముందుకు సాగుతుంది. ఈ డిజిటల్ విజ్ఞాన సాగరం ప్రతి ఒక్కరినీ విజ్ఞాన తీరాలకు చేర్చి, వారిని మరింత ప్రకాశవంతమైన భవిష్యత్తు వైపు నడిపిస్తుంది. పాత కథలను కనుగొనండి, క్లాసిక్‌ల నుండి కొత్త విడుదలల వరకు వేలాది శీర్షికలను అన్వేషించండి. ప్రతి ఒక్కరూ తమకు నచ్చిన పుస్తకాలను ఎప్పుడైనా, ఏ పరికరంలోనైనా చదవడానికి ఈ డిజిటల్ వేదిక ఒక అద్భుతమైన అవకాశాన్ని కల్పిస్తుంది. ఈ లైబ్రరీ దేశవ్యాప్తంగా విజ్ఞాన విస్తరణకు కీలక పాత్ర పోషిస్తుంది.

# మత కోసం గురు అర్జన్ దేవ్ సాహిబ్ బలిదానం

సిక్కు సమాజం కోసం తన ప్రాణాలను సహితం త్యాగం చేసిన మహోన్నత వ్యక్తిగా గురు అర్జన్ దేవ్ చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలిచి పోయారు. ప్రతి ఏట 16 జూన్ రోజున గురు అర్జన్ దేవ్ సాహిబ్ బలిదాన దినాన్ని భక్తి పూర్వకంగా నిర్వహించుకోవడం, ఆయన్ని స్మరించుకోవడం అనాదిగా ఆచారంగా మారింది. ఈ రోజున సిక్కుల తమ మత గ్రంథాన్ని తొలి పేజీ నుంచి తుది పేజీ వరకు పూర్తిగా చదవడం, తీపి పదార్థాలను పంచడం, ఊరేగింపులు నిర్వహించడం జరుగుతుంది. ఈ రోజును కేవలం విచారకర పశ్చాత్తాప దినంగానే కాకుండా అతను చూపిన బాటలో నేటి తరం నడవాలనే సందేశం కూడా దాగి ఉందని గమనించాలి. గురు అర్జన్ దేవ్ సాహిబ్ బలిదాన చరిత్ర: మత భాని గుర్బాని 15 ఏప్రిల్ 1563న జన్మించిన గురు అర్జన్ దేవ్ సిక్కుల మతానికి మార్గదర్శకత్వం వహించిన 10 మంది సిక్కు గురువుల్లో ఒకడిగా, తన 18వ ఏటనే ఐదవ సిక్కు గురువుగా గుర్తింపు పొందారు. స్వర్ణ దేవాలయానికి పునాది వేసి, నిర్మాణం చేపట్టిన గురు అర్జన్ దేవ్ తర్వాత హర్మిందర్ సాహిబ్‌లో ప్రతిష్టించిన "ఆది గ్రంథం"లో ఆధ్యాత్మిక కవిత్వం, సంగీత రాగాలను సంకలనం చేశారు. తమ ఆదాయంలో 10 శాతం దానం చేయాలంటూ హితబోధ చేశారు. 1605లో నాటి మొగల్ చక్రవర్తి జహంగీర్ ఈ దేశాన్ని ఇస్లామిక్ సామ్రాజ్యంగా మార్చాలని చేసిన ప్రయత్నాలను వ్యతిరేకించి మత మార్పిడికి వ్యతిరేకంగా పోరాటం చేశారు. ప్రజలో పలుకుబడి, నమ్మకం కలిగిన గురు అర్జన్ దేవ్ చర్యలను అడ్డుకోవడానికి జహంగీర్ 1606లో గురు అర్జన్ దేవ్‌ను బంధించి లాహోర్ జైలులో వేశారు. గురు అర్జన్ దేవ్ పైన జరిగిన హింస ఊహకందనిది. మండుతున్న వేడి ప్లేట్లపై కూర్చోబెట్టడం, శరీరంపై కాలుతున్న ఇసుక పోయడం లాంటి భయానక చర్యలను ఐదు రోజుల పాటు కొనసాగించారు. గురు అర్జన్ దేవ్‌ను రావి నది వద్దకు తీసుకువెళ్లిన తర్వాత తిరిగి ఆయన వెనక్కి రాలేదు, ఎవరికీ కన్పించలేదు. 16 జూన్ 1606న గురు అర్జన్ దేవ్ "రావి నది" సమీపాన చిత్ర హింసలకు గురై అమరత్వం పొందాడని, ఆ రోజున సిక్కుల గుమిగూడి ఊరేగింపులు, ఆరాధన వేడుకలు, శాంతియుత సమావేశాలు నిర్వహిస్తూ ఆయన చూపిన మార్గంలో నడవడం, ఆయన త్యాగాన్ని గుర్తు చేసుకోవడం తరతరాలుగా కొనసాగుతూ వస్తున్నది. మతం పట్ల గురు అర్జన్ దేవ్ సాహిబ్ చూపిన విశ్వాసం, మతం కోసం ప్రాణ త్యాగానికి కూడా వెనకాడకపోవడం, చిత్ర హింసలు పెట్టినా మతం మారడానికి అంగీకరించక పోవడం లాంటి లక్షణాలు నేటి సిక్కు మత పౌర సమాజానికి దారి దీపాలుగా మారాలి, ఆయన త్యాగాల పునాదులపై శాంతియుత సమాజ నిర్మాణం జరగాలని ఆశిద్దాం.

# అంతర్జాతీయ జలపాత దినోత్సవం: ప్రకృతి వైభవాన్ని సంరక్షించే సంకల్పం



ప్రకృతి మనకు అందించిన అపురూపమైన వరాలలో జలపాతాలు ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉన్నాయి. అవి కేవలం శబ్దాల సముదాయంగా మ్రోగే నీటి ప్రవాహం కాదు %-% ప్రకృతి సౌందర్యానికి, వైవిధ్యానికి, ఆధ్యాత్మికతకు ప్రతీకలు. ప్రతి సంవత్సరం జూన్ 16న జరుపుకునే అంతర్జాతీయ జలపాత దినోత్సవం (%×ఔవతీఅ్‌ఱశీఅaశ్రీ ఔa్‌వతీటaశ్రీశ్రీ ఖaవ%), ఈ సహజ అద్భుతాలను గౌరవించేందుకు, వాటి పరిరక్షణ కోసం చర్యలు తీసుకోవాల్సిన సంకల్పాన్ని పునరుద్ఘాటించే సందర్భం. ఈ దినోత్సవానికి 2020లో ఆరంభమైన మూలాలు అధికారికంగానీ, ప్రభుత్వ ప్రోత్సాహంతోనుగానీ ప్రారంభం కాకపోయినా, సామాజిక మాధ్యమాల్లో ప్రకృతి ప్రేమికుల చైతన్యంతో విస్తృతంగా వ్యాప్తి చెందింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న జలపాతాల పట్ల అవగాహన పెంచేందుకు, వాటి పర్యావరణ ప్రాముఖ్యతను గుర్తించేందుకు ఇది ఒక సమిష్టి ప్రయత్నంగా మారింది. జలపాతాల వైశిష్ట్యం అనేకాంశాల్లో వ్యక్తమవుతుంది. వాటి భౌగోళిక నిర్మాణం, శబ్ద గంభీరత, చుట్టూ వ్యాపించే తేమ వాతావరణం అన్నీ కలిసి మనసును ముద్రించే అనుభూతిని అందిస్తాయి. విక్టోరియా, నియాగ్రా, ఏంజెల్, ఇగ్వాజు వంటి ప్రపంచ ప్రఖ్యాత జలపాతాలు లక్షలాది పర్యాటకులను ఆకర్షిస్తే, భారత దేశంలో జోగ్, అతిరప్పిలీ, దూద్‌సాగర్, నోహ్‌కలికై వంటి అద్భుతాలు దేశీయ పర్యాటక రంగానికి దన్నుగా నిలుస్తున్నాయి. జలపాతాల చుట్టుపక్కల ప్రాంతాలు అరుదైన జీవవర్గాలకు నివాసంగా మారుతాయి. తేమతో కూడిన ప్రత్యేక వాతావరణం అనేక వృక్షజాతులు, ఉభయచరాలు, పక్షులు, కీటకాలకు ఆశ్రయంగా నిలబెడుతుంది. ఇదే ప్రాంతాలు పర్యావరణ శాస్త్ర పరిశోధనలకు పుణ్యక్షేత్రాలుగా మారుతున్నాయి. అంతేకాదు, నదీ ప్రవాహం, భూగర్భ నిర్మాణం, తీవ్రమైన నీటి ఒత్తిడికి సంబంధించిన అనేక శాస్త్రీయ విశ్లేషణలకు ఈ జలపాతాలు సహజ ప్రయోగశాలలుగా పనిచేస్తాయి. భారతీయ సంప్రదాయంలో జలపాతాలు పునీత స్థలాలుగా భావించ బడతాయి. హిమాలయాల్లోని కొన్ని జలపాతాలు దేవతల నివాసంగా, తీర్థయాత్రలకు పుణ్యభూమిగా ప్రసిద్ధి పొందాయి. జలమంటేనే పవిత్రత అనే భావనతో, నదీ తటాలే పరిశుద్ధతకు ప్రతీకలుగా భావించే భక్తి సాంస్కృతిక శ్రద్ధ మన సంస్కృతిలో కనిపిస్తుంది. అయితే ఈ ప్రకృతి కానుకలు పలు ప్రమాదాలను ఎదుర్కొంటున్నాయి. పర్యాటక ఒత్తిడి, పరిశ్రమల ముట్టడి, ప్లాస్టిక్ వ్యర్థాలు, అరణ్య నిర్మూలన, గ్లోబల్ వార్మింగ్ వంటి సమస్యలు కొన్ని జలపాతాల స్వరూపాన్ని మార్చేస్తున్నాయి. కొన్ని జలపాతాలు అల్పపడుతున్నాయి, మరికొన్ని తమ శక్తి కోల్పోతున్నాయి. ఇది మన నిర్లక్ష్యం వల్లే జరుగుతోంది. ఈ దినోత్సవం సందర్భంగా మనం తీసుకోవలసిన కొన్ని ముఖ్యమైన చర్యలు: జలపాతాల వద్ద చెత్త వేయక పోవడం, ప్లాస్టిక్ నిషేధానికి కట్టుబడటం. సూచించిన మార్గాల్లోనే ప్రయాణించి, వృక్షజాలాన్ని, జీవులను తారుమారు చేయకూడదు. ప్రతి నీటి చుక్క విలువైనదని గుర్తించి, దాన్ని నిర్లక్ష్యంగా వాడకూడదు. పర్యాటక అభివృద్ధిని ప్రకృతి పరిరక్షణకు అనుగుణంగా రూపొందించాలి. జలపాతాల పరిరక్షణలో నిమగ్నమైన స్వచ్ఛంద సంస్థలకు మద్దతు అందించాలి. జలపాతాల ప్రాముఖ్యతపై నూతన తరం యువతలో చైతన్యం కలిగించాలి. జలపాతాలను గౌరవించడం అంటే ప్రకృతిని గౌరవించడం. అవి కేవలం ప్రకృతి అలంకారాలు మాత్రమే కాదు %-% జీవ పరిణామానికి ఆధారభూతాలు. వాటి సంరక్షణ మన బాధ్యత, మన భవిష్యత్తు కోసం మనం చేయవలసిన సమిష్టి కర్తవ్యం.




# ఆదర్శ సంపాదకులు ఖాసా సుబ్బారావు

గాంధేయవాదానికి, నీతి నియమాలకు నిలువెత్తు దర్పణంగా, బతికిన ప్రముఖ పత్రికా సంపాదకుడు ఖాసా సుబ్బారావు. నెల్లూరు జిల్లా కావలి పట్టణంలో యాజ్ఞవల్క్య బ్రాహ్మణ (ప్రథమశాఖ) సామాన్య మధ్యతరగతి కుటుంబంలో రామాబాయమ్మ, సుందర రామారావు దంపతులకు 1896, జనవరి 23న జన్మించారు. ఖాసా హైస్కూలు విద్య నెల్లూరులో పూర్తి చేసి మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాల నుండి ఫిలాసఫీ ప్రధాన విషయంగా డిగ్రీ పుచ్చుకున్నారు. డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ మద్రాసు కాలేజీలో వీరికి గురువు. ఈయనపై డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ బోధనల ప్రభావం జీవితాంతం ఉంది. డిగ్రీ పూర్తి అయిన తరువాత న్యాయ శాస్త్రంలో పట్టా సంపాదించారు. కానీ కారణాంతరాల వల్ల న్యాయవాద వృత్తి చేపట్టలేదు. పూర్వీకులు మహారాష్ట్ర ప్రాంతం నుండి నెల్లూరుకు వలసవచ్చారు. భార్య భవానిబాయి, తల్లి రామాబాయమ్మ లతో కలిసి నెల్లూరు జిల్లా పల్లిపాడులో గాంధీజీ ప్రారంభించిన పినాకినీ సత్యాగ్రహ ఆశ్రమంలో ఉన్నారు. చతుర్వేదుల వెంకటకృష్ణయ్య, దిగుమర్తి హనుమంతరావు, బుచ్చిక్రిష్ణమ్మ, కొండిపర్తి పున్నయ్య తదితర ఆశ్రమ వాసులతో కలిసి సత్యం, అహింస, బ్రహ్మచర్యం మొదలయిన 11 సూత్రాలను పాటిస్తూ, నిర్మాణకార్యక్రమంలో పాల్గొన్నారు. రాజమండ్రి వెళ్లి ఉపాధ్యాయ శిక్షణ పొందాడు. నెల్లూరు జిల్లా కందుకూరు జిల్లా బోర్డు మాధ్యమిక పాఠశాల ప్రధానోపాధ్యాయ పదవిలో కొంతకాలం పనిచేశాడు. ఈ ఉద్యోగం అతనికి సంతృప్తిని ఇవ్వలేదు. రాత్రి వేళల్లో స్కూలు సమీపంలో ఉన్న 50 మంది వయోజనులకు చదువు చెప్పి వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాడు. స్వాతంత్ర్యోద్యమ క్రమంలో గాంధీజీ సహాయ నిరాకరణ ఉద్యమ సందర్భంలో ఖాసా సుబ్బారావు 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని, సత్యాగ్రహ లక్ష్యాలను ప్రజలకు వివరించడానికి అనేక చోట్ల విస్తృతంగా పర్యటించారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నందుకు ఈయన 6 నెలల కఠిన కారాగార శిక్ష అనుభవించారు. 1931లో మద్రాసు చైనా బజారులో విదేశీ వస్తు బహిష్కరణ ఉద్యమంలో పాల్గొన్నప్పుడు పోలీసు లాఠీ దెబ్బలు తగిలి తీవ్ర రక్తస్రావం జరిగి మూర్ఛ పోయారు. ఈ సంఘటన బ్రిటీష్ పార్లమెంటులో ప్రకంపనలు సృష్టించింది. ఆ సంఘటనపై విచారణ



జరిపిన ఏక సభ్య కమిషన్ లార్డ్ లూథియన్ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఖాసా సుబ్బారావును పరామర్శించి లాఠీచార్జ్ ను తీవ్రంగా ఖండించింది. 1942-44ల మధ్య ఈయన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని 20 నెలల కారాగార వాసం నుభవించారు. మద్రాసు ప్రెసిడెన్సీలో నివసించే ఆంధ్రులు విపక్షకు గురయ్యే వారని టంగుటూరి ప్రకాశం భావించి మద్రాసాంధ్రులకు బాసటగా స్వరాజ్య పత్రికను స్థాపించి నడిపారు. ఉపాధ్యాయ వృత్తి తర్వాత 1921లో ఖాసా సుబ్బారావు మద్రాసుకు వెళ్ళి, ఓసారి జాతీయ భావాల ప్రచార కార్యక్రమంలో భాగంగా మద్రాసులోని స్వరాజ్య పత్రిక కార్యాలయానికి వెళ్లినప్పుడు అక్కడ ఉన్న టంగుటూరి ప్రకాశం పంతులు ఖాసా లోని దేశభక్తిని గమనించి తన బదులు స్వరాజ్య పత్రికలో సంపాదకీయం రాయడానికి సుబ్బారావును కోరారు. అది మొదలు సుబ్బారావు పత్రికా లోకంలో తన వైభవాన్ని విశేషంగా చాటు కున్నారు. భాష, భావ వ్యక్తీకరణ, స్పష్టత, నిర్భీతి లాంటి గుణాల వల్ల సుబ్బారావును పాఠక లోకం విశేషంగా అభిమానించింది. అప్పటి నుండి ఖాసాకు పత్రికా రంగంతో విడదీయరాని అనుబంధం ఏర్పడింది.అలా ఖాసా సుబ్బారావు చివరకు జర్నలిజం లోనే స్థిరపడి పోయారు. ఈ పత్రికకు ప్రకాశం పంతులు మేనేజింగ్ డైరెక్టర్‌గా, సంపాదకుడిగా వ్యవహరించాడు. కె.ఎం.ఫణిక్కర్ ఇన్‌ఛార్జ్ ఎడిటర్‌గా వ్యవహరించేవారు. ఖాసా సుబ్బారావుతో పాటు ఎస్.ఎన్.వరదాచారి, కోలవెన్ను రామకోటేశ్వర రావు, ఎం.చలపతిరావు మొదలైన వారు ఈ పత్రిక ఉప సంపాదకులుగా వ్యవహరించారు. జాతీయ భావాలు అధికంగా ఉన్న ఖాసాను ప్రకాశం పంతులు ఏరికోరి తన పత్రిక సంపాదకునిగా నియమించు కున్నారు. రాజాజీతో పాటు పలువురు రాజకీయ ఉద్దండులు ఆయన కలంపోటుకు గురయ్యారు. అయినప్పటికీ అందరూ ఆయన్ను ఎంతో గౌరవించే వారు. అభిమానించే వారు. టంగుటూరి ప్రకాశం ఈ పత్రికలో పనిచేసే కార్మికులకు వేతనాలు చెల్లించలేక పోతే ఖాసా కార్మికుల పక్షాన నిలిచారు. కార్మికులకు వేతనాలు చెల్లించాలని ప్రకాశంకు ఘాటైన లేఖలు వ్రాసేవారు. ఆర్థిక సంక్షోభం వల్ల ఈ పత్రిక మూతబడింది. 1936 వరకు స్వరాజ్యలో పనిచేసిన ఖాసా అనంతరం కోల్‌కతా నుండి వెలువడే ఇండియన్ ఫైనాన్స్, ముంబాయి నుండి వెలువడే ఫ్రీ ప్రెస్ జర్నల్‌లో పని చేశారు. ఆ తరువాత ఇండియన్ ఎక్స్‌ప్రెస్ జాయింట్ ఎడిటర్‌గా, ఎడిటర్‌గా పనిచేశారు. ఆంధ్రప్రభకు తొలి సంపాదకులు ఆయనే. స్వతంత్ర భావాలు కలిగిన ఖాసా ఇతర పత్రికలలో ఇమడలేక స్వంతంగా పత్రికను ప్రారంభించారు. తన మిత్రుడు ఉప్పులూరి కాళిదాసు సహకారంతో 1946లో స్వతంత్ర అనే ఆంగ్ల వార పత్రికను ప్రారంభించారు. 1948లో తెలుగు స్వతంత్రను ప్రారంభించారు.

ఈ రెండు వార పత్రికలను పదేళ్ల పాటు బలమైన రాజకీయ వార్తా పత్రికలుగా నడిపారు. తెలుగు స్వతంత్రలో చాలా అపురూపమైన సాహిత్యం చోటు చేసుకుంది. ఆ రచనలకు పారితోషికం ఇచ్చే సంప్రదాయం తొలినాళ్ళలో లేకున్నా అప్పటికి ఔత్సాహిక రచయిత అయిన భరాగో ఉత్తరంలో కోరడంతో సరిదిద్దుకుని ఆపైన రచనలకు పారితోషికం ఇచ్చే సంప్రదాయం ప్రారంభించారు. నైతిక విలువలతో నీతినియమాలతో జీవించిన ఆయన 1961 జూన్ 16న మరణించారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు



మధిర జూన్ 15 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్, ప్రణాళిక శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క జన్మదినం సందర్భంగా మధిర పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు మల్లు భట్టి విక్రమార్కకిహృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం పదవి హోదాలో తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి ఎన్నో సేవలు అందిస్తున్న మల్లు భట్టి విక్రమార్క ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్, బాణావత్ వెంకటరమణ నాయక్, షేక్ షన్ను వివిధ హోదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయంలో ఘనంగా మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు



మధిర జూన్ 15 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్, ప్రణాళిక శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క జన్మదినం సందర్భంగా మధిర పట్టణం లోని భట్టి విక్రమార్క క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. మల్లు భట్టి విక్రమార్క కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, పేదలకు బలహీన వర్గాలకు ఉపయోగపడే విధంగా కార్యక్రమాలు అమలు చేయటం అభినందనీయం అన్నారు. భట్టి విక్రమార్క ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలందరికీ అందజేయాలన్నదే ఉద్దేశం అన్నారు. మల్లు భట్టి విక్రమార్కఆయురారోగ్యాలతో సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోనా ధని కుమార్, రంగా హనుమంతరావు, ఇది అనిల్ కుమార్ నెహ్రూ, కరివేద సుధాకర్ రావు, రంగా శ్రీనివాసరావు, పారు పల్లి విజయ్ కుమార్, కోట వెంకటకృష్ణ, దేవి శెట్టి రంగారావు, కర్నాటి రామారావు, యన్నం కోటేశ్వరరావు, మునుగోటి వెంకటేశ్వరరావు, మొండితోక సుధాకర్, పల్ల పోతు ప్రసాదరావు, కటికల సీతారామిరెడ్డి, సిద్ధంశెట్టి సందీప్, కర్లపూడి వాసు, చేరుకూరి నాగార్జున, ఎల్వీ రెడ్డి, దురిచేటి జగన్నాథ చారి, బోయపాటి వెంకటేశ్వర రావు, గద్దల నాని, కొంగర రవి, గద్దల రాజ, సామినేని రామనాథం తదితరులు పాల్గొన్నారు.

## ఆదరణ సేవ ఫౌండేషన్, ఆర్కె ఫౌండేషన్ అనాధాశ్రమాలలో భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు అన్నదాన కార్యక్రమాలు.



మధిర జూన్ 15 (వుదయం ప్రతినిధి) జనహృదయనేత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ రాష్ట్ర ఆర్థిక విద్యుత్ శాఖ మాత్యులు,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మధిర 15వ వార్డు మాజీ కౌన్సిలర్ కోనా ధని కుమార్, ఇది అనిల్ కుమార్ నెహ్రూ నేతృత్వంలో ఆర్కె ఫౌండేషన్ అనాధాశ్రమం, ఆదరణ సేవ ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కేకు కత్తిరించి అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా కోనా ధని కుమార్, ఇది అనిల్ కుమార్ నెహ్రూ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభ్యున్నతిలో తనదైన ముద్ర వేసుకొని మధిర పట్టణాన్ని అత్యున్నత శిఖరాలకు ఎగురింపజేసినమహోన్నతుని జన్మదిన వేడుకలు ఆర్కే ఫౌండేషన్ అనాధాశ్రమం, ఆదరణ సేవా ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో జరుపుకోవడం ఎంతో సంతోషకరం అన్నారు. ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న మతిస్థిమితం కోల్పోయిన వారికి దగ్గరుండి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం శ్రీ మల్లు భట్టి విక్రమార్కకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ అన్నదానం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులను అనాధ ఆశ్రమాల నిర్వాహకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కరివేద సుధాకర్ రావు, రంగా శ్రీనివాసరావు, పారుపల్లి విజయ్ కుమార్, కోట వెంకటకృష్ణ, దేవి శెట్టి రంగారావు, యన్నం కోటేశ్వరరావు, మునుగోటి వెంకటేశ్వరరావు, మొండితోక సుధాకర్, కటికల సీతారామిరెడ్డి, పల్ల పోతు ప్రసాదరావు, సిద్ధంశెట్టి సందీప్, కర్లపూడి వాసు, చేరుకూరి నాగార్జున, ఎల్వీ రెడ్డి, దురిచేటి జగన్నాథ చారి, బోయపాటి వెంకటేశ్వర రావు, గద్దల నాని, కొంగర రవి, గద్దల రాజ, సామినేని రామనాథం తదితరులు పాల్గొన్నారు

## గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు మెడికల్ క్యాంపులు ఎంతో ఉపయోగపడతాయి.

### రాజ్ మహమ్మద్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధరావుపేటలో మెగా మెడికల్ క్యాంప్.



ఖానాపురం జూన్ 15 (వుదయం ప్రతినిధి) గ్రామీణ ప్రాంతాలలో నివసించే ప్రజలకు మెడికల్ క్యాంపులు ఎంతో ఉపయోగపడతాయని రాజ్ మహమ్మద్ మెమోరియల్ ట్రస్ట్ రుద్రంపూర్ అధినేత పాషా జునైద్ అన్నారు. మండలంలోని బుధరావుపేట గ్రామంలోని హైదరాబాద్ యశోద హాస్పిటల్, ఖమ్మం శరత్ మాక్స్ విజన్ కంటి హాస్పిటల్ వైద్య బృందంరాజ్ మహమ్మద్ మెమోరియల్ ట్రస్ట్ రుద్రంపూర్ సమక్షంలో గ్రామంలోని బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ ఇంగ్లీష్ మీడియం డైరెక్టర్స్ సహకారంతో మెగా మెడికల్ క్యాంపులో కంటి పరీక్షతోపాటు ఈసీజీ బొక్కల అరుగుదల సంబంధించిన టెస్టులు జనరల్ చెకప్ ఉచితంగా చేసి మందులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాదు యశోద హాస్పిటల్ వైద్య బృందం, ఖమ్మం శరత్ మాక్స్ విజన్ కంటి ఆస్పటల్ వైద్య బృందం, వెంకటరామనరసయ్య, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, డైరెక్టర్స్ యూసఫ్ అలీ, ఫాతిమా, చాంద్ పాషా పాఠశాల సిబ్బంది గ్రామస్తులు.రాజ్ మహమ్మద్ మెమోరియల్ ట్రస్ట్ బృందం జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## సైనిక్ స్కూలులో సీటు సాధించిన మధిర విద్యార్థి చరణ్ జీత్



మధిర జూన్ 15 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన తెలంగాణ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ( టి సెట్ ) లో 334 వ ర్యాంకు సాధించి కరీంనగర్ లోని సైనిక్ స్కూలులో మధిర కు చెందిన చరణ్ జీత్ సీటు సాధించారు. రాష్ట్రవ్యాప్తంగా టీసెట్ లో 35 వేల మంది విద్యార్థులు పరీక్ష రాయగా 800 మంది విద్యార్థులు మెడికల్, ఫిజికల్ టెస్టులకు అర్హత సాధించారు. సైనిక్ స్కూల్లోని 80 సీట్లకు 1:10 నిష్పత్తిలో నిర్వహించిన మెడికల్ ఫిజికల్ టెస్టులలో ప్రతిభను చాటి మధిరకు చెందిన గద్దల చరణ్ జీత్ ఎంపికయ్యారు. సైనిక్ స్కూలుకు ఎంపికైన విద్యార్థి 1 నుండి 3వ తరగతి వరకు మధిరలోని శ్రీ చైతన్య పాఠశాలలో 4,5 తరగతులు మధిరలోని ప్రభుత్వ ఎంపీపీ ఎస్ బాలికల పాఠశాలలో చదివారు. టి సెట్ ఎంట్రన్స్ టెస్ట్ కు మధిరలోని శ్రీకృష్ణ నవోదయ కోచింగ్ సెంటర్లో శిక్షణ తీసుకున్నారు. సైనిక్ స్కూల్లో సీటు సాధించిన చరణ్ జీత్ 6 నుండి ఇంటర్మీడియట్ వరకు ఉచితంగా చదవనున్నారు. పేదరికంలో ఉన్న విద్యతోపాటు, మెడికల్, ఫిజికల్ టెస్టులలో ప్రతిభ కనబరిచి సైనిక్ స్కూల్లో ఖమ్మం జిల్లా నుండి సీటు సాధించిన చరణ్ జీత్ ను పలువురు అభినందించారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం

### అన్నిదాలకంటే-అన్నదానం గొప్పది



బెల్లంపల్లి, జూన్ 15 (వుదయం ప్రతినిధి) బెల్లంపల్లి పట్టణంలో ఆదివారం కాంట చౌరస్తాలో అమ్మ ఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజెక్ట్, టెక్నో డాన్స్ అకాడమీ ఆద్వర్యంలో అన్నదానం నిర్వహించారు.నిరుపేదలకు ప్రతి ఆదివారం నిర్విరామంగా కొనసాగించాలనే సదుద్దేశంతో 05/04/2020న ప్రారంభించి ఆనాటి నుండి నేటివరకు బెల్లంపల్లి పట్టణంలో అన్నమో రామచంద్ర అని అలమటించే వారికి దాతల సహకారంతో ఎందరికో...ఆకలి తీరుస్తూ 330 వారాలకు చేరుకుందని అన్నారు. అమ్మ ఒడి అన్నదాత ప్రాజేక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ,అమూల్య,గన్నెవరం తిరుమల చారి, మాటూరి వర ప్రసాద్, ఎండి ఏజాజ్,ఎండీ యుసుఫ్,చెందుపట్ల లింగమూర్తి,పోతుగంటి భరత్ రుషి,చింతకుంట్ల రాజేందర్,కామేర శివ, పాల్గొన్నారు

## నేడు, రేపు పర్వతగిరి మండల కేంద్రంలో సోమవారం భారతి రెవెన్యూ సదస్సు...

### పర్వతగిరి తాసిల్దార్ టి వెంకటస్వామి.

పర్వతగిరి, జూన్ 16 (వృదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో నేడు సోమవారం, రేపు మంగళవారం సోమవారం



భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ టీ.వెంకటస్వామి తెలిపారు. ప్రభుత్వం భూ సంబంధ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం తీసుకు వచ్చిందన్నారు.మండల కేంద్రం రైతులు భూ సమస్యలు ఉంటే దరఖాస్తు చేసుకొని పరిష్కరించుకోవాలన్నారు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 వరకు సదస్సు ఉంటుందన్నారు. రేపటితో రెవెన్యూ సదస్సులు ముగుస్తాయని తహసిల్దార్ టి వెంకటస్వామి తెలిపారు.

## టీజీడబ్ల్యూడబ్ల్యూసి ఆధ్వర్యంలో ఎస్సై కి ఘన సన్మానం



జన్నారం,జూన్ 15(వుదయం విలేఖరి) తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష ను ఘనంగా సన్మానించారు.బదిలీపై నూతనంగా వచ్చిన ఎస్సై జి.అనుషను ఆ సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు కల్లెడ భూమయ్య ఆదివారం రోజున రాష్ట్ర,మండల నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కల్లెడ భూమయ్య మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో శాంతి భద్రతలు, మహిళా భద్రత, సామాజిక న్యాయం పరిరక్షణకు ఎస్సై మరిన్ని సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సేపూర్ గోపాల్, అమరగొండ తిరుపతి, మహమ్మద్ హసన్, మండల అధ్యక్షులు మగ్గిడి తిరుపతి, జనరల్ సెక్రటరీ దుమ్మల ఎల్లయ్య (రెడ్డి ),మండల నాయకులు దుర్గం లచ్చన్న,ఎండి. ఖాదర్ భాయ్,కల్లెడ నరేష్,మేడిశెట్టి రవి,మరిపెల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## విమాన ప్రమాదంలో మరణించిన బాధితులకు శ్రద్ధాంజలి ఘటించిన మధిర స్విమ్మర్స్



మధిర జూన్ 15 (వుదయం ప్రతినిధి) మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులందరూ అహ్మదాబాద్ (గుజరాత్)లో మరణించిన విమాన ప్రమాద బాధితులకు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటిస్తూ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు శీలం నరసింహారావు మాట్లాడుతూ లండన్ వెళుతున్న ఫ్లైట్ టేకాఫ్ అవ్వగానే రెండు ఇంజన్లు ఒకేసారి విఫలం అవ్వడం చాలా దారుణమని దాదాపుగా 250 మంది ప్రయాణీకులు, సిబ్బంది, మెడికల్ విద్యార్థులు మరణించడం ప్రమాదానికి గల కారణం శాస్త్ర వేత్తలకు కూడా అంతుపట్టడం లేదని ఏది ఏమైనా సాంకేతిక పరిజ్ఞానం ఇంకా అభివృద్ధి చెందాలని ఆ పరిజ్ఞానం పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని చనిపోయిన బాధిత కుటుంబాలకు మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో చెరుకూరి కృష్ణారావు, పల్లపోతుల ప్రసాదరావు,వెలివేల శ్రీధర్,గుర్రాల శ్రీనివాసరెడ్డి, కటకం రాంబాబు,ఆదూరిఅబ్రహం,వేములఆంజనేయులు ,ఊటుకూరి భాస్కరరావు,కంచి పోగుఆదం,కళ్యాణపుపున్నయ్య,తూములూరి రాజా,ఎల్ అప్పారావు,రంగశెట్టి శ్రీను,బనగండ్లపాటి మూర్తి,బజాజ్ సాంబిరెడ్డి,జంగా శ్రీనివాసరెడ్డి,కొలగాని ప్రసాద్,ఇన్ స్టైల్ రాము,చల్ల సత్యనారాయణ,దాచేపల్లి మురళి కృష్ణ,దాచేపల్లి రాము,కస్తాల సతీష్, ఏలూరు దుర్గాప్రసాద్, శీలం శ్రీనివాస్ రెడ్డి, వేమిరెడ్డి రవీందర్ రెడ్డి, ఒట్టే సైదులు,సముద్రాల ఉపేందర్,కొత్తూరు నరసింహారావు ,నంబూరు మురళి, నీరుకొండ మురళి తదితరులు పాల్గొన్నారు

## పేదవాడి నడ్డి విరుస్తున్న తెలంగాణ ఆర్టీసీ

(గద్వాల జూన్ 15 వుదయం ప్రతినిధి) వామ్మో పేదవాడి నడ్డి విరుస్తున్న తెలంగాణ ఆర్టీసీ.డీజిల్ టోల్గేట్ రేట్ పెరిగిన చార్జీల బాదుడే బాదుడు. పేద ప్రజలు ప్రయాణం చేయాలంటే భయం భయంగా బయలుదేరే దుస్థితి తెలంగాణలో నడిగడ్డ పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ వైద్యశాలలో అరకొరత వైద్యం పక్క రాష్ట్రమైన కర్నూల్ కు బయలుదేరీ చూయించుకోవడానికి వెళ్లాలంటే చార్జీలతో ఈ ఆర్టీసీ బాదుడే బాధడు తెలంగాణ రాష్ట్రంలో నడిగడ్డ ప్రాంతంలో ప్రభుత్వ పథకాలను తీసుకొస్తున్నామని చెబుతూ కాలయాపనకే పరిమితం అయిపోయింది పేదవాడి నడ్డి విరుస్తున్న ప్రాంతంలో వివిధ పార్టీల రాజకీయ నాయకులు రాజకీయాలపై పెట్టిన దృష్టి పేద ప్రజలపై ఎందుకు దృష్టి పెట్టడం లేదనీ ఆర్టీసీ బస్సులో ప్రజలు చర్చించుకుంటున్నారు టోల్ ప్లాజా నందు బస్సు పాస్ రేట్ పెరగడంతో గద్వాల నుండి కర్నూలుకు 100 ఉన్న చార్జి 120 రూపాయలు, గద్వాల నుండి ఎర్రవల్లి చౌరస్తాకు 30 రూపాయలు ఉన్న చార్జి 40 రూపాయలు చేసినారు గద్వాల నుండి



ఎర్రవల్లి చౌరస్తాకు ఎన్ని టోల్ ప్లాజాలు ఉన్నాయో ఆర్టీసీ కీ సంబంధిత అధికారులు తెలుపగలరని తెలంగాణ ఆర్టీసీ బస్సులో ప్రయాణికుల చర్చలు పేద వాడిపై అదనపు చార్జీల గురించి ప్రశ్నించే ఏ రాజకీయ నాయకులు గద్వాల నడిగడ్డ ప్రాంతంలో లేకపోవడం దురదృష్టకరమంటూ ప్రజలు లబోదిబోమని తల బాదుకుంటున్నారు.గద్వాల నుండి అల్లంపూర్ చౌరస్తా పెబ్బేరు వనపర్తి వరకు ఎలాంటి టోల్ ప్లాజాలు లేవు మరి ఎందుకు అదనపు చార్జీలు అని ప్రజల వాదన.

## నూతనంగా పట్టా పాసు బుక్కులు పొందిన రైతులు రైతు భరోసా కు దరఖాస్తు చేసుకోవాలి.

**-పర్వతగిరి మండల వ్యవసాయ అధికారి ప్రశాంత్ కుమార్.**

**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి టెలికాన్ఫరెన్స్ రైతు వేదికలకు హాజరు కాగలరు.**



పర్వతగిరి, జూన్ 16 ( వృదయం ప్రతినిధి): పర్వతగిరి మండలంలోని రైతులు 2025 వర్షాకాలానికి సంబంధించి నూతనంగా పట్టా పాసు బుక్కులు పొందిన రైతులు భరోసా పథకంలో ఈ నెల 20 లోపు దరఖాస్తు చేసుకోవాలని పర్వతగిరి మండల వ్యవసాయ అధికారి ప్రశాంత్ కుమార్ ఆదివారం ప్రకటనలో తెలిపారు రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకునే రైతులు పట్టాదారు పాసుబుక్కు బ్యాంకు ఎకౌంటు వివరాలను రైతు భరోసా పోర్టల్ లో నమోదు చేసుకోవాలని సూచించారు నూతనంగా దరఖాస్తు చేసుకునే రైతులు వ్యవసాయ శాఖ సూచించిన దరఖాస్తు ఫారం పట్టాదారు పాసు బుక్కు జిరాక్స్ ఆధార్ కార్డు జిరాక్స్ బ్యాంక్ ఎకౌంటు జిరాక్స్ లను పర్వతగిరి మండలానికి సంబంధించిన రైతులు వరద గిరి క్లస్టర్ వ్యవసాయ ఏఈఓ అధికారులకు అందజేయాలని మండల వ్యవసాయ అధికారి ప్రశాంత్ కుమార్ తెలిపారు. అలాగే నేడు సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి టెలికాన్ఫరెన్స్ కలదు మండల రైతులు వడ్లకొండ ఏనుగల్లు రైతు వేదికలో హాజరు కాగలరని వ్యవసాయ అధికారి ప్రశాంత్ కుమార్ తెలిపారు.

## తెలంగాణలో విద్యార్థుల బస్ పాస్ ఛార్జీలు పెంచడం సిగ్గుమాలిన చర్య

**కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన అభయస్తం మేనిఫెస్టో బోకస్.**

**పర్వతగిరి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు.**



పర్వతగిరి, జూన్ 15 (వృదయం ప్రతినిధి): పర్వతగిరి మండల కేంద్ర టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణలో విద్యారంగం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం శాడిస్ట్ చర్యలు మానుకోవాలి, ప్రస్తుతం 1150 ఉన్న స్టూడెంట్స్ పాస్ ఆర్డినరీ బస్సు రేట్లు 1400కు పెంచడం, 1300 ఉన్న మెట్రో ఎక్స్ప్రెస్ పాసులను 1600లకు పెంచడం,1450 ఉన్న మెట్రో డీలక్స్ పాసు 1800 పెంచడం విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందు పేద విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం శాపంగా మారింది అన్నారు . ఎన్నికల్లో ఇచ్చిన హామీలల్లో ఏ ఒక్కటి విద్యార్థులకు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా భరోసా కార్డు ఐదు లక్షలు,ప్రతి విద్యార్థిని విద్యార్థికి ఫ్రీ ఇంటర్నెట్ సౌకర్యం,ప్రతి మండలానికి అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన పాఠశాల ఏర్పాటు చేస్తామని ఉచిత ట్రాన్స్పోర్ట్ సౌకర్యం కల్పిస్తామని మాట తప్పిన కాంగ్రెస్,అమ్మాయిలకు ఉచిత ఎలక్ట్రిక్ స్కూటీలు,ఇంటర్ పాస్ అయిన వారికి 25,000 డిగ్రీలు పాస్ 50,000 పీజీ పాసైన వారికి 1,00,000 పోస్ట్ గ్రాడ్యుయేట్ పూర్తయిన వారికి?1,50,000 వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి పంగనామాలు పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వమని ఎర్రబెల్లి రాజేశ్వరరావు అన్నారు.

# చైన్ స్నాచింగ్ దుండగులను పట్టుకున్న పోలీసులు.

**-అక్రమ సంబంధం పెట్టుకున్న వ్యక్తితో కలిసి దొంగతనం.**



పర్వతగిరి , జూన్ 15 (వృదయం ప్రతినిధి): వర్ధన్నపేట మండలంలోని నల్లబెల్లి గ్రామానికి చెందిన పేరంబదూరు సుజాత (65) తన మెడలోని బంగారు పుస్తెలు తాడుని ఇద్దరు వ్యక్తులు కొట్టేసారిని ఫిర్యాదు చేయగా శనివారం పోలీసులు వారిని పట్టుకొని రిమాండుకు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పేరంబదూరు సుజాత ఇంటికి తన ఆడబిడ్డ మనవరాలు అయిన రామాయణం హేమలత భర్త రాము (31) ఖమ్మం లో ఉంటుంది. పదిరోజుల క్రితం చుట్టపు చూపుగా వచ్చిన ఆమె తాగుడుకు జల్సాలకు అలవాటు పడి ఇంట్లో డబ్బులు కావాలని గొడవచేయడం తో వారు ఇవ్వలేదనే దురుద్దేశంతో ఇంటి పక్కనే ఉన్న సుజాత ఒంటరిగా ఉంటున్నది గమనించి తన మెడలోని గొలుసు కాజేయాలనే దురుద్దేశం తో అక్రమ సంబంధం పెట్టుకున్న పడియాల రాము తో కలిసి ఈ దొంగతనానికి పసిగట్టిందని తెలిపారు. పథకం ప్రకారంమే నల్లబెల్లి గ్రామ శివారులోని తన లవర్ ని పిలిపించుకొని రాత్రి అందాద 10 గంటలకు ముసలావిడను మాటల్లో పెట్టీ అరవకుండా నోటిని మూసివేసి రెండు తులాల బంగారు గొలుసు లాక్కొని కిందపడేసి బైక్ పై వచ్చిన తన లవర్ తో కలిసి పరారైందని అన్నారు. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా వారిని ఖమ్మం నుండి వెంబడించగా వరంగల్ కి వచ్చి ఆ బంగారు అభరణాన్ని అమ్మేందుకు ప్రయత్నిస్తుండగా వర్ధన్నపేట శివారులో తనిఖీలు చేస్తున్న పోలీసులకు స్కుటిపై అనుమానస్పదంగా వెళ్తున్న వారిని గుర్తించి సోదాలు చేయగా దొంగిలించిన రెండు తులాల పుస్తెలు తాడుతో దొరికిపోయారని వివరించారు. అనంతరం వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కితరలించారు. ఈ కేసును చేదించడంలో ప్రతిభ కనబరిచిన ఎస్సై మేరుగు రాజు,కానిస్టేబుల్లు సురేష్,రంజిత్, కల్పన, సానియా ఫర్లహాన లను సిఐ శ్రీనివాసరావు అభినందించారు.

# ఘనంగా డిప్యూటీ సీఎం భట్టి జన్మదిన వేడుకలు : మట్టా



సత్తుపల్లి జూన్ 15 (వృదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి వారికీ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన డాక్టర్ మట్టా దయానంద్.

కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు నారాయణ వరపు శ్రీనివాసరావు గాదె చెన్నారావు కమల్ పాషా దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# వృదయం ఎఫెక్ట్

- రంగ సముద్రం చెరువుకు మరమ్మతులు



బెల్లంపల్లి,జూన్15 (వృదయం ప్రతినిధి) తాండూరు మండలం కాసిపేట రంగ సముద్రం చెరువు తూముకు మరమ్మత్తులు చేయండి అని ఈనెల 6న వృదయం దిన పత్రికలో ప్రచురించిన కథనానికి ఇరిగేషన్ అధికారులు స్పందించారు. శనివారం తూముకు మరమ్మతులు చేశారు. ఈ సందర్భంగా వృదయం రిపోర్టర్ కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

# యాదవులు సామాజిక ఆర్థిక, రాజకీయంగా బలోపేతం కావాలి



భూపాలపల్లి, జూన్ 15(వృదయం జిల్లా ప్రతినిధి) : భూపాల పల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలో తెలంగాణ యాదవ మహాసభ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు జున్ను సదయ్యయాదవ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా తెలంగాణ యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏష బోయిన సాంబయ్య యాదవ్ హాజరైనారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో బిసి కులాలలో అత్యధిక జనాభా కలిగిన యాదవులకు ఈ ప్రభుత్వం సరియైన గౌరవాన్నీ కల్పించక (మంత్రి పదవి, పార్టీ పదవులు నామినేటెడ్ పోస్టులు) ఇవ్వక పోవడం బాధాకరమని సాంబయ్య యాదవ్ అన్నారు. యాదవులు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్నో ఆశలతో ఓటువేసి గెలిపించారు. యాదవ ఫెడరేషన్ కు నిధులు కేటాయించక పోవడంతో సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా వెనుక బడి అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారని సాంబయ్య యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం యాదవులపై సవతి తల్లి ప్రేమను కనబరచక ఫెడరేషన్ కు నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేయాలనీ కోరారు. పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులు కల్పించాలని సాంబయ్య యాదవ్ కోరారు. ఈ కార్య క్రమంలో తెలంగాణ యాదవ మహాసభయాదవ మేధావుల ఫోరం నాయకులు దోర్నాల రాజేందర్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి కోరే రవి యాదవ్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు దేవనబోయిన కుమార్ యాదవ్, ములుగు జిల్లా అధ్యక్షులు మాద%శీ% సాగర్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లె వేన శ్రీనివాస్ యాదవ్, యూత్ అధ్యక్షులు బత్తుల శ్రీధర్ యాదవ్, నియోజక వర్గం అధ్యక్షులు సూర వేన ఐలయ్య యాదవ్, సూర వేన రవి యాదవ్, గూడూరు గట్టయ్య యాదవ్, పరుష అరుణ్ యాదవ్, కాత్రే వుల దుర్గా ప్రసాద్ యాదవ్, పరుష పర్వతాలు, బాబు, ఓదెలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై త్వరలో ఉద్యమ కార్యాచరణ

**-టిడబ్ల్యూజేఎఫ్ బలోపేతానికి కృషి చేయండి**

**-రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**



హైదరాబాద్ జూన్ 14(వృదయం ప్రతినిధి): రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలపై త్వరలో ఉద్యమ కార్యాచరణ ఉంటుందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. పాత్రికేయుల సమస్యల పై సమిష్టి పోరాటానికి సన్నద్ధం కావాలని ఆయన

పిలుపునిచ్చారు. జర్నలిస్టులు ఎవరికీ భయపడకుండా నిస్వార్థంగా, నిర్భయంగా వృత్తిలో ముందుకు సాగాలని ఆయన కోరారు. ఆదివారం కరీంనగర్ లోని టీడబ్ల్యూజేఎఫ్ కార్యాలయంలో ఫెడరేషన్ జిల్లా సీనియర్ ఉపాధ్యక్షుడు నల్లగొండ సత్తయ్య అధ్యక్షతన జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ...రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా గ్రామీణ విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా ఇంత వరకు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించలేదని అన్నారు. సమస్యలపై పోరాడేందుకు జర్నలిస్టులంతా కలిసి రావాలని, రాబోయే రోజుల్లో సమస్యలపై బలమైన పోరాటం చేయడానికి సిద్ధం కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని ఆయన విమర్శించారు. అలాంటి సంఘాల పట్ల జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పాలకుల పక్షాన చేరి పదవులు పొంది జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించలేని సంఘాలకు సమస్యలపై నిజాయితీగా పోరాడుతున్న టీడబ్ల్యూజేఎఫ్ సంఘాన్ని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు



ఇతర సంఘాల పట్ల నమ్మక విశ్వాసం కోల్పోయారని, అందుకే ఆయా సంఘాల నుంచి పెద్ద ఎత్తున టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మూడు మాసాల్లో అన్ని జిల్లాల్లో యూనియన్ మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఐఎఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఫెడరేషన్ ను బలోపేతం చేయాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని, పాలకుల వివక్ష వల్ల జర్నలిస్టులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడి బాధ్యతలను నల్లగొండ సత్తయ్యకు అప్పగిస్తూ జిల్లా కమిటీ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. అనంతరం సంఘం సభ్యులకు అధ్యక్షుడు మామిడి సోమయ్య ఫెడరేషన్ గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కుడితాడు బాపురావు, ఫెడరేషన్ నాయకులు గాదె కరుణాకర్ రావు, సిహెచ్ వెంకట్ రాజు, అతికం రాజశేఖర్, కొమ్ము గణేష్, చట్ల శంకర్, గుండి కిరణ్, సురేష్, శంకర్ రెడ్డి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

**జిల్లా ఆర్టిఏ మెంబర్ అంకతి శ్రీనివాస్**



లక్షెట్టిపేట, జూన్ 15 (వృదయం ప్రతినిధి): పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మంచిర్యాల జిల్లా ఆర్టిఏ మెంబర్ అంకతి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని వెంకట్రావుపేట్ గ్రామంలో 100 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలు అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత పదేళ్లు అధికారంలో ఉన్నటువంటి బీ ఆర్ ఎస్ ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదన్నారు. పేదలను మరింత పేదలుగా చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందని మండిపడ్డారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ప్రజల కోసం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పనులు చేస్తున్నారని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిల్వాలని కోరారు. అనంతరం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను నాయకులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పింగళి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు అశోక్ కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆరిఫ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నలిమేల రాజు, నాయకులు పూర్ణచందర్రావు, సుమన్, సురేష్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ౹౨,వ తరగతి చదువుచున్న బాలిక పై 14 మంది లైంగికవగిక దాడి బాధిత బాలికకు 8 నెలల గర్భం

పెద్దపల్లి జిల్లా జూన్ 15 (వృదయం) ప్రతినిధి:ఏదు గుర్రాలపల్లి గ్రామం(శ్రీ సత్యసాయి జిల్లా), 9వ తరగతి చదివే మైనర్ బాలికపై నెలలుగా 14 మంది వ్యక్తులు సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డట్టు ఆరోపణలు వెలుగుచూశాయి. ఈ హృదయవిదారక ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రస్తుతం బాలిక 8 నెలల గర్భంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది.

హిమోగ్లోబిన్ స్థాయి కేవలం 6.3 గా ఉండటంతో, వైద్యులు పరిస్థితి విషమమని తెలిపారు. సాధారణంగా మహిళలకు 11 శాతానికి పైగా హిమోగ్లోబిన్ అవసరం. ఈ బాలికకు శరీర సహనశక్తి కూడా చాలా తక్కువగా ఉందని వైద్య వర్గాలు వెల్లడించాయి. ఆధారంలేని జీవితం నిలిచిపోయిన బాల్యంఈ బాలిక తండ్రిని చిన్నతనంలోనే కోల్పోయింది. తల్లి మానసిక సమస్యలతో బాధపడుతుండటంతో కుటుంబ సహాయం లేదనే చెప్పాలి. ఇలాంటి సంక్షోభంలో చిన్నారి జీవితం ప్రమాదకర మలుపు




తిరిగింది. భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ఘటనపై మానవ హక్కుల సంఘాలు, మహిళా సంఘాలు, చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీలు ప్రభుత్వానికి కింది డిమాండ్లు ఉంచాయి:అత్యుత్తమ వైద్య సేవలుబాలికకు ప్రత్యేక రక్షణ గృహంనిందితుల తక్షణ అరెస్ట్‌ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా వేగంగా విచారణప్రభుత్వ ఆర్థిక, మానసిక సహాయంనాయకులు స్పందించాలన్న పిలుపుటనపై రాష్ట్ర రాజకీయ వర్గాల్లో విమర్శల స్వరం వినిపిస్తోంది. ముఖ్యంగా పలువురు నాయకులు, బాలల హక్కుల పరిరక్షణ సంస్థలు ఇప్పటివరకు స్పందించకపోవడాన్ని పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఉపముఖ్యమంత్రికి ఆవేదనఈ ఘటనపై స్పందించిన ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడుతూ,'ఇలాంటి అమానవీయమైన చర్యలు నన్ను తీవ్రంగా కలచివేశాయి. చిన్నారి పరిస్థితి ఎంతో దుర్దైవమైనది. బాధితురాలికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుంది. నిందితులను వదలము. త్వరితగతిన చర్యలు తీసుకుంటాం," అని చెప్పారు. ఇది ఒకరి బాధ కాదు సమాజపు నైతిక పరీక్షఈ బాలికపై జరిగిన అమానవీయ ఘటన, సమాజంలోని అసమతుల్యాలు, చట్ట అమలులో ఉన్న బలహీనతల్ని బయటపెడుతోంది.

ఒక్క బాలిక కోసం మాత్రమే కాదు, రేపటి తరం కోసం, మానవత్వం కోసం ప్రజలు, మీడియా, సంఘాలు కలిసి న్యాయం కోసం పోరాడాల్సిన సమయం ఇది.

# సీఎం ఇచ్చిన హామీలు అమలు చేయాలి...

**వర్ధన్నపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తుళ్ళ కుమారస్వామి...**



పర్వతగిరి, జూన్ 14(వృదయం ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 420 హామీలను అమలు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అడుగుతూ ప్రశ్నిస్తూ ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఫార్ములా ఈ కారు రేస్ కేసులో మరోసారి ఏసీబీ నోటిసులు ఇవ్వడం చాలా దుర్మార్గమని వర్ధన్నపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తుళ్ల కుమారస్వామి అన్నారు తుళ్ళ కుమార స్వామి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజల దృష్టిని మరల్చడం కోసం డైవర్షన్ పాలిటిక్స్ నడుపుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ పటంలో నిలబెట్టే విధంగా అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఎంతో అద్భుతంగా హైదరాబాద్ నగరంలో ఫార్ములా ఈ కార్ రేస్ నిర్వహించడం జరిగిందని కానీ రేవంత్ రెడ్డి సర్కార్ కక్ష సాధింపు చర్యలు చేపడుతూ ఏదోరకంగా కేటీఆర్ ను కేసులో ఇరికించాలని ఇబ్బందులకు గురి చేయాలని చూస్తున్నాడని ఇలాంటి బెదిరింపు ధోరనులకు భయపడే ప్రసక్తే లేదన్నారు అభివృద్ధి చేసింది ఎవరో అవినీతి చేస్తున్నది ఎవరో తప్పకుండా వాస్తవాలు త్వరలో బయటకి వస్తాయని తుళ్ళ కుమారస్వామి అన్నారు.

# అబ్బుగూడెం గ్రామంలో బిజెపి పార్టీ వికసిత్ సంకల్ప సభ...



అన్నపురెడ్డిపల్లి జూన్ 15:( వృదయం ప్రతినిధి) మండల పరిధిలోని అబ్బుగూడెం గ్రామంలో ఆదివారం బిజెపి పార్టీ కేంద్ర ప్రభుత్వం 11 సంవత్సరాలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం జరిగిందని, రాబోవు స్థానిక ఎన్నికల్లో మండలంలో బిజెపి పార్టీ అభ్యర్థులకు మద్దతు తెలిపి అత్యధిక స్థానాలను గెలుచుకోవాలని, బిజెపి పార్టీని బలోపేతం చేయాల్సిందిగా ప్రజలను కోరడం జరిగిందని, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు జబ్బురు రమేష్ అన్నారు. ఈ సభకు ముఖ్య అతిధిగా భోగి కృష్ణ పాల్గొని, మొక్కలను నాటారు. ఈ సభకు బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు...

# గవర్నర్ చేతుల మీదుగా రెడ్ క్రాస్ అవార్డు అందుకున్న పోలీస్ కమిషనర్



హనుమకొండ, జూన్ 15(వృదయం జిల్లా ప్రతినిధి) : అత్యధిక సంఖ్యలో రక్తదానాన్ని చేసేందుకు ప్రోత్సాహించినందుకు గాను వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదివారం రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా రెడ్ క్రాస్ అవార్డు అందుకున్నారు. ప్రపంచ రక్తదాత దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని రాజ్ భవన్ సంస్కృతి కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్, రెడ్ క్రాస్ రాష్ట్ర అధ్యక్షులు జిష్ణుదేవ్ వర్మచేతుల మీదుగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ హై బ్లడ్ డోనార్ మోటివేటర్ అవార్డు అందుకున్నారు

# వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి.

**-ఆర్డీవో పి మధుసూదన్**

**-14 వ ప్రపంచ వయోధికులపై వేధింపుల నివారణకు అవగాహన దినోత్సవం.**



జగిత్యాల జూన్ 15 (వుదయం ప్రతినిధి) వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆధ్వర్యంలో చట్టం పకడ్బందీగా అమలవుతున్నదని జగిత్యాల డివిజన్ రెవెన్యూ అధికారి పులి మధుసూదన్ గౌడ్ అన్నారు ఆదివారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అసోసియేషన్ కార్యాలయంలో 14వ ప్రపంచ వయోధికులపై వేధింపుల నివారణకు అవగాహన దినోత్సవం సందర్భంగా సదస్సు నిర్వహించారు ర్యాలీగా కలెక్టర్ కార్యాలయం కు వెళ్లి కలెక్టర్ బి సత్యప్రసాద్ జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ ఆశోక్ కుమార్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాజీ మంత్రి జీవన్ రెడ్డి.లకు సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ డిమాండ్లపై వినతి పత్రాలు సమర్పించారు ఈ అవగాహన సందర్భంగా 26 మంది విశిష్ట వయోవృద్ధులను ఆరుగురు ఉత్తమ కూతుర్లను ఆరుగురు ఉత్తమ కుమారులను ఆరుగురు ఉత్తమ కోడళ్ల ను సన్మానించారు అనంతరం ఆర్డీవో పి మధు సూదన్ మాట్లాడుతూ వయోవృద్ధులను వేధిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు తల్లిదండ్రులను నిరాదరణకు గురి చేస్తే 3 నెలలకు పైగా జైలు శిక్ష తో పాటు జరిమానా విధించే వీలుందన్నారు సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు వయోధికుల చట్టం పై అవగాహన సదస్సులు కౌన్సిలింగ్ లు నిర్వహిస్తుండడం ను అభినందించారు అనంతరం సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ చట్టం ఉన్నా వయోవృద్ధుల పై జరుగుతున్న వేధింపులను అరికట్టేందుకు 2016 లో రాష్ట్రంలో రిటైర్డ్ ఉన్నత అధికారి పి నర్సింహారావు ఆధ్వర్యంలో 33 జిల్లాల్లో ఏర్పాటు అయిన తమ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ వయోధికుల సమస్యల పరిష్కారం సంక్షేమం కోసం ప్రభుత్వం గుర్తించిన కృషి చేస్తున్న ఏకైక సంస్థ అని పేర్కొన్నారు జిల్లా కేంద్రాల్లో డే కేర్ సెంటర్ల ఏర్పాటుకు రాష్ట్ర సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లాలో వయోధికుల కేసుల పరిష్కారంలో ఆర్డీవోలు మధుసూదన్ జీవాకర్ రెడ్డి ఎన్ శ్రీనివాస్ లు రాష్ట్రంలో నెంబర్ వన్ గా నిలిచారని కొనియాడారు ఈకార్యక్రమంలో సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ జిల్లా కౌన్సెలింగ్ అధికారి పి హన్మంత రెడ్డి కోశాధికారి వెల్మల ప్రకాష్ రావు ఉపాధ్యక్షులు బొల్లం విజయ్ ఎండి యాకూబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు కోయ్యేడ సత్యనారాయణ కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం కార్యదర్శి గంటేది రాజ్ మోహన్ కోశాధికారి లక్ష్మీనారాయణ మెట్ పల్లి అధ్యక్షులు వొజ్జల బుచ్చిరెడ్డి కార్యదర్శి సౌడాల కమలాకర్ కోశాధికారి వెల్మల ప్రభాకర్ రావు జగిత్యాల డివిజన్ అధ్యక్షులు బి రాజేశ్వర్ నక్క ఇంద్రయ్య దేవేందర్ రావు కొక్కు నారాయణ ఎండి ఇక్బాల్ సయ్యద్ యూసుఫ్ పుత్రయ్య త్యాగరాజు యాకూబ్ హుస్సేన్ ఉమ్మడి జిల్లా విద్యార్థి జేఏసీ అధ్యక్షులు దోనూరి భూమా చారి వివిధ సంఘాల ప్రతినిధులు రాజ్ గోపాల్ చారి సింగం గంగాధర్ నలువాల హన్మాండ్లు రామ్ చంద్రం సింగం భాస్కర్ పుప్పాల నర్సింగ రావు అనుమల్ల సత్తయ్య కస్తూరి శ్రీమంజరి గంగం జలజ సింగం పద్మ దేవేంద్రమ్మ బొబ్బాటి కరుణ జిల్లా డివిజన్ మండలాల సీనియర్ సిటీజన్స్ పెన్షనర్ల వివిధ యువజన మహిళా ఉద్యోగుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

# పేదవారి ఆత్మగౌరవానికి ప్రతీక ఇందిరమ్మ ఇండ్లు.

**-ఇబ్రహీంపట్నం మండలం యామపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ.**

**-పేదవారికి సొంతింటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.**

**-ప్రజాభివృద్ధి సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అనునిత్యం కృషి చేస్తుంది.**

**-మండలంలో ఎవరు మొదటగా ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేస్తారో వారికి 10 వేల 116 రూపాయలు బహుమతిగా ఇస్తానని ప్రకటన...**

**-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు**



కోరుట్ల జూన్ 15 (వుదయం ప్రతినిధి) ఇబ్రహీంపట్నం మండలం యామపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రతి పేదింటి వారి సొంత కళను నెరవేర్చాలననే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందని ఇప్పటికే నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ఒక్కో గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించడం జరిగిందన్నారు పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇంటి కల అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనునిత్యం పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజల సొంతింటి కల సహకారం చేయడం కోసమే ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం అన్నారు గ్రామాలలో జనాభా ప్రాతిపదికన అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు ప్రొసీడింగ్ పత్రాలు అందుకున్న ప్రతి ఒక్కరూ త్వరగా ఇంటి నిర్మాణాలు చేపట్టాలని కోరారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందజేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల వ్యవధిలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేస్తున్నామన్నారు ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్దేశించిన స్క్వేర్ పిట్స్ స్థలంలో ఇంటి నిర్మాణాలు చేపట్టాలని కోరారు పేదవారు కూడా సన్న బియ్యంతో కడుపునిండా తినాలనే సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తుందన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు పాలన చేసి ఒక్క రేషన్ కార్డును కూడా మంజూరు చేయలేకపోయిందని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 18 నెలల వ్యవధిలోనే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు కావున ప్రజలందరూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధికి కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శ.

**మృత దేహాలను సందర్శించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావుమాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**





కోరుట్ల జూన్ 15 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ మెట్పల్లి రోడ్డు జి ఎస్ గార్డెన్ ప్రక్కన గల బాలాజీ వినాయక విగ్రహాల తయారీ కేంద్రంలో ఆదివారం విద్యుత్ ప్రమాదం సంభవించింది భారీ వినాయక విగ్రహాలను ఒక చోటి నుండి మరో చోటికి తరలిస్తుండగా 33 కెవి విద్యుత్ వైర్లు తాగడంతో ప్రమాదం సంభవించింది ఇట్టి ప్రమాదంలో 9 మంది గాయపడగా వారిని హుటా హుటిన కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అందులో నలుగురి పరిస్థితి విషమంగా ఉండడంతో జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా ఇద్దరు మృతి చెందారు మరో ఇద్దరి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు ఇట్టి మృతదేహాలను గాయపడిన వారిని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మాజీమంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో కలిసి మృతదేహాలను సందర్శించి అనంతరం గాయపడిన వారిని పరామర్శించారు మృతుల కుటుంబాలకు 5 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రభుత్వం ద్వారా అందజేస్తామని ప్రకటించారు

# విద్యుత్ ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శ

**-మృత దేహాలను సందర్శించిన**

**-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావుమాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



కోరుట్ల జూన్ 15 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ మెట్పల్లి రోడ్డు జి ఎస్ గార్డెన్ ప్రక్కన గల బాలాజీ వినాయక విగ్రహాల తయారీ కేంద్రంలో ఆదివారం విద్యుత్ ప్రమాదం సంభవించింది భారీ వినాయక విగ్రహాలను ఒక చోటి నుండి మరో చోటికి తరలిస్తుండగా 33 కెవి విద్యుత్ వైర్లు తాగడంతో ప్రమాదం సంభవించింది ఇట్టి ప్రమాదంలో 9 మంది గాయపడగా వారిని హుటా హుటిన కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అందులో నలుగురి పరిస్థితి విషమంగా ఉండడంతో జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా ఇద్దరు మృతి చెందారు మరో ఇద్దరి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు ఇట్టి మృతదేహాలను గాయపడిన వారిని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మాజీమంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో కలిసి మృతదేహాలను సందర్శించి అనంతరం గాయపడిన వారిని పరామర్శించారు మృతుల కుటుంబాలకు 5 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రభుత్వం ద్వారా అందజేస్తామని ప్రకటించారు

# పుణ్యక్షేత్రాలకు విహార యాత్రలకు..

# కోరుట్ల డిపో నుండి బస్సు టూర్ ప్యాకేజీ.

**డిపో మేనేజర్ మనోహర్**






కోరుట్ల జూన్ 15 (వుదయం ప్రతినిధి) పుణ్యక్షేత్రాల దర్శనం కోసం విహార యాత్రల కొరకు టీజీఎస్ ఆర్టీసీ టూర్ ప్యాకేజీలను కోరుట్ల పట్టణ పరిసర గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు ఈసందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ కోరుట్ల డిపో నుండి యాదగిరిగుట్ట సురేంద్రపురి స్వర్ణగిరి పుణ్యక్షేత్రాలకు తేదీ 27 6 2025 (శుక్రవారం) రోజున సూపర్ లగ్జరీ బస్సు బయలుదేరుతున్నదని ఇట్టి అవకాశాన్ని ప్రజలు వినియోగించుకొని పైన తెలిపిన పుణ్యక్షేత్రాలను దర్శనం చేసుకొని ఆర్టీసీ బస్సులో క్షేమంగా వెళ్లి లాభంగా తిరిగి రావాలని కోరడం జరిగింది అలాగే పుణ్యక్షేత్రాలకే కాకుండా భక్తులకు అనుకూలమైన ప్రదేశాలు విహారయాత్రలకు కూడా బస్సులను ఏర్పాటు చేస్తామని 30 మంది ప్రయాణికులు ఉంటే వారి వద్దకే బస్సును పంపిస్తామని తెలిపారు మరిన్ని వివరాలకు..7382848451, 9963961503, 9440485576 నెంబర్లను సంప్రదించగలరని కోరారు

# రైతు సంక్షేమ సేవ సంఘం ఇన్చార్జిగా దాసరి తిరుపతి



లక్షెట్టిపేట, జూన్ 15 (వుదయం ప్రతినిధి) : రైతు సంక్షేమ సేవ సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జిగా లక్షెట్టిపేట పట్టణానికి చెందిన దాసరి తిరుపతి వర్మ నియామకమైనట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొగిలి కిరణ్ తెలిపారు. ఆదివారం మంచిర్యాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారికీ నియామకపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. నియామక పత్రం అందుకున్న దాసరి తిరుపతి మాట్లాడుతూ తనమీద నమ్మకంతో ఇచ్చిన పదవికి తప్పకుండా న్యాయం చేస్తానన్నారు. తనకు ఈ పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# భూమేష్ మరణం తీరని లోటు



ధర్మపురి జూన్ 15(వుదయం విలేఖరి): ఒడ్నాల భూమేష్ మరణం తీరని లోటు అని ధర్మపురి మున్నూరు కాపు కుల పెద్దలు అన్నారు. ఆదివారం పట్టణ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఇటీవల అకాల మరణం చెందిన ఓడ్నాల భూమేష్ సంతాప సభ నిర్వహించగా భూమేష్ మృతికి మౌనం పాటించి, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు పట్టణ అధ్యక్షుడు చీపురుశెట్టి రాజేష్ మాట్లాడుతూ భూమేష్ కుల సంఘానికి చేసిన సేవా కార్యక్రమాలు కొనియాడుతూ వారి కుటుంబ సభ్యులకు ఆ దేవుడు మనో ధైర్యాన్ని కల్పించాలని ఆ దేవుణ్ణి ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాద సంఘటన స్థలాన్ని సందర్శించిన జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల జూన్ 15 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ మెట్పల్లి రోడ్డు జిఎస్ గార్డెన్ ప్రక్కన ఆదివారం బాలాజీ విగ్రహ వినాయక తయారీ కేంద్రంలో విద్యుత్ ప్రమాదం జరిగింది ఇట్టి సంఘటన స్థలాన్ని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు సందర్శించారు ప్రమాదానికి గల కారణాలను స్థానికులను అధికారులను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ



ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తో పాటు కోరుట్ల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు కోరుట్ల సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ పోలీస్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

# సోగ్రాభిని పరామర్శించిన తిరుమల గంగాధర్



కోరుట్ల జూన్ 15 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణానికి చెందిన జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు కోరుట్ల పట్టణ మాజీ కౌన్సిలర్ సోగ్రాభి కి కాలుకు శస్త్ర చికిత్స జరగగా ఆదివారం వారి నివాసానికి వెళ్లి సొగ్రాభి ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఈ కార్యక్రమంలో తిరుమల గంగాధర్ తో పాటు సోగ్రాభి కుమారుడు ఏఆర్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు

# జువ్వాడి నర్సింగరావు ని మర్యాదపూర్వకంగా కలిసిన ఏల్లాపు సంఘం నేతలు.

**శాలువాలతో సన్మానించి అభినందించిన జువ్వాడి నర్సింగరావు**



కోరుట్ల జూన్ 15 (వుదయం ప్రతినిధి) మెట్పల్లి పట్టణానికి చెందిన ఎల్లాపు సంఘం నూతన కార్యవర్గం ఇటీవల ఏర్పడింది ఆదివారం మెట్పల్లి పట్టణంలో గల జువ్వాడి నర్సింగరావు స్వగృహం జువ్వాడి భవన్లో కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ను మర్యాదపూర్వకంగా కలిసినా ఎల్లాపు సంఘం నూతన కార్యవర్గం ఈ సందర్భంగా వారిని జువ్వాడి నర్సింగరావు శాలువాలతో సన్మానించి అభినందించారు

# విద్యుత్ ప్రమాద స్థలాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



కోరుట్ల జూన్ 15 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ మెట్పల్లి రోడ్డు జి ఎస్ గార్డెన్ ప్రక్కన ఆదివారం బాలాజీ విగ్రహ వినాయక తయారీ కేంద్రంలో విద్యుత్ ప్రమాదం జరిగింది ఇట్టి సంఘటన స్థలాన్ని జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ పరిశీలించి ప్రమాదానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో పాటు కోరుట్ల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు మెట్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ కోరుట్ల సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# కర్మ కర్త క్రియ "ఎస్"అన్ని నేనే....

## 18 నెలల కాంగ్రెస్ పాలన కబ్జాలు.. కమిషన్లు.. కహానీలే...!

## నారాయణపేట మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి



నారాయణపేట టౌన్ జూన్ 15(వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా కేంద్రానికి మెడికల్ కళాశాల తెప్పించింది బిఆర్ఎస్ పాలనలో నేనేనని మాజీ ఎమ్మెల్యే, నారాయణపేట జిల్లా భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు సుంకి రాజేందర్ రెడ్డి అన్నారు. పాత ఎమ్మెల్యే కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా మెడికల్ కళాశాల నిర్మాణానికి భూమి పూజ 5 జూలై 2023న, జీవో నెంబర్ 81 తో శంకుస్థాపన చేశామని, దాని తర్వాత 16 సెప్టెంబర్ 2023 నాడు 180 కోట్లతో,జీవో 162 జారీచేసి నిధులు మంజూరు చేయించి ఆసుపత్రి నిర్మాణ పనులు ప్రారంభించామని ఆయన తెలిపారు. భారత రాష్ట్ర సమితి పాలనలో మంజూరి అయిన మెడికల్ కళాశాల నిర్మాణ పనులను నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించామని నారాయణపేట ఎమ్మెల్యే ప్రస్తుతం చెప్పుకోవడంలో అర్థం ఏముందని ఆయన ప్రశ్నించారు.ఆడలేక మద్దెల ఓడుఅన్నట్లు గా పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ నాయకులు ఒక్కసారి వెనక్కి చూసుకోవాలని ఆయన గుర్తు చేశారు. 18 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రత్యక్షంగా చూస్తున్న నారాయణపేట నియోజకవర్గ ప్రజలకు ఇప్పటికే కాంగ్రెస్ పరిస్థితి అర్థమయ్యే ఉంటుందన్నారు. అంతేకాక కబ్జాలు, కమీషన్లు, కహానీలు తప్ప ఈ 18 నెలల కాంగ్రెస్ పాలనలో నారాయణపేట నియోజకవర్గం లో ఒక్కటంటే ఒక్కటి కొత్తగా అభివృద్ధి పని జరిగిన పాపాన కాంగ్రెస్ పాలన ఉందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనతో నారాయణపేటలో ఇంతటి దౌర్భాగ్య పరిస్థితి వస్తుందని ప్రజలు కలలో కూడా ఊహించి ఉండరని ఆయన ఎద్దేవా చేశారు. మెడికల్ కళాశాల అనుమతులు తీసుకుని వచ్చిందే తాను అని ఇటీవల చెప్పుకున్న ఎమ్మెల్యే , తీరా నారాయణపేట నుంచి ఆసుపత్రి తరలించిన తర్వాత ప్రజల నుంచి వచ్చిన వ్యతిరేకత దృష్ట్యా గత(ఎస్ ఆర్ రెడ్డి) మాజీ ఎమ్మెల్యేనే జిల్లా ఆసుపత్రి దూరంగా ఏర్పాటు చేశారని ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే చెప్పడం చూస్తుంటే మంత్రం పని చేస్తే తనది పని చేయకుంటే నాది కాదు నీది అన్నట్లుగా ఉందని ఆయన సామెత రూపంలో చెప్పారు. "ఎస్ "గౌరవంగా చెప్పుకుంటున్న జిల్లా ఆసుపత్రి తీసుకువచ్చిందే నేనే, మెడికల్ కళాశాల తీసుకువచ్చిందే నేనే దీనికి కర్మ కర్త క్రియ అన్ని నేనే అని ఆయన చెప్పుకొచ్చారు.నారాయణపేట పరిసర ప్రాంతాల్లో ఎక్కడ కూడా మెడికల్ కళాశాల, నర్సింగ్ కలశాల, జిల్లా ఆసుపత్రి ఏర్పాటుకు పెద్ద మొత్తంలో అనువైన స్థలాలు లేకపోవడంతో అప్పంపల్లి వద్ద అనుకూలంగా ఉన్న స్థలాన్ని ఎంపిక చేసి నిర్మాణ పనులు ఇచ్చే వట్టినట్లు ఆయన తెలిపారు.ప్రస్తుతం ఉన్న ఏరియా ఆసుపత్రి స్థానంలో ప్రసవ చిన్న పిల్లల ఆసుపత్రి కోసం అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావుకి లేఖ కూడా అందించినట్లు ఆయన లేఖ పత్రాన్ని విలేకరులకు చూపించారు.

నారాయణ పేట లోని ఏరియా ఆసుపత్రి లో ప్రసవ చిన్న పిల్లల ఆసుపత్రి భవనం నిర్మించాల్సిన అవసరం ఎంతో ఉంది అని నారాయణపేట ప్రజల తరపున ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు డిమాండ్.నారాయణపేట జిల్లాకు మెడికల్, జిల్లా ఆసుపత్రి మంజూరిని దృష్టిలో ఉంచుకొని ముందస్తుగానే నారాయణపేట పట్టణంలోని 54వేల 943వందల జనాభాకు అనుగుణంగా అప్పట్లోనే ఉన్న రెండు అర్బన్ హెల్త్ సెంటర్లను అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లుగా అప్ గ్రేడ్ సెంటర్లుగా మార్చి పట్టణ ప్రజలకు వైద్య సేవలు అందించాలని 18 జూలై 2019లోనే తెలంగాణ ప్రభుత్వ హెల్త్ కమీషనర్ కు స్వయంగా తాను లేఖ లేక రాసినట్లు విలేకరులకు చూపించారు. అంతే కాకుండా ఉన్న ఫలంగా నారాయణపేటలో కనీసం ఓపీ సేవలు కూడా లేకుండా మొత్తం ఆసుపత్రిని తరలించడం చాలా దారుణమని శిథిలావస్థకు చేరిన ఏరియా ఆసుపత్రిని పక్కన పెట్టి, తాత్కాలిక భవనంలో ఓపి సేవలు కొనసాగిస్తే పట్టణ ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.నేను ఎమ్మెల్యే అయిన తర్వాతనే సైనిక్ స్కూల్ కోసం నారాయణ పేట మండలం లోకపల్లి వద్ద 50 ఎకరాల స్థలం ఎంపిక చేసి, అధికారుల ద్వారా సర్వే చేయించి కేంద్రానికి పంపించినట్లు ఆయన తెలిపారు. అంతే కాకుండా ఈ విషయం పై తమ పార్టీ మాజీ ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి ఎన్ని సార్లు కేంద్రంలోని బీజేపీ దృష్టికి తీసుకువచ్చిన విషయం కూడా ఈ సందర్భంగా ప్రజలకు తెలియాలన్నారు. తెలియాల్సిన అవసరం ఉంది.ఈ విషయంపై స్థానిక బీజేపీ నాయకులు కేంద్రం పై వత్తిడి చేయకపోవడం పైగా బిఆర్ఎస్ పై నిందలు వేయడం ఎంతవరకు సమంజసంమన్నారు.

# జడ్పీహెచ్.ఎస్ పొగుళ్లపల్లి లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కొత్తగూడ జూన్ 15(వుదయం ప్రతినిధి ): మండలం లోని పోగుళ్లపెల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2000- 2001లో పదో తరగతి చదివిన విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు.అనంతరం వారి జ్ఞాపకాలను విద్యార్థులతో ఉపాధ్యాయులు పంచుకున్నారు. విద్యార్థిని,
విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనలను గుర్తు చేసుకొని సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. 25 సంవత్సరాల తర్వాత అలనాటి మధురస్మృతుల కోసం, చిన్ననాటి రోజులను గుర్తు చేసుకుంటూ తమకు విద్యాబుద్ధులు నేర్పించి, సక్రమమైన మార్గంలో నడిపించే విధంగా తోడ్పడినటువంటి పూర్వపు ఉపాధ్యాయ బృందాన్ని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూ క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం పూర్వ విద్యార్థులు కలుసుకొని తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయులకు సన్మానించడంతోపాటు పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎండి ఖలీల్ గుంటి రామచందర్ నాగేశ్వరరావు మల్లయ్య రాజేశ్వర్ విద్యార్థులు రాజ్ కుమార్ సుభాష్ చొప్పరి కుమార్ సురేష్ చల్ల శ్రీధర్ ములుగు నరేష్ ఎల్లయ్య తిరుమల కుమార్ వెంకన్న శ్రీను రాజు యాకయ్య వెంకన్న వీరన్న సుదర్శన్ నరసయ్య సంజీవరాణి అరుణ శివరాణి శోభారాణి స్రవంతి శ్రీలత దేవకి లు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాల ద్వారానే ప్రజల్లో గుర్తింపు...

**ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల జూన్ 15 (వుదయం ప్రతినిధి) జాతీయ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆదేశాల మేరకు జగిత్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో ఆవో గావ్ చలో కార్యక్రమంలో భాగంగా జగిత్యాల రూరల్ మండలం అంతర్గం గ్రామాన్ని దత్తత గ్రామంగా తీసుకొని గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ పాల్గొన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో వైద్యులు సేవా భావంగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని వైద్యో నారాయణ హరి అని వైద్యుడు దైవంతో సమానంగా ప్రజలు బావిస్తారన్నారు దాదాపు 10 విభాగాల వారు వచ్చి ఉచిత పరీక్షలు చేయటం అభినందనీయమన్నారు ఐఎంఏ ఆధ్వర్యంలో దేశంలో దాదాపు 7 వేల గ్రామాల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిసింది అన్ని రంగాలతో పాటు వైద్య రంగంలో అనేక మార్పులు వచ్చాయి వాటికి తగినట్టు వైద్యులు కూడా మారాల్సిన అవసరం ఉందన్నారు సేవా భావంతోనే ప్రజలలో గుర్తింపు వస్తుందన్నారు జాతీయ ఐఎంఏ ఆదేశాల ప్రకారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు అంతర్గం గ్రామాన్ని దత్తత తీసుకుని గ్రామంలో ఏడాది పాటు ఉచిత వైద్య సేవలు అందించడం భేటీ బచావో గర్ల్ చైల్డ్.ఇలా అనేక కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు రోగం వచ్చాక చికిత్స కన్నా రాకుండా జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యమన్నారు వైరస్ ద్వారా వచ్చే అనేక వ్యాధుల పరీక్షలు నిర్వహించడం శస్త్ర చికిత్సలు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నారన్నారు ప్రజలు ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ కోరారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ హేమంత్ కార్యదర్శి ఆకుతోట శ్రీనివాస్ కోశాధికారి కోటగిరి సుధీర్ సీనియర్ వైద్యులు డాక్టర్ పద్మిని డాక్టర్ నాగరాజు వైద్యులు డాక్టర్ రాజశేఖర్ డాక్టర్ స్వరూప డాక్టర్ రజిత డాక్టర్ విజయ్ డాక్టర్ గీతిక డాక్టర్ శ్రీధర్ డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ నవీన్ డాక్టర్ శ్రవణ్ డాక్టర్ పూర్ణచంద్ర డాక్టర్ సాయికిరణ్ డాక్టర్ అర్జున్ డాక్టర్ ధీరజ్ నక్కల రవీందర్ రెడ్డి నోముల శేఖర్ నారాయణ శ్రీనివాస్ మల్లేశం కృష్ణ మూర్తి
గ్రామ నాయకులు ప్రజలు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు

అందోల్ ,జూన్ 15(వుదయం ప్రతినిధి): వారంతా ఒకే పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్చుకొని నేడు వేర్వేరు రంగాల్లో వేర్వేరు చోట్ల స్థిరపడ్డారు.2014-15 బ్యాచ్‌లకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించగా, వారంతా ఒక్కచోట కలుసుకునేందుకు చదువుకున్న సంగారెడ్డి లోని శ్రీ సాయి హిందీ పండిత్ విద్యాలయమే వేదికైంది. పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మేళనానికి వివిధ ప్రాంతాల గ్రామాల నుండి భారీగా తరలివచ్చారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆటాపాటలతో సరదాగా గడిపారు.విద్యాలయ లోని మధుర జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. ప్రస్తుతం వారు స్థిరపడ్డ రంగాలు, అనుభవాలను మిత్రులతో పంచుకున్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షునికి ఈసీ మెంబర్ కు సన్మానం.

**రంగాపురం వెలమ కులస్తుల ఆధ్వర్యంలో.**



ఖానాపురం జూన్ 15(వుదయం (ప్రతినిధి): ఇటీవలే నూతనంగా ఎన్నికైన ప్రమాణ స్వీకారం చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు తక్కలపల్లి రవీందర్ రావు, ఈసీ మెంబర్ బుజ్జ గోపాల్ రావులను రంగాపురం వెలమ కులస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వెలమ కులస్తులు బంధువులు తక్కలపల్లి బాబురావు, తక్కలపల్లి సంపత్ రావు, ఎర్రబెల్లి బలరాం, కరిమిళ్ళ దేవేందర్ రావు, కరిమెళ్ళ వెంకటేశ్వర్ రావు, కరిమిళ్ళ పాపారావు, సంగినేని రామారావు, సంకినేని యుగంధర్ రావు, ఎర్రవెల్లి వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి సేవక్ ఫ్రీ మెగా హెల్త్ క్యాంప్ విశేష స్పందన...



కుత్బుల్లాపూర్, జూన్ 15,(వుదయం ప్రతినిధి),నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ పార్కులో శ్రీ వాసవి సేవక్ సంఘం ఆధ్వర్యంలో, రమేష్ క్లినిక్ నిర్వహించిన ఉచిత మెగా ఆరోగ్య శిబిరం అత్యంత విజయవంతంగా జరిగింది. ఈ ఆరోగ్య శిబిరంలో ప్రతి రోగికి సుమారు రూ.10,000 విలువైన వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించడం విశేషం. మెగా హెల్త్ క్యాంపు ను డాక్టర్ రమేష్ ఎంతో నిబద్ధతతో నిర్వహించగా ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి, ఇతర ప్రతినిధులు హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య శ్రేయస్సు కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని ఆకాంక్షించారు. శ్రీ వాసవి సేవక్ బృందం చేస్తున్న సేవా కార్యక్రమాలను వారు ప్రశంసించారు. వాసవి సేవక్ ప్రెసిడెంట్ అల్లాడి మహేష్ టీంను అభినందించారు.

# ఉచిత హెల్త్ క్యాంపు ప్రారంభించిన బిఆర్ఎస్ నాయకులు...



కుత్బుల్లాపూర్, జూన్ 15,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్ లో 191 ఎన్టీఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, రిచ్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ సేవలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ రవి కిరణ్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్యాంపులో పలు రకాలైన వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నారని ఉచిత హెల్త్ క్యాంప్ సేవలు నిర్వహిస్తున్న రిచ్ హాస్పిటల్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 7వ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంజునాథ్, 191 ఎన్టీఆర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ప్రెసిడెంట్ రాజేష్, వైస్ ప్రెసిడెంట్ నర్సింహా నాయక్, జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ ఉపేందర్, ట్రెజరర్ మోహన్, 191 ఎన్టీఆర్ మహిళా అధ్యక్షురాలు శోభారాణి, కాలనీ వసూలు మల్లారెడ్డి, బ్రహ్మాచారీ, పూర్ణ, ప్రదీప్, మహేందర్, ఆనంద్, జితేందర్ కార్పొరేషన్ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు పలు అభివృద్ధి పనుల కు శంకుస్థాపన చేయనున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

కల్వకుర్తి జూన్ 15 (వు దయం ప్రతినిధి) నేడు నియోజకవర్గంలోని మండలాలలో పలు అభివృద్ధి పనులకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శంకుస్థాపన చేయనున్నారు ఉదయం 11:30 ఆమనగల్ మండలం శంకర్ కొండ తాండలో 60 లక్షలతో నిర్మించనున్న గిరిజన భవణ నిర్మాణానికి శంకుస్థాపన. 12:30 నిమిషాలకు వెల్దండ మండలం బైరాపూర్ గ్రామ పంచాయతీలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపనలి2:00 గంటలకు వెల్దండ మండలం మర్రిగుంత తాండలో (2 కోట్ల %యీుణఖీ% నిధులతో) రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన 3:00 గంటలకు వెల్దండ మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు భరోసాపై ముఖ్యమంత్రి గారి వీడియో కాన్ఫరెన్స్. 4:30 నిమిషాలకు మాడ్గుల మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు భరోసాపై ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్.కావున ఇట్టి కార్యక్రమాలలో మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొనాలని తెలిపారు

# విద్యుత్ ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శ...

## మృత దేహాలను సందర్శించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావుమాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్





కోరుట్ల జూన్ 15 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ మెట్పల్లి రోడ్డు జి ఎస్ గార్డెన్ ప్రక్కన గల బాలాజీ వినాయక విగ్రహాల తయారీ కేంద్రంలో ఆదివారం విద్యుత్ ప్రమాదం సంభవించింది భారీ వినాయక విగ్రహాలను ఒక చోటి నుండి మరో చోటికి తరలిస్తుండగా 33 కెవి విద్యుత్ వైర్లు తాగడంతో ప్రమాదం సంభవించింది ఇట్టి ప్రమాదంలో 9 మంది గాయపడగా వారిని హుటా హుటిన కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అందులో నలుగురి పరిస్థితి విషమంగా ఉండడంతో జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా ఇద్దరు మృతి చెందారు మరో ఇద్దరి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు ఇట్టి మృతదేహాలను గాయపడిన వారిని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మాజీమంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో కలిసి మృతదేహాలను సందర్శించి అనంతరం గాయపడిన వారిని పరామర్శించారు మృతుల కుటుంబాలకు 5 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రభుత్వం ద్వారా అందజేస్తామని ప్రకటించారు

## వేర్వేరు విద్యుత్ ప్రమాదాల్లో నలుగురు మృతి

హైదరాబాద్: వేర్వేరు విద్యుత్ ప్రమాదాల్లో నలుగురు మృతి చెందిన సంఘట జగిత్యాల, రంగారెడ్డి జిల్లాలో జరిగింది. జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలో బాలాజీ వినాయక విగ్రహాల తయారీ కేంద్రంలో విగ్రహాలను పక్క షెడ్ లోకి తీసుకెళ్తుండగా హై టెన్షన్ వైర్లు తగలడంతో ఇద్దరు దుర్మరణం చెందగా ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు.రంగారెడ్డి జిల్లా ఎల్బి నగర్ ప్రాంతం చింతలకుంట సమీపంలో హైటెన్షన్ విద్యుత్ తీగలు తెడిపడడంతో ఇద్దరు చనిపోయారు. రోడ్డు పక్కన ఫుట్‌పాత్‌పై నిద్రపోతున్న వారిపై తీగలు పడడంతో యాచకులు మరణించారు.

పోలీసులు ఘటనా స్థలానినికి చేరుకొని కేసు నమోదు చేసి మృతదేహాలను ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.

# క్రీడా పాఠశాలలో ప్రవేశం కొరకు ఎంపిక పోటీలు

లక్సెట్టిపేట, జూన్ 15 (వుదయం ప్రతినిధి): 2025-26 విద్యా సంవత్సరానికి క్రీడ పాఠశాలలో ప్రవేశం కొరకు ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి జి శైలజ ఆదివారం తెలిపారు. తెలంగాణ క్రీడ పాఠశాలలో నాలుగో తరగతి ప్రవేశం కొరకు అర్హులైన విద్యార్థులు బాల, బాలికలు ఈనెల 16 నుండి 19 వరకు మండల స్థాయిలో, 23 నుండి 26 వరకు జిల్లా స్థాయిలో నిర్వహించ బడతాయని తెలిపారు. ఎంపిక పోటీల్లో పాల్గొనే బాల, బాలికలు 01-09-2016 నుండి 31-08-2017 మధ్య జన్మించినవారు మాత్రమే అర్హులని తెలిపారు. పూర్తి వివరాలకు వ్యాయామ ఉపాధ్యాయుడు రామ్మోహన్ రావు 9441634654 సంప్రదించాలని కోరారు.

# పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది... వేముల గోపీనాథ్



తుంగతుర్తి/ శాలిగౌరారం, జూన్ 15 ,(ప్రుదయం ప్రతినిధి): కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు పేద ప్రజల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేముల గోపీనాథ్ ఆదివారం తెలిపారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం వ్యాప్తంగా ఎమ్మెల్యే మందుల సామేలు ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. శాలిగౌరారం మండల వ్యాప్తంగా సుమారు 6506 మంది రైతులకు 54 కోట్ల రూపాయల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.రైతు భరోసా, అర్హులైన పేద కుటుంబాలకు రేషన్ కార్డులను మంజూరు చేసిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ వరకు ఉచిత కరెంటు, కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్,ఇందిరమ్మ ఇండ్లు, అసిఫ్ నగర్ కాల్వ,మాధారం నుంచి ఇటుకులపాడు, వల్లాల నుంచి జాలంవారి గూడెం వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు.గ్రామాలలోని సిసి రోడ్ల నిర్మాణం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. గతంలో లేనంతగా అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో పేదలకు జరుగుతుందన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక ఎమ్మెల్యే మందుల సామేలపై కొంతమంది అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. గతంలో ఏ సంక్షేమ పథకమైన బిఆర్ఎస్ వాళ్లకి వచ్చేదని నేడు పార్టీలకతీతంగా రేషన్ కార్డులు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**వెల్దండ మాజీ ఎంపీపీ పుట్టా రాంరెడ్డి**
**కొట్రలో కరాటే బెల్టులు , ప్రశంస పత్రాలు అందజేత**



వెల్దండ జూన్ 15 (ప్రుదయం ప్రతినిధి) పుట్టిన ఊరుకు సేవ చేయడం అదృష్టంగా భావించాలని వెల్దండ మాజీ ఎంపీపీ పుట్టా రాంరెడ్డి అన్నారు. ఆదివారం వెల్దండ మండలం కొట్ర గ్రామంలో కరాటే మాస్టర్ నీరటి కుమార్ పర్యవేక్షణలో శిక్షణ పొందిన 52 మంది విద్యార్థులకు బెల్టులు ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎంపీపీ పుట్టా రాంరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు బెల్టులు అందజేశారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఆత్మ రక్షణ కోసం కరాటే ఎంతో అవసరం ఉందన్నారు.మాస్టర్ కుమార్ తన సొంత ఖర్చులతో పురిటి గడ్డ ఋణం తీర్చుకునే దిశగా ఉచితంగా కరాటే నేర్పించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలస్వామి, మాజీ ఎంపీటీసీ రాములు, మార్షల్ ఆర్ట్స్ కరాటే గౌరవ అధ్యక్షుడు నాగరాజు గౌడ్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు జోగయ్య, గండికోట రాజు, గ్రామస్తులు ఆంజనేయులు , కర్ణాకర్ రావు, రాజు చారి, కృష్ణ, అశోక్, మల్లేష్, శ్రీను విద్యార్థులు ఉన్నారు.

# హుస్నాబాద్ పోచమ్మ ఆలయంలో అమ్మవారిని బోనం సమర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్



హుస్నాబాద్ జూన్ 14(ప్రుదయం ప్రతినిధి): హుస్నాబాద్ ఎమ్మెల్యే కార్యాలయం నుండి పోచమ్మ ఆలయంలో కుటుంబసమేతంగా అమ్మవారికి బోనం సమర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ పట్టణంలో రెండవ వార్డులో ఉన్న శ్రీ పోచమ్మ ఆలయంలో అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్రాష్ట్రమంతా మంచి వర్షాలతో పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని ప్రజా పాలన ప్రభుత్వం లో అమలు చేస్తున్న పథకాలు సక్రమంగా ప్రజల్లోకి వెళ్లాలని రాష్ట్రంలో అభివృద్ధి ,సంక్షేమం మరింత ముందుకు సాగాలని అమ్మవారిని వేడుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు వార్డు కౌన్సిలర్ సభ్యులు మార్కెట్ కమిటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వికసిత్ భారత్ అమృత్ కాల్...

**ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల సుపరిపాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలు...**
**కరపత్రాలను గ్రామ కూడళ్లలో గ్రామస్తులకు అందజేసిన బిజెపి నేతలు**





కోరుట్ల జూన్ 15 (ప్రుదయం ప్రతినిధి) వికసిత్ భారత్ అమృత్ కాల్ ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల ప్రభుత్వ సుపరిపాలనలో జరిగిన అభివృద్ధిని అలాగే కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలోని ప్రధాన కూడళ్ల దగ్గర గ్రామస్తులకు వివరిస్తూ భారతీయ జనతా పార్టీ 11 సంవత్సరాల అభివృద్ధికి సంబంధించిన కరపత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మల్యాల మారుతి భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి సీనియర్ నాయకులు రాజమదుగు వెంకటేశ్వరరావు బద్రి సత్యం కాసోజు ప్రతాప్ తెడ్డు మహేష్ కోడిపెల్లి అనిల్ మల్యాల సురేష్ తాలూక మల్లేష్ భారతీయ జనతా పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# నేడు ఛలో తెలంగాణ భవన్....

**-ఎదిరించే వాడు లేకపోతే బెదిరించేవాడిదే రాజ్యం అవుతుంది....**



పర్వతగిరి, జూన్ 15(ప్రుదయం ప్రతినిధి): పర్వతగిరి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు పత్రిక పట్టణం ద్వారా మండల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు తెలియగేస్తూ ప్రజల పక్షాన ప్రభుత్వం మీద అనుక్షణం పోరాటం చేస్తున్న మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు మీద పెట్టిన అక్రమకేసులో సోమవారం ఏసీబీ విచారణకు హాజరవుతున్న సందర్భంగా సంఘీభావంగా ఉదయం 9.00 గంటల వరకు హైదరాబాద్ తెలంగాణ భవన్ కు చేరుకుందాం అనిఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తెలిపారు.

# పాకాల పరిసర ప్రాంతాల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం.

**పదవ తరగతి 1996-1997 సంవత్సరం.**



ఖానాపురం జూన్ 15(ప్రుదయం ప్రతినిధి): మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని సాదిరెడ్డిపల్లి గ్రామంలో 996-1997 సంవత్సర%శీ%లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు పాకాల పరిసర ప్రాంతాల్లోని పూర్వ విద్యార్థుల సమ్మేళనంను ఘనంగా నిర్వహించారు.పూర్వ విద్యార్థులు అప్పటి గురువులను శాలువాలతో జ్ఞాపికాలతో సీల్డులతో ఘనంగా సన్మానించి, పాత జ్ఞాపకాల నెమర వేసుకొని ఎవరెవరు ఏ స్థాయిలో స్థిరపడ్డారో ఆప్యాయంగా పలకరించుకుంటూ పరిచయం చేసుకొని సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో అప్పటి గురువులు విఠోబా, సతీష్, వేణుగోపాల్, జగన్మోహన్ రెడ్డి, సోమన్న, సారయ్య దొర,సుబ్బారావు, పూర్వ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ప్రారంభించండి..

- సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి జయంత్ చౌదరి సూచన
- ఐటీఐలకు ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని విజ్ఞప్తి
- స్కిల్ యూనివర్సిటీకి మద్దతు ఇవ్వాలని కేంద్ర మంత్రిని కోరిన సీఎం
- ఐటీఐల సిలబస్ అప్‌గ్రేడ్‌కు కమిటీ ఏర్పాటు చేయాలని అధికారులకు సీఎం ఆదేశం



హైదరాబాద్: రాష్ట్రంలో వీఎఫ్ఎక్స్, గేమింగ్, ఆడియో విజువల్స్ రంగాలకు సంబంధించి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి జయంత్ చౌదరి సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆయన నివాసంలో కేంద్ర మంత్రి జయంత్ చౌదరి ఆదివారం సమావేశమయ్యారు. ఐటీఐ విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధికి ఈ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఉపయోగపడుతుందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. తాము ప్రారంభించిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేసి.. దానిని ఐటీఐలను అనుసంధానిస్తామని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి తెలియజేశారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడంపై ముఖ్యమంత్రిని కేంద్ర మంత్రి అభినందించారు. జాతీయ నైపుణ్య శిక్షణ కింద యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి మద్దతు ఇవ్వాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. ఐటీఐలన్నింటికి ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలని కేంద్ర మంత్రి సీఎంను కోరారు. ఐటీఐల్లో సోలార్ విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సీఎం వెంటనే అధికారులను ఆదేశించారు. ఆధునిక పరిశ్రమ అవసరాలకు తగినట్లు కాలానుగుణంగా ఐటీఐల్లో సిలబస్‌ను అప్‌గ్రేడ్ చేయాలని.. ఇందుకోసం ప్రత్యేక కమిటీ నియమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సమావేశంలో ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, సీఎంవో పరిశ్రమలు, పెట్టుబడుల విభాగం సీఈవో జయేశ్ రంజన్, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేకానంద ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా జూన్ 15(ప్రుదయం ప్రతినిధి): రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి, చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వివేకానంద ను ఆదివారం జిల్లా కేంద్రంలోని హైటెక్ సిటీలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు.

## విద్యుత్ ప్రమాదంపై ఫోన్లో వైద్యాధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే సంజయ్

కోరుట్ల జూన్ 15 (ప్రుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో వినాయక విగ్రహాల తయారీ కేంద్రంలో ఆదివారం సంభవించిన విద్యుత్ ప్రమాదంలో గాయపడిన కార్మికుల పరిస్థితిని కోరుట్ల సివిల్ హాస్పిటల్ వైద్యులతో ఫోన్లో మాట్లాడి కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకొని అనంతరం జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి ఫోన్ చేసి విద్యుత్ ప్రమాదానికి గురైన కార్మికులకు మెరుగైన చికిత్స అందించాల్సిందిగా కోరారు

# డ్రైవర్ సరిత కు TGSRTC లో శాశ్వత డ్రైవర్ గా ఉద్యోగం ఇచ్చి గౌరవించాలి.

హైదరాబాద్,జూన్ 15(ప్రుదయం పతినిధి): తెలంగాణ లో తొలి మహిళా డ్రైవర్ అయిన సరితకు TGSRTC లోనే పర్మనెంట్ డ్రైవర్ గా ఉద్యోగం కల్పించి ఆమెకు గౌరవం కల్పించేలా చూడాలని గౌరవ రవాణా శాఖా మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, TGSRTC మేనేజింగ్ డైరెక్టర్ గౌరవ సజ్జనార్ గారికి స్టాఫ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది.డ్రైవర్ సరితను RTC లో నియమించకుండా ప్రైవేట్ కార్పొరేట్ కంపెనీ అయిన %జీడీవీ సంస్థ లో, అది కూడా గౌరవ మంత్రి గారి సహకారం తో తాత్కాలిక ఉద్యోగం కల్పించి ఆమెకు సరైన గౌరవం కల్పించక పోవడం, పైగా %జీడీవీ సంస్థ లో ఉద్యోగం ఇప్పించడమే గొప్ప పని అన్నట్లు పత్రిక లకు:0 ప్రకటన విడుదల చేయడం అత్యంత బాధాకరమని %ూఔఖీ% రాష్ట్ర కమిటీ భావిస్తున్నది.ఢిల్లీ ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్ సంస్థ లో సరిత గారు 10 సంవత్సరాలు డ్రైవర్ గా పని చేసి తన ప్రతిభ, సమర్థతను నిరూపించుకొన్నది. అటువంటి సరితను లో డ్రైవర్ గా నియమిస్తే " లో తొలి మహిళా డ్రైవర్ " అనవచ్చని, ఇప్పుడు ప్రైవేట్ విద్యుత్ బస్ సంస్థ అయిన లో ఉద్యోగం ఇచ్చినందున ఆ ప్రతిష్ట, పేరు, ప్రచారం అన్ని కూడా సంస్థ కే చెందుతాయి. ఇది సరైంది కాదని మేము భావిస్తున్నాము.వివిధ రంగాలలో ప్రతిభా వంతులైన వారిని, సంస్థ లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఎందరినో %ు+ూ=ుజ% సంస్థ సన్మానించి, వారిని ప్రోత్సాహస్తున్నది. అలాగే మన బస్ లో జన్మించిన పిల్లలకు లైఫ్ టైమ్ ఉచిత బస్ పాస్ వంటివి ఇస్తూ వారిని గౌరవిస్తున్నది.అటువంటి ప్రతిష్ట కలిగిన సంస్థ లో సరితకు పర్మనెంట్ డ్రైవర్ గా ఉద్యోగం ఇచ్చినట్లయితే, ఆ గౌరవం సరితకు గారి కంటే %ు+ూ=ుజ% కే ఎక్కువుగా దక్కెదని %ూఔఖీ% భావిస్తున్నది. ఆమెకు ఉద్యోగం ఇవ్వడానికి ఏమైనా ఆటంకాలుంటే వాటిని మార్పు చేసుకోనైనా వెంటనే పర్మనెంట్ డ్రైవర్ గా %ు+ూ=ుజ% లో నియమించి ఇప్పుడున్న ( మిర్యాలగూడ) డిపో లో నియమించాలని SWF కోరుతున్నది.

# ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహా ఆవిష్కరణ...



కుత్బుల్లాపూర్, జూన్ 15,(ప్రుదయం ప్రతినిధి),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 128 డివిజన్ లోని శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఆహ్వానం మేరకు ఏర్పాటు చేసిన శ్రీ సర్దార్ వల్లబ్ భాయ్ పటేల్ విగ్రహా ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర చిప్ విప్ శాసన మండలి సభ్యులు పట్నం మహేందర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పీఎం విశ్వకర్మ టైలర్ మహిళలకు శుభవార్త

**పీఎం విశ్వకర్మ సిలై మెషీన్ యోజనలో మహిళలకు రూ.15 వేలు**



పర్వతగిరి, జూన్ 15 ( ప్రుదయం ప్రతినిధి): మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు 'పీఎం విశ్వకర్మ సిలై మెషీన్ యోజన' పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. కుట్టు మిషన్ కొనుగోలు చేసేందుకు రూ.15,000లను లబ్ధిదారుల ఖాతాలో ప్రభుత్వం నేరుగా జమ చేస్తుంది. టైలర్ షాప్ పెట్టుకునేందుకు అదనంగా రూ.20,000ల లోన్ కూడా ఇస్తోంది. పురుషులు కూడా అప్లై చేసుకోవచ్చు. పూర్తి వివరాలకు https://pmvishwakarma.gov.in/ వెబ్‌సైట్‌ను సందర్శించగలరు.

# బచ్చోడుగ్రామంలో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర.

**పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



పాలేరు , తిరుమలాయపాలెం మండలం.జూన్ 14(ప్రుదయం ప్రతినిధి): "జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర" బచ్చోడు గ్రామంలో మండల అధ్యక్షుడు బెల్లం శ్రీను అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, "ఒక మతాన్ని అడ్డుపెట్టుకుని దేశాన్ని చీల్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడాన్ని ఖండించాలని . ప్రతి పౌరుడు రాజ్యాంగ పరిరక్షణకు ముందుండాలని , పిలుపునిచ్చారు.కార్యక్రమం అనంతరం మంత్రి బచ్చోడు,రాజారం,సోలిపురం,కాకరవాయి గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.గ్రామీణ ప్రాంత అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిలార్ సాహెబ్, ఎంపీఓ సూర్యనారాయణ , ఏవో సీతారాంరెడ్డి,జిల్లా నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి,పాలేరు ఆత్మ చైర్మన్ చావా శివరామకృష్ణ,మాజీ ఎమ్ పి పి మంగీలాల్, అశోక్, మాజీ సర్పంచ్ హరిత అరవింద్ రెడ్డి,సుమన్ రెడ్డి,మద్ది శ్రీనివాస్,వోర వెంకటేశ్వర్లు,బేబి స్వర్ణ కుమారి, జడల నగేష్, లింగన్న, ఉన్నం రాజశేఖర్ నరేందరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా రైతు భరోసా నిధులు విడుదల.

-రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు జమ.
-రైతు వేదికలలో రైతులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సందేశం.
-మండల వ్యవసాయ శాఖ ఏవో భోగ శ్రీనివాస్.



ఖానాపురం జూన్ 15 (వృదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రైతులకు వానాకాలం సీజన్ సంబంధించిన రైతు భరోసా నిధులను సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు రైతుల ఖాతాలో జమ చేస్తున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి భోగ శ్రీనివాస్ మండల రైతులకు తెలిపారు. ఈ సందర్భంగా మండల రైతులను ఉద్దేశించి ఏవో మాట్లాడుతూ మండల కేంద్రంతోపాటు అశోక్ నగర్, బుధరావుపేట గ్రామాల్లోని రైతు వేదిక కార్యాలయంలో ఉన్న ఎల్ఈడి స్క్రీన్ లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా గ్రామాల క్లస్టర్ పరిధిలోని రైతులు రైతు వేదిక కార్యాలయల వద్దకు చేరుకొని మధ్యాహ్నం మూడు గంటలకు ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రతి రైతు తప్పక వినాలని ఏవో రైతులకు తెలిపారు.

# ఘనంగా డిప్యూటీ సీఎం మల్లుభట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు నిర్వహించిన ఎమ్మెల్యే జారే



జూన్ 15 దమ్మపేట, (వృదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక మరియు విద్యుత్ శాఖ మంత్రివర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన అశ్వారావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ జారే ఆదినారాయణ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రజాసేవలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనసారా కోరుకుంటున్నాము. వారి నాయకత్వ పటిమ, దూరదృష్టి తెలంగాణ రాష్ట్ర ప్రగతికి, ప్రజల శ్రేయస్సుకు నిరంతరం దోహదపడాలని ఆశిస్తున్నాము. ఈ శుభదినం వారికి ఎనలేని ఆనందాన్ని, కొత్త ఉత్సాహాన్ని కలిగించాలని ప్రార్థిస్తున్నాము. అని అన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి పొదిలి. జ్యోతి, మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం. రాణి శ్రీనివాస్,జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు, దమ్మపేట మండల మహిళా అధ్యక్షురాలు, మెచ్చల పార్వతి, మాజీ సర్పంచ్ అత్తులూరి వెంకట రామారావు, కెక్కిరాల రమేష్, బ్లాక్ అధ్యక్షురాలు, సున్నం లక్ష్మి, సోషల్ మీడియా నియోజకవర్గం కోఆర్డినేటర్ చీకటి, శ్రీనివాసరావు, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎస్ డి . అహ్మద్.రషీద్.. జిల్లా ఉపాధ్యక్షుడు.. వాసం వేణు. మండల కాంగ్రెస్ పార్టీముఖ్య నాయకులు... తదితరులు పాల్గొన్నారు

# పేటలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నారాయణపేట టౌన్ జూన్ 15(వృదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా కేంద్రంలోని వైదిక ఉన్నత పాఠశాల 1990బి1991పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పట్టణంలోని శాసన్ పల్లి రోడ్డు లక్ష్మి బంకేట్ హాలులో ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులకు పాఠాలు నేర్పిన ఉపాధ్యాయులు నాటి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు గతంలో చేసిన చిలిపిచేష్టల పనులను గుర్తు చేసుకున్నారు. గత 34 సంవత్సరాల క్రితం పాఠశాలలో చదువుకున్న జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అంతకుముందు స్వర్గస్తులైన ఉపాధ్యాయులకు,తోటి విద్యార్థులు సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బుగ్గప్ప,బాల్ రెడ్డి,ఉమా శంకర్,బి. కత్రాములు,దేవేందర్,నర్సింగరావు,గంగాధర్,సరోజనమ్మ ,సుజాత పూర్వ విద్యార్థులు,విజయసాగర్,రఘురామయ్యగౌడ్ ,ప్రభాకర్,నాగార్జున రెడ్డి,ఉదయ భాస్కర్,లక్ష్మీకాంత్,సతీష్ గౌడ్,బండిరాజేశ్వరి,ముక్తాదేవి,విజయలక్ష్మి,తేజస్విని,తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి

మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి



వెల్దండ జూన్ 15 (వృదయం ప్రతినిధి) రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలందరూ గ్రామాలలో గెలుపే లక్ష్యంగా కలిసి కట్టుగా పనిచేసి గెలుపొందాలని సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు,మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి రెడ్డి ఆదివారం ఆయన నివాసంలో సుదీర్ఘంగా కాంగ్రెస్ పార్టీ క్రియాశీల పాత్ర పోషితున్నా నాయకులతో సమావేశమైన సందర్భంగా ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో జరుగుతున్న ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ,అభివృద్ధి పథకాలను గ్రామీణ ప్రాంతాలలో ప్రజల్లోకి తీసుకెళ్ళి కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతానికి కృషి దిశగా ప్రతి ఒక్కరూ పనిచేసి సత్ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేసే నిఖార్సైన ఏ కార్యకర్తను వదులుకోకుండా ప్రభుత్వంలో,పార్టీలలో సముచిత స్థానం దక్కుతుందని ఆయన దిశానిర్దేశం చేశారు. రాబోయే ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా బూత్ స్థాయి నుండి మండల స్థాయిలో హెూదాలను మించి కార్యకర్తగా భావించి ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఆయన సూచించారు.కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి నేతృత్వంలో గ్రామ,గ్రామాన ఘనంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. మండలంలో రాజకీయ పరిస్థితులు,ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలు తీరుపై ఆయన అరా తీశారు. ప్రతిపక్ష బీఆర్ఎస్,బిజెపి పార్టీలు అనాలోచిత,విష ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై విషం కక్కుతున్న విధానాలను ప్రజా వేదికలో,ప్రజల్లోతిప్పికొట్టాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి తక్కళ్ళపల్లి శేఖర్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ముదిగొండ రమేష్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్ర శ్రీను ముదిరాజ్,మండల యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన

-ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు



పర్వతగిరి, జూన్ 15 (వృదయం ప్రతినిధి): హైదరాబాద్ లోని మహాత్మా జ్యోతి రావు పూలే ప్రజా భవన్ నందు ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు జన్మదిన సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్. నాగరాజు ఆయనను కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి ఆలింగనం చేసుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు. అనునిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో ఆ భగవంతుడు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు ఆకాంక్షించారు.

# నూతన కార్ టాక్సీ యూనియన్ అధ్యక్షునిగా పటేల్ రాజు నియామకం



పర్వతగిరి, జూన్ 15 ( వృదయం ప్రతినిధి): పర్వతగిరి మండల నూతన కార్ టాక్సీ యూనియన్ నియమించుకోవడం జరిగింది. నూతన కార్ టాక్సీ యూనియన్ అధ్యక్షులుగా పటేల్ రాజు, ఉపాధ్యక్షులుగా దొంతర పోయిన రాకేష్, కార్యదర్శిగా మదూరి రాము, కోశాధికారిగా గూడెల్లి ప్రశాంత్ ఎన్నికల ద్వారా నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన అధ్యక్షులు పటేల్ రాజు మాట్లాడుతూ నాపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను వమ్ము చేయకుండా యూనియన్ పరంగా ఎలాంటి సమస్యలు ఇబ్బందులు ఎదురైన ముందుండి పరిష్కరించే విధంగా పనిచేస్తానని తెలిపారు. నా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాసాని భాస్కర్, సాంబరాజు, సిద్దు, అంబటి కుమార్, బందారపు సాంబరాజు, చిరుత రాజు, యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఫాదర్స్ డే రోజున విషాదం

తండ్రికి తలకొరివి పెట్టిన తనయ



జూన్ 15 దమ్మపేట, (వృదయం ప్రతినిధి): ఫాదర్స్ డే రోజున కూతురే కొడుకై తండ్రికి తలకొరివి పెట్టిన సంఘటన దమ్మపేట మండలం, నాగుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. కునుసోతు రామకృష్ణ కుట్టుమిషన్ కుడుతూ, భార్య రమణ కూలీ పని చేస్తూ తమ ఇద్దరు కుమార్తెలను చదివిస్తున్నారు. మూడు రోజుల క్రితం రామకృష్ణ బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి హాస్పిటల్ చికిత్స పొందుతూ మరణించాడు. రామకృష్ణకు కుమారులు లేకపోవడంతో బీటెక్ చదువుతున్న పెద్ద కుమార్తె శ్రావిక రోదిస్తూనే తండ్రి అంత్యక్రియలు నిర్వహించిన ఘటన చూస్తున్న గ్రామస్తులకు కంటతడి పెట్టించింది. తలకొరివి పెట్టి తండ్రి రుణం తీర్చుకుంది.


# మాజీ మంత్రి కేటీఆర్ పై ప్రేమ ఉంటే వెళ్లి ధైర్యం చెప్పండి.

-ప్రజలు మెచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద జల్లడం సరైంది కాదు
-కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు



కోరుట్ల జూన్ 15 (వృదయం ప్రతినిధి) ఫార్ములా ఈ కేసులో విచారణకు ఏసీబీ నోటీసులు మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఇవ్వగానే భారత రాష్ట్ర సమితి పార్టీకి చెందిన నేతలకు మైండ్ దిమ్మతిరిగిపోయిందని కాంగ్రెస్ ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారని బిఆర్ఎస్ నేతలకు చిత్తశుద్ధి ఉంటే మీరు తప్పు చేయకపోతే విచారణ హాజర నిరూపించుకోవాలి గానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై నిందలు వేస్తే చూస్తూ ఊరుకునేది లేదని దిగజారుడు రాజకీయం చూడలేక కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలు గెలిపించుకున్నారన్నారు టిఆర్ఎస్ నేతలు తెలుసుకుంటే మంచిదని అలాగే ప్రజలంతా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ 500 రూపాయల గ్యాస్ సిలిండర్ ఇందిరమ్మ ప్రొసిడింగ్ పత్రాలు అందజేసినప్పుడు లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి గురించి మాట్లాడుతుంటే బిఆర్ఎస్ నాయకులకు మతిభ్రమించిపోయి ఏదో మాట్లాడుతున్నారని కాయితి నాగరాజు ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు


# జన్నారం ఎఫ్డిఓ గా ఎం.రామ్మోహన్



జన్నారం, జూన్ 15 (వృదయం విలేకరి) జన్నారం ఫారెస్ట్ డివిజనల్ అధికారిగా ఎం.రామ్మోహన్ ను రాష్ట్ర ముఖ్య అటవీశాఖ అధికారిణి సి.సువర్ణ నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు.ప్రస్తుతం రామ్మోహన్ హైదరాబాద్ లోని దూలపల్లి శిక్షణ అకాడమీలో రేంజ్ ఆఫీసర్ హెూదాలో పనిచేస్తున్నారు.కాగా ఆయనకు పదోన్నతిని కల్పిస్తూ జన్నారం ఫారెస్ట్ డివిజనల్ అధికారిగా నియమించారు.ఇక్కడ ఎఫ్డిఓగా పనిచేసిన ఎస్.మాధవరావును హైదరాబాద్ రాష్ట్ర ముఖ్య అటవీశాఖ కార్యాలయానికి 2023లో బదిలీ చేశారు.అప్పటి నుంచి ఖాళీగా ఉన్న ఎఫ్ డి ఓ కుర్చీ ని 20 నెలలుగా మంచిర్యాల డీఎఫ్ఎ శివ్ ఆశిష్ సింగ్ అదనపు బాధ్యతలతో ఇన్చార్జి ఎఫ్డిఓ విధులు నిర్వర్తిస్తున్నారు.ఏట్టకేలకే ప్రభుత్వం రామ్మోహన్ కు పూర్తి బాధ్యతలు అప్పగిస్తూ ఎఫ్ డి ఓ గా నియమించడం పట్ల పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.గత రెండు మూడు నెలలుగా జన్నారం అటవీ శాఖలో సస్పెండ్ లు మెమోలు జారీ తో భయం భయంతో అటవీ ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తుండగా డీఎఫ్ఓ రాకతో ఎలా ఉంటుందో అని పలువురు చర్చించుకుంటున్నారు.ఏది ఏమైనాప్పటికీ రామ్మోహన్ కు అటవీ సంరక్షణ పై మంచి అవగాహన కలిగి ఉందని సమాచారం.

# జింకల మంద నుండి పంటలు కాపాడాలి భారతీయ కిసాన్ సాంగ్ డిమాండ్





నారాయణపేట టౌన్ జూన్ 15(వృదయం ప్రతినిధి) జింకల మంద నుండి వంటలు కాపాడాలని నారాయణపేట జిల్లా భారతీయ కిసాన్ సంగ్ నాయకులు, రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. నారాయణపేట జిల్లా ఊట్కూరు మండలం తిప్పరస్ పల్లి,ఓబులాపురం, పగిడిమారి గ్రామ పరిసర ప్రాంతాల్లో జింకల బెడద ఎక్కువగా ఉందని ప్రస్తుతం వీటి మంద పంట పొలాలు తిరుగుతూ పాడు చేస్తున్నాయని అధికారులు వెంటనే వీటిని అదుపులోకి తీసుకోవాలని రైతులు భారతీయ కిసాన్ సంగ్ నాయకులు కోరుతున్నారు. ప్రస్తుతము రోహిణి, మృగశిర కార్తి వచ్చిన సందర్భంగా రైతులు సాగుకు సమానత్వం చేస్తూ విత్తనాలు భూమిలో నాటుతున్న సందర్భంగా 15 రోజుల నుండి మొలకలు ఎత్తుతున్నవి అని వాటిని జింకమందలు పాడు చేస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు ముందు వచ్చిన సందర్భంగా చాలామంది రైతులు విత్తనాలు పెట్టుకోవడం జరిగిందని ప్రారంభ దశలోనే జింకలు వీటిని పాడు చేస్తున్నాయని అన్నారు. జింకల మందలు రాత్రి పగలు తిరుగుతున్న సందర్భంలో మొక్కలన్నీ తొక్కుడకు విరిగిపోతున్నవి 90 శాతం జనరేషన్ వచ్చిన విత్తనాలు కూడా తొక్కడం వల్ల 50 శాతానికి పడిపోతున్నాయని అన్నారు. రైతుకు విత్తనాలు రెండుసార్లు వేసే పరిస్థితి ఏర్పడుతున్నది కాబట్టి జింకల బెడదల వల్ల నష్టపోతున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరుతున్నారు. జింకల బెడద విషయాన్ని గత నాలుగు సంవత్సరాల నుండి ప్రభుత్వానికి విన్నవించిన సమస్యను పరిష్కరించడంలో ఫారెస్ట్ అధికారులు విఫలం అవుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ ప్రాంతంలో వివిధ రాజకీయ నాయకుల పర్యటన పాదయాత్రల సందర్భంగా ఎన్నో మార్లు రైతులు ఫిర్యాదు చేసిన అటవీశాఖ అధికారులు,ప్రభుత్వము తరలించలేకపోవడం వల్ల రైతులకు అపారమైన నష్టం జరుగుతుందని భారతీయ కిసాన్ సాంగ్ నాయకులు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వం రైతులకు ఏ విధంగా పంటలు పండించాలి జింకలను ఏ విధంగా నివారించాలి సలహా సూచనలు ఇచ్చి రైతు పంటలను కాపాడేందుకు ప్రభుత్వం సహకరించాలని వారు కోరుతున్నారు. జింకల బెడద విషయాన్ని భారతీయ కిసాన్ సాంగ్ ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి రైతులను కాపాడే విషయాన్ని ప్రయత్నిస్తుందని వారి సందర్భంగా తెలిపారు. జింకల బెడద నుండి రైతులను కాపాడాలని భారతీయ కిసాన్ సంగ్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబ, జిల్లా కోశాధికారి పటేల్ రంగారెడ్డి, జిల్లా సహా కార్యదర్శి మహిపాల్ రెడ్డి, పగిడి మారి గ్రామ అధ్యక్షుడు మన్నె నాగార్జున, పగిడి మారి కోటకొండ రైతులు కిసాన్ సాంగ్ నాయకులు అశోక్ తదితరులు ప్రత్యక్షంగా జింకల బెడద చూసినట్లు వారు తెలిపారు. పంట పొలాలలో ప్రత్యక్షంగా తిరుగుతున్న జింకల బెడద విషయంపై ఆయా మండలాల తహసీల్దార్లకు ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు

# ఘనంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గ పుట్టినరోజువేడుకలు నిర్వహించిన మండల అధ్యక్షులు వనమాగాంధీ



అన్నపురెడ్డిపల్లి,జూన్ 15 : (వృదయం ప్రతినిధి)తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మదినం సందర్భంగా అన్నపురెడ్డిపల్లి మండలం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వనమా గాంధీ ఆధ్వర్యంలో అన్నపు రెడ్డిపల్లి ప్రధాన సెంటర్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కేక్ కట్ చేసి మండల నాయకులు అభిమానులు కార్యకర్తలతో కలిసి భట్టి విక్రమార్క కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పేదల పట్ల ఆయనకు ఉన్న దయ బడుగు బలహీన వర్గాల కోసం తీసుకుంటున్న నిర్ణయాలు ఎంతో గొప్పవని వనమా గాంది ప్రశంసించారు ఆయన ప్రజాస్వామ్య పరిరక్షణకు నిలువెత్తు ప్రతిరూపంగా తెలంగాణను సమానత్వంతో అభివృద్ధి దిశగా తీసుకెళ్తు నిస్వార్థంగా ప్రజల కోసం పనిచేసే నాయకుడని కొనియాడారు. ఈ పుట్టినరోజు ఆయనకు ఆరోగ్యంగా దీర్ఘాయుష్షుతో మరెన్నో ప్రజాహిత కార్యక్రమాలను విజయవంతంగా చేపట్టే శక్తిని కలిగించాలని ఆ దేవుణ్ణి కోరుకుంటున్నానన్నారు ఈ కార్యక్రమంలో దోసపాటి శంకర్ రావు, వనమా శీను, పూర్ణచంద్రరావు, దోసపాడు రాంబాబు, ప్రభాకర్ రావు, మోహన్ రావు, మహేష్, సైదులు, నరసింహారావు, బజార్, ముక్తేశ్వరరావు, బుచ్చమ్మ, రేణుక, రంజాన్ నాగు, రమేష్, సాయి, వెంకటేశ్వర్లు, మహేష్, సీతయ్య, రామారావు, రాజు, తదితరులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు..

# గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు మెడికల్ క్యాంపులు ఎంతో ఉపయోగపడతాయి.

-రాజ్ మహమ్మద్ జాన్ బి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధరావుపేటలో మెగా మెడికల్ క్యాంప్.



ఖానాపురం జూన్ 15 (వృదయం ప్రతినిధి) గ్రామీణ ప్రాంతాలలో నివసించే ప్రజలకు మెడికల్ క్యాంపులు ఎంతో ఉపయోగపడతాయని రాజ్ మహమ్మద్ జాన్ బి మెమోరియల్ ట్రస్ట్ రుద్రంపూర్ అధినేత పాషా జునైద్ అన్నారు. మండలంలోని బుధరావుపేట గ్రామంలోని హైదరాబాద్ యశోద హాస్పిటల్, ఖమ్మం శరత్ మాక్స్ విజన్ కంటి హాస్పిటల్ వైద్య బృందం రాజ్ మహమ్మద్ జాన్ బి మెమోరియల్ ట్రస్ట్ రుద్రంపూర్ సమక్షంలో గ్రామంలోని బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ ఇంగ్లీష్ మీడియం డైరెక్టర్స్ సహకారంతో మెగా మెడికల్ క్యాంపులో కంటి పరీక్షతోపాటు ఈసీజీ బొక్కల అరుగుదల సంబంధించిన టెస్టులు జనరల్ చెకప్ ఉచితంగా చేసి మందులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాదు యశోద హాస్పిటల్ వైద్య బృందం, ఖమ్మం శరత్ మాక్స్ విజన్ కంటి ఆస్పటల్ వైద్య బృందం, వెంకటరామనరసయ్య, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, డైరెక్టర్స్ యూసఫ్ అలీ, ఫాతిమా, చాంద్ పాషా పాఠశాల సిబ్బంది గ్రామస్తులు. రాజ్ మహమ్మద్ జాన్ బి మెమోరియల్ ట్రస్ట్ బృందం జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతిపై.. ఓ డాక్టర్ ఫోకస్..!




అప్పుడే పుట్టిన బుజ్జోడు కూడా సెల్‌ఫోన్లు వాడే కాలం ఇది. ఒకచేత్తో ఫోన్ పట్టుకుని మరోచేత్తో సెల్ఫీ తీసుకుంటూ తామేదో ఆరితేరిన ఫొటోగ్రాఫర్లలా ఫోజులు ఇచ్చేస్తుంటారు. నిజానికి ఫొటో అందంగా రావాలంటే ఫొటోగ్రాఫర్‌ను ఆశ్రయించాల్సిందే. ప్రకృతిలోని అందాలను కెమెరాలో బంధించాలంటే అనుకున్నంత సులువైన పనికాదు. అందుకోసం ఎన్నో గంటలు వెచ్చించాలి. ఒక్కోసారి రోజులు తరబడి ఎదురుచూడాలి. ఆ ఒక్క ఫొటో.. కెమెరా క్లిక్ అనిపించిన ఫొటోగ్రాఫర్ల జీవితాలను మార్చేస్తుంటుంది. ఇక జీవితానికి ఆ ఒక్క ఫొటో చాలనిపిస్తుంది. అలాంటి అరుదైన ఫొటోలను తీసి అమెరికన్ ఫెలోషిప్‌కు ఎంపికయ్యారు విజయవాడకు చెందిన డాక్టర్ అనసూయ. 'నాన్న, అన్నయ్యకు ఫొటోగ్రఫీ అంటే చాలా ఇష్టం. వాళ్లెప్పుడూ కెమెరా తీసుకుని, ఫొటోలు తీస్తుండేవారు. 'నేనూ ఫొటోలు తీస్తా కెమెరా ఇవ్వండి!' అని బతిమిలాడినా ఇచ్చేవారు కాదు. ఒక్కోసారి కెమెరా కోసం చాలా ఏడ్చేదాన్ని. అన్నయ్య మాత్రం కెమెరాతో ఫొటోలు ఎలా తీయాలో చెప్పేవాడు. కానీ పెద్దగా అర్థమయ్యేది కాదు. ఎందుకంటే అప్పుడు నేను చాలా చిన్నదాన్ని. హైస్కూల్లో చదివేటప్పుడు అక్కడ కల్చరల్ క్లబ్, సైన్స్‌క్లబ్ ఉండేవి. సైన్స్‌క్లబ్‌లో ఫొటోగ్రఫీ ఒక పార్టుగా ఉండేది. ఇంకేముంది వెనుకాముందు ఆలోచించకుండా సైన్స్‌క్లబ్‌లో మెంబర్‌గా చేరాను. అప్పటి వరకూ దాచుకున్న డబ్బులతో ఎజిఎఫ్ (ఎ+క్లిక్) క్లిక్స్ కెమెరాను కొన్నా. నా చేతిలోకి కెమెరా వచ్చేసింది. ఫస్ట్ ఫొటో మా పెంపుడుకుక్కను తీశాను. తర్వాత ఎన్నో చెట్లు, జంతువులు, కనిపించిన మనిషిల్లా ఫొటోలు తీసేదాన్ని. నాన్న ఎప్పుడూ మాకు అండగా నిలబడ్డారు. అమ్మ మాత్రం అప్పుడప్పుడు నీవు ఆడపిల్లవు ఇవి చేయకూడదు, అవి చేయకూడదంటూ కోప్పడేది. అప్పటికి సరే అని తలూపేదాన్ని. తెల్లారిన తర్వాత మామూలే. చిన్నప్పటి నుంచి నేనంటే నా మనసు చెప్పిందే వినేదాన్ని. అందుకోసం ఎన్ని తిట్లైనా భరించేదాన్ని' అని పాత విషయాలు జ్ఞాపకం చేసుకున్నారు అనసూయ. ఎంబిబిఎస్ జాయిన్ అయ్యేటప్పటికే అనసూయకు ఫొటోగ్రఫీ ఒక అలవాటుగా మారిపోయింది. తర్వాత ఆమె రేడియాలజీలో శిక్షణ తీసుకుంటున్న సమయంలో ఆమె దగ్గర నికాన్ ఎఫ్‌ఫోర్ (అఐసిఈల ఎ4) 0046 ఫిల్మ్ ఎస్ఎల్ఆర్ కెమెరా ఉండేది. 'మామూలుగా అయితే ప్రతి హాస్పిటల్‌లో ఫొటోగ్రాఫర్ ఉంటారు. కాని నేనెప్పుడూ వారి మీద ఆధారపడలేదు. నా దగ్గరకు వచ్చే కేసులకు సంబంధించి ఆ కెమెరాతో స్లైడ్స్ తీసుకునేదాన్ని. ముఖ్యమైన కేసులకు సంబంధించిన స్లైడ్స్‌ను ప్రజెంటేషన్‌కు వాడుకునేదాన్ని. రేడియాలజీగా దాదాపు ఇరవై సంవత్సరాలు పనిచేశాను. అన్ని సంవత్సరాలు మెడికల్ ఫొటోగ్రఫీ చేసేదాన్ని' అని వివరించారు అనసూయ. ప్రస్తుతం ఆమె వైద్యవృత్తిని వదిలేసి, తన హాబీకే పూర్తి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నారు. ఒక్కోసారి కొన్ని ఫొటోలు ఎలాంటి ప్లానింగ్ లేకుండా అద్భుతంగా వస్తాయి. కొన్ని ఫొటోలకు మాత్రం రోజుల తరబడి ప్లానింగ్ అవసరం. ఆరేళ్లుగా ఫొటోగ్రఫీలో తన టాలెంట్‌ను చూపుతూనే ఉన్నారామె. ఆమె ల్యాండ్ స్కేప్ (లోయల్లో ఉన్న కంటికి కనిపించే వాటిని తీయడం)లో ప్రావీణ్యురాలు. 'ఒక్కోసారి కొన్ని అరుదైన దృశ్యాలను అరసెకనులో ప్రాణాలు పెట్టుకుని కెమెరాలో బంధించాల్సి వస్తుంది. ఆ సమయంలో అంత ఎత్తు నుంచి లోతైన లోయలోకి చూసినప్పుడు ఒక్కసారిగా కళ్లు తిరిగినట్లనిపిస్తుంది. కొన్నిసార్లు కొండ చివరన ఉండే రాయి మీద నిలబడి ఫొటోలు తీయాల్సి వస్తుంది. అది ఏమాత్రం తొలగినా లోయలో పడిపోతాం. ఫొటోలు తీయడం కోసం ఇంత రిస్క్ తీసుకుంటున్నానని ఇంట్లో చెప్పేదాన్ని కాదు. ఎందుకంటే వారు ఎక్కడ తిరిగి రమ్మంటారోనని నా భయం. కొన్ని ఫొటోలు తీయడం కోసం అర్ధరాత్రి లేచి తెల్లవారేలోపు అక్కడకు చేరుకునేదాన్ని. అలా ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపిన అనుభవం ఉంది. సముద్రాల దగ్గర పక్షులను ఫొటోలు తీయాలనుకున్నప్పుడు చాలాసార్లు అక్కడికి వెళ్లి పక్షులు రాకపోవడంతో నిరాశతో వెనుదిరిగిన రోజులున్నాయి. అలా ఒక్కో ఫొటోకోసం పదిరోజులపైనే తిరిగిన సందర్భాలు లేకపోలేదు. వచ్చినా.. వాటిని ఫొటోలు తీసుకోవడానికి వీలు కుదిరేది కాదు' అంటోంది ఆమె. 'వైద్య వృత్తి వదిలేసిన తర్వాత మా ఫ్యామిలీ ఫ్రెండ్ శ్రీనివాస్‌రెడ్డి నాలో ఉన్న ఈ టాలెంట్‌కు మరికొన్ని మెరుగులు దిద్దమని సలహా ఇచ్చారు. కొన్ని ఫొటోలు తీసి ఆయనకు చూపేదాన్ని. వాటికి సంబంధించి ఫీడ్‌బ్యాక్ ఇచ్చేవారాయన. అవి నాకెంతో సహాయపడ్డాయి. నాకు ట్రావెలింగ్ చేయడం అన్నా, ప్రకృతి అన్నా చాలా ఇష్టం. అలాగే మా బంధువులైన విజయలక్ష్మి, వేణులకు ట్రావెలింగ్ అంటే ఇష్టం. ముగ్గురం కలిసి దేశంలోని చాలా ప్రాంతాలకు వెళ్లాం. ఎక్కడికి వెళ్లినా నేను ఫొటోగ్రఫీ మీదే ఎక్కువ శ్రద్ధ పెట్టేదాన్ని'. అని వివరించారు. అనసూయ బృందం రెండు నెలల క్రితం హిమాచల్‌ప్రదేశ్‌కు వెళ్లారు. అక్కడ హిమాలయ అందాలను, ఆ కొండలపై నివసించే ప్రజల, బౌద్ధ సన్యాసుల జీవనశైలిని తన కెమెరాలో బంధించారు. ఆ ప్రాంతంలో ఒక్కోరోజు విపరీతంగా చలి ఉంటుంది. వాతావరణం అలా ఉన్నప్పుడు కూడా ఫొటోలు తీయడంలో మునిగిపోయేవారామె. వాటన్నింటినీ కలిపి ఒక డాక్యుమెంటరీని తయారుచేశారు. అందులో 18 ఫొటోలను నిక్షిప్తంచారు. 'నేచర్ అండ్ స్పిరిట్ - ది హ్యూమన్ ఎక్స్‌పీరియన్స్' అనేది ఫెలోషిప్‌కు ఆమె పంపిన ఫోర్ట్ ఫోలియో టైటిల్ పేరు. ఈ ఎంపిక కోసం ఈ సంవత్సరం మనదేశం నుంచి 22 మంది అప్లై చేశారు. వారిలో ఎంపికైన ఏకైక మహిళ ఆమె. కృష్ణాజిల్లా విజయవాడకు చెందిన వీర రాఘవయ్య (మెకానిక్ రాఘవయ్య), లక్ష్మీబాయిల కుమార్తె అనసూయ. వీరరాఘవయ్య మనదేశంలోనే మొదటి ఎలక్ట్రిక్ కారు డిజైన్ చేసిన వ్యక్తి. అనసూయకు ఇద్దరు అన్నలు, ఒక చెల్లి ఉన్నారు. టాలెంట్‌కు వయస్సుతో సంబంధం లేదు. ఏ వయస్సులోనైనా ఏ వృత్తిలోనైనా అభిలాష ఉంటే సాధించవచ్చని నిరూపించిన అనసూయ ఈరంగంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆశిద్దాం.

సహజంగానే మహిళలకు ప్రకృతంటే ఎక్కువ ప్రేమ ఉంటుంది. అలాంటిది ఈ రంగంలోకి వస్తే ఆమె మరింత రాణించగలుగుతుంది. మరింతమంది మహిళలు ఈ రంగంలోకి రావాలి.

# సాహిత్య పరిశోధనే ఊపిరిగా...



'కొడుకులతోనే పున్నామనరకమ'నుకునే పితృస్వామిక వ్యవస్థలో ఆమె ఆరో వేలుగా పుట్టింది. అంత వివక్షలోనూ తండ్రి చూపించిన అక్షరం... ఆమెకో లక్ష్యాన్ని ఏర్పరిచింది. 'ఆడపిల్లకు చదువెందుకు? ఇంకా పెండ్లి చేయరా?' అనే ఇరుగుపొరుగును తప్పించుకుని పారిపోయి.. విశ్వవిద్యాలయాన్ని చేరింది. అక్కడే ఆమె ప్రపంచం విశాలమయ్యింది. పేదరికాన్ని, కుల, లింగ వివక్షలను ఓడించి... ఒకటికాదు, రెండు కాదు ఒకేసారి ఆరు ఉద్యోగాలను సంపాదించుకుంది. అన్నీ వదులకుని.. అధ్యయనానికి అవకాశమున్న అధ్యాపక వృత్తిని ఎంచుకుని.. ఇప్పుడు సిద్ధిపేట డిగ్రీ కళాశాలలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్నది. ఆమె నందిగామ నిర్మల. పరిశోధనలో నిత్య విద్యార్థిని. 'సాహిత్య పరిశోధనే నా ఊపిరి' అని చెప్పే ఆ ప్రతిభాశాలి పరిచయం.నిర్మల పుట్టింది ఖమ్మం జిల్లా చెరువు మాదారం. తండ్రికి కరెంట్ ఆఫీసులో అటెండర్ ఉద్యోగం. దాంతో పాల్వంచ, తర్వాత ఖమ్మం గుట్టల బజార్‌కి మారింది కుటుంబం. నలుగురు అమ్మాయిల తర్వాత కూడా అబ్బాయి కోసం చూస్తుంటే... ఐదుగురి సంతానంలో ఆమె ఆరో వేలుగా పుట్టింది. మళ్లీ ఆడపిల్లేనా.. అన్న నిట్టూర్పుల మధ్య.. చిన్నప్పటినుంచి వివక్షతో పెరిగింది. తండ్రి చేసిన గొప్ప పని... వార్తా పత్రిక వేయించి, కచ్చితంగా అందరితో చదివించడం. పత్రికలోని శీర్షికలన్నీ ఒక్కటికూడా వదిలి పెట్టకుండా చదివేది నిర్మల. చివరకు దారుల్లో సైన్ బోర్డుకూడా వదలకుండా చదవడం అలవాటయ్యింది. తను పనిచేసే ఆఫీసులో ఆఫీసర్స్‌ను చూడటం వల్ల... వాళ్లలా తన పిల్లలు కావాలన్న ఆకాంక్ష ఉండేది తండ్రికి. కానీ పరిస్థితులు అంతంత మాత్రం. ఆర్థిక సమస్యలు బాగా అనేకం. ఐదుగురు ఆడపిల్లలు కాబట్టి తొందరగా పెండ్లి చేయాలి. భారం తీరిపోతది అనుకు నేవాళ్లు. అందుకే... నిర్మల నలుగురక్కలకీ టెంత్ అయిపోగానే పెండ్లి చేసేశాడు తండ్రి. కానీ ఆమె చదువు మాత్రం అలా ఆగిపోలేదు. సెయింట్ జోసెఫ్ స్కూల్‌లో చదువుకుంది నిర్మల.టీచర్‌గా పరీక్ష.. ంఫిల్ చేస్తూనే పోటీ పరీక్షలకు అధ్యయనం మొదలుపెట్టింది. రెండున్నర సంవత్సరాల ఎంఫిల్ తరువాత అక్కడే పీహెచ్‌డీలో చేరింది. 'ఖమ్మం జిల్లా ఆధునిక కవిత్వం-ధోరణులు' అంశంపై పరిశోధన మొదలుపెట్టింది. మరోవైపు... ఏ నోటిఫికేషన్ వచ్చినా.. అప్లై చేయడం, రాయడం. 2011లో గ్రూప్-2, డీఎస్సీ, హాస్టల్‌వార్డెన్, మోడల్ స్కూల్, జేఎల్ .. అన్నీ ఒకేసారి వచ్చాయి. అన్నింటికీ అప్లై చేయడమే కాదు. కష్టపడి రాసింది. ఒకటి కాదు... రెండు కాదు.. ఒకేసారి ఆరు ఉద్యోగాలు. గ్రూప్‌టు నాన్ ఎగ్జిక్యూటివ్, డీఎస్సీ, హాస్టల్ వార్డెన్, ఖమ్మం మోడల్ స్కూల్, జేఎల్ వచ్చాయి. సివిల్స్ ప్రిలిమ్స్ క్వాలిఫై అయ్యింది. మెయిన్స్‌కి చదవడానికి తన ఆర్థిక స్థోమత సరిపోదు. గ్రూప్-2లో నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టు. కాబట్టి అన్నీ వదిలేసి... జూనియర్ లెక్చరర్‌గా చేరింది. 2012లో నిజామాబాద్‌లో పోస్టింగ్. 2016లో నందిని సిధారెడ్డి పదవీవిరమణతో ఆ స్థానం ఖాళీ అయ్యింది. బదిలీ అయ్యి ప్రమోషన్ మీద... సిద్ధిపేట డిగ్రీ కాలేజీలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నది. అదే కాలేజీలో మహిళా సాధికారతా విభాగం అధ్యక్షురాలిగా పనిచేస్తున్నది. కె.వి రమణాచారి నాన్నగారు కె.వి.రాఘవాచారి సిద్ధిపేట డిగ్రీ కాలేజీలో చదువు కుని, అదే కాలేజీలో సంస్కృతం అధ్యాపకునిగా పనిచేశారు. కెవిరాఘవాచారి స్మారక సాహిత్య పీఠం అని ఏర్పాటు చేశారు. దానికి అధ్యక్షురాలిగా పనిచేస్తున్నది. ఎన్ఎస్ఎస్ గాల్స్ యూనిట్ కో ఆర్డినేటర్ కూడా పనిచేస్తున్నారు. దాదాపు పన్నెండు అంతర్జాతీయ, పదిహేను జాతీయ సదస్సులలో పేపర్స్ ప్రజెంట్ చేసింది. భక్తి, నవల, కాలంతో కథ, కవిత్వం మానవ జీవిత ప్రభావం, స్త్రీ వాద సాహిత్యం.. ఇలా అనేక అంశాల మీద ఇప్పటికే అనేక పరిశోధనా వ్యాసాలు రాసింది.సమస్త భావోద్వేగాల వ్యక్తీకరణ... నాకు ప్రాచీన, ఆధునిక సాహిత్యం రెండూ ఇష్టమే. అయితే ప్రాచీన సాహిత్యం చదివినప్పటికి, ఆధునిక సాహిత్యం చదివిన ప్పటికి నాలో చాలా మార్పు వచ్చింది. ప్రాచీన కావ్యాల్లో స్త్రీని కావ్య కన్యగా చేసి, స్త్రీ అంగాంగ వర్ణన చేసేవారు. ఆధునిక కాలంలో... యురోపియన్ సమాజం నుంచి, పాశ్చాత్య సాహిత్య ప్రభావం నుంచి ఆధునిక సాహిత్యంలోకి అనేక ధోరణులు, పాయలొచ్చాయి. శివకవుల కవిత్వం ఇష్టం. శివకవులు 12వ శతాబ్దంలోనే సమాజంపై తిరుగుబాటు చేశారు. వాళ్ల కవిత్వంలో ధిక్కారస్వరం ఉండేది. బసవ పురాణంలో పాత్రలు కూడా ఇష్టం. మా ఖమ్మం కవులు దాశరథి సోదరులు మొదలు.. ఇప్పుడున్న మైనారిటీ కవుల వరకు అందరి కవిత్వం చదువుతా. ఆధునిక కవుల్లో అఫ్సర్, ప్రసేన్, సీతారాం, షాజాహాన కవిత్వం ఇష్టం. గురి చూసి పాడే పాట ఒక వందసార్లు చదివి ఉంటాను. వీళ్లందరితోపాటు శ్రీశ్రీ, చలం సాహిత్యం కూడా నా జీవితం మీద ప్రభావం చూపించాయి. ఆత్మకథలు, జీవిత చరిత్రలు, స్వీయ చరిత్రలు ఎక్కువగా చదువుతాను. ఈ సాహిత్యం అంతా సమాజం మీద ఎంతో ప్రభావం చూపింది. సాహిత్యం అంటే పిచ్చి. ఎందుకంటే సమస్త భావోద్వేగాల వ్యక్తీకరణ సాహిత్యం ద్వారా చేయగలుగుతాం కదా!.

# ఆలోచించి కొనండి!



ప్రస్తుత రోజుల్లో ఓవేన్ ఓ అవసరమైన వస్తువులా మారిపోయింది. అందుకే మహిళలు వీటిని కొనేందుకు ఎక్కువగా ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. అయితే ఎలక్ట్రానిక్ షాపుల్లో రకరకాల మైక్రోవేవ్ ఓవెన్‌లు దర్శన మిస్తాయి. అక్కడ ఉన్నవాటిలో దేనిని కొనాలో అర్థం కాదు. ఈ టిప్స్‌ను తెలుసు కుంటే.. క్షణాల్లో నిర్ణయం తీసుకోవచ్చు..మైక్రోవేవ్ ఓవెన్ కొనేముందు మీ కుటుంబ సభ్యుల సంఖ్యను పరిగణలోకి తీసుకోండి. మీరు ఓవెన్‌ను కేవలం వండుకున్న పదార్థాలను తిరిగి వేడి చేసుకునేందుకే ఎక్కువగా వాడాలను కుంటు న్నారా? లేకపోతే కుటుంబ సభ్యులందరికీ సరిపడే పదార్థాలను రెగ్యులర్‌గా తయారు చేసు కోవడానికి ఉపయోగించుకోవాలనుకుంటున్నారా? అనేది తెలుసుకోవాలి. దాన్ని బట్టి సైజ్‌ను నిర్ణయించుకోండి. ప్రస్తుతం మార్కెట్‌లో బోలెడన్ని రకాల ఓవెన్‌లు దొరుకుతున్నాయి.

అందులో బేసిక్‌టైప్ అయితే బేసిక్ మైక్రోవేవ్, గ్రిల్‌తో కూడిన ఓవెన్, గ్రిల్ అండ్ కన్వెన్షన్ వంటి మూడు రకాలు అందుబాటులో ఉన్నాయి. హీట్ పర్పస్‌కోసమే అయితే బేసిక్ ఓవెన్ బెటర్. బేకింగ్, గ్రిల్లింగ్ ఐటమ్స్‌ను ఎక్కువగా

వండుకునే ట్లయితే మైక్రోవేవ్ విత్ గ్రిల్ కొనడం మంచిది. ఓవెన్‌ను ఆపరేట్ చేయడానికి వాడే ప్రోగ్రామింగ్, కంట్రోలింగ్ ప్యానల్స్‌లో ఎవరికి ఏది సౌఖ్యమో దాన్నే ఎంచుకోవాలి. మెకానికల్ కంట్రోల్స్ అయితే సాధారణ గృహిణులు వాడేందుకు అనువుగా ఉంటాయి. ఎక్కువగా వాడినా, రఫ్‌గా ఆపరేట్ చేసినా ఏ ఇబ్బందీ ఉండదు. మెకానికల్ కంట్రోల్స్ కలిగిన ఓవెన్ కంటే పెథర్ టచ్ కంట్రోల్స్ ఉన్నవైతే మరింత సున్నితం. పనితీరులోను కచ్చితత్వం దీని సొంతం. సింగిల్ టచ్ రోటరీ ప్యానల్ కూడా మెకానికల్ కంట్రోల్స్‌ను పోలి ఉంటుంది. కాకపోతే వాడుతున్నప్పుడు ఇది కాస్త సున్నితంగా అనిపిస్తుంది.

ఎలక్ట్రానిక్ ప్యానల్ ఉన్న ఓవెన్‌లో విద్యుత్ స్థాయిలను కూడా చూపిస్తుంటుంది. అంధులు, కంటిచూపు సమస్య ఉన్న వాళ్లకు టాక్‌టైల్ కంట్రోల్ ఓవెన్‌లు ఎంతో సహాయపడతాయి. ఓవెన్‌లు వాడుతున్నప్పుడు పిల్లలతో చాలా జాగ్రత్తగా ఉండాలి. అందుకని అలాంటి ఇళ్లలో చైల్డ్ సేఫ్టీ లాక్, ఎలక్ట్రానిక్ లాక్ ఉన్న వాటిని కొనడం బెస్ట్. ఒక చిన్న కోడ్ ద్వారా లాక్ చేయొచ్చు.

# ముద్దుముద్దు మాటల కోసం...

సుస్మిత ఉద్యోగిని. తన పాప మంజుకు రెండేళ్లు నిండాయి. చాలా చలాకీగా ఉంటుంది. కానీ మాటలు రావడం ఆలస్యమయింది. దీంతో సుస్మితలో కంగారు మొదలయింది. ఆస్పత్రుల చుట్టూ తిరగడం మొదలుపెట్టింది. వైద్యులు ఒక్కటే చెప్పారు... పాపతో ఎక్కువ సమయం గడుపుతూ.. ఎక్కువగా మాట్లాడుతూ ఉండాలని... తల్లిదండ్రులిద్దరూ ఉద్యోగ బాధ్యతల్లో ఉండటంతో మంజుకు మాటలు రావడం ఆలస్యమయిందని...సహజంగా పిల్లలు ఒక సంవత్సరం కాగానే ఏదో ఒకటి మాట్లాడటానికి ప్రయత్నిస్తుంటారు. అయితే కొంత మంది రెండేళ్లు నిండినా కానీ మాట్లాడలేరు. దీంతో మాటలు రావట్లేదని చాలా మంది కంగారు పడిపోతుంటారు . పిల్లలు నెలలు నిండే కొద్దీ అమ్మ, తాతా, అత్త అంటూ ఎప్పుడు పిలుస్తారో అని ఆత్రుతగా ఎదురుచూస్తుంటారు. అయితే పిల్లలు పుట్టినప్పుటి నుండి పెరిగే క్రమంలో పాకడం, నడవడం లాంటివి వయస్సును బట్టి ఎలా నేర్చుకుంటారో మాట్లాడడం కూడా అలాగే వయస్సు బట్టి అలవడాలి. మొదటి రెండు సంవత్సరాల్లోనే పిల్లలకు మాటలొస్తాయి. కానీ కొందరు పిల్లల్లో ఈ ప్రక్రియ కాస్త నెమ్మదిగా జరుగుతుంది. దీంతో తల్లిదండ్రులు గాబరా పడిపోకుండా వారిని నిత్యం మాట్లాడేందుకు ప్రోత్సహిస్తూ ఉండాలి.ఎప్పుడూ ఏదో ఒకటి మాట్లాడాలి: పిల్లలు పుట్టినప్పటి నుంచి వారితో ఎప్పుడూ ఏదో ఒకటి మాట్లాడుతూనే ఉండాలి. ఎందుకంటే చిన్న పిల్లలకు ఏ విషయాన్నైనా సులభంగా గ్రహించే శక్తి ఉంటుంది. కాబట్టి, వారితో ఎక్కువగా మాట్లాడడం, ఏ విషయమైనా వారితో చెప్పడం..లాంటివి చేయాలి.ఇదంతా వారికి త్వరగా మాటలు రావడానికి చేసే ఓ ప్రయత్నమే... ఆటవస్తువులతోనూ: పిల్లల్ని ఆడించడానికి తల్లులు ఎక్కువగా ఉపయోగించేవి ఆటవస్తువులు. ఈ క్రమంలో వివిధ ఆటవస్తువుల గురించి వివరిస్తూ పిల్లల్ని ఆడించడానికి ప్రయత్నించాలి. దీని వల్ల పిల్లలు ఆటవస్తువుల కంటే తల్లి చెప్పే దాని మీదే ఎక్కువ శ్రద్ధ పెడతారు. కాబట్టి ఇలా ఆడుకునే ప్రతి వస్తువు పేరు, దాని గురించి చెప్పడంలాంటివి చేస్తే వాళ్ళలో వినికిడి శక్తి పెరుగడంతో పాటు గ్రహణ శక్తి పెరిగి మాటలు త్వరగా వచ్చే అవకాశం ఉంటుంది. కథలు చెప్పాలి: చాలా మంది పిల్లలు కథలు వింటూ నిద్రపోవడానికే ఎక్కువ మొగ్గు చూపుతారు. దీని వల్ల పిల్లల్లో గ్రాహ్యశక్తితో పాటు ఆలోచనాశక్తి కూడా పెరుగుతుంది. ఇలా ప్రతి రోజూ చాలా మాటలు వినడం వల్ల ఇందులో నుంచి కొన్ని మాటలైనా వాళ్ల మనస్సుల్లో నాటుకుపోతాయి. దీంతో నెమ్మదిగా వాళ్ళు మాట్లాడడానికి ప్రయత్నించే అవకాశం ఉంటుంది. ఒక టీచర్‌గా: పిల్లలకు మాటలు రావాలంటే తల్లిదండ్రులే టీచర్లుగా మారాలి. ఉదాహరణకి మీరు



పిల్లల్ని ఆడిస్తూ టీవీ చూస్తున్నారనుకోండి. అందులో ఏవైనా జంతువుల్లాంటివి కనిపిస్తే వాటి పేర్లు చెప్పడం లాంటివి చేయాలి. అలాగే ఏదైనా బొమ్మల పుస్తకం, ఇంగ్లీష్ లేదా తెలుగు అక్షరమాల పుస్తకం చూపిస్తూ వాటి పేర్లు చెప్ప డం.. కూడా చేయవచ్చు. దీంతో పాటు మీ కుటుంబ సభ్యులంతా ఒక చోట చేరి 'ఈమె మీ అమ్మ, ఈయన మీ నాన్న, ఈమె మీ అత్త..' ఇలా బాంధవ్యాల గురించి చెప్పడంలాంటివి తరచూ చేస్తుంటే పిల్లలకు మీరు ఎదురు చూడకముందే మాటలొచ్చే అవకాశం ఉంటుంది. తప్పులు సరిదిద్దాలి: సాధారణంగా చిన్నపిల్లలు మనం చెప్పిన పదాలను తప్పుల్లేకుండా పలకరు. వాళ్ళు అప్పుడప్పుడే మాటలు నేర్చుకుంటుంటారు కాబట్టి, స్పష్టంగా పలకలేరు. అందువల్ల వాళ్లు పదాల్ని స్పష్టంగా పలకాలంటే తల్లిదండ్రులే వాళ్ళ తప్పుల్ని సరిదిద్దాలి. 'అలా కాదమ్మా...ఇలా పలకాలి' అని నెమ్మదిగా నేర్పించే ప్రయత్నం చేయాలి. దీంతో క్రమక్రమంగా వారిలో స్పష్టంగా మాట్లాడే ధోరణి అలవడుతుంది. వారికిష్టమైనవి: పిల్లలకు ఇష్టమైన పదార్థాలు, వాళ్లకిష్టమైన ఆటవస్తువులు మొదలైన వాటిని వాళ్లకు అందకుండా ఉంచడంలాంటివి చేయడం వల్ల వాటిని తినాలనే, అందుకోవాలనే ఆశతో వారు మాట్లాడడానికి ప్రయత్నించే అవకాశం ఉంటుంది. బయట తిప్పుతుండాలి: ఎప్పుడూ ఇంట్లోనే ఉంటే పిల్లలకు కూడా బోర్. కాబట్టి, వాతావరణాన్ని ఆస్వాదించడం కూడా పిల్లలకు అలవాటు చేయాలి.

# తొలకరిలో పులకించండి

చినుకు పడితే పుడమి పరిమళిస్తుంది..నీటి ముత్యాలతో రెమ్మలన్నీ మెరిసిపోతుంటాయి. కొమ్మను కదిపితే చాలు.. చిరుజల్లు కురిసి తనువంతా తడిసిపోతుంది. ఈ అనుభవం ఇంటి వాకిట్లో ఎదురైతేనే మనసు పులకించిపోతే.. మేఘాలను ముద్దాడే కొండ కొనల్లో తారసపడితే ఇంకెలా ఉంటుందో ఊహించుకోండి. అందుకే, రుతురాగాలు మొదలవుతున్న వేళ.. ఆనందపు శిఖరాలకు చేరుకోండి.. వానజల్లులో కేరింతలు కొడుతూ..వరుణ సందేశాన్ని అందుకోండి. వనంలో వాలిపోదాం వాల్పరాయ్, తమిళనాడు తమిళనాడులోని అన్నామలై కొండల్లో ఉన్న అందమైన ప్రాంతం వాల్పరాయ్. ఇది కోయంబత్తూరు జిల్లాలో అన్నామలై టైగర్ రిజర్వ్‌లో భాగమై ఉంది. సముద్ర మట్టానికి 3,500 అడుగుల ఎత్తులో ఉన్న వాల్పరాయ్‌కి ఏడాది పొడవునా పర్యాటకుల తాకిడి ఉంటుంది. దట్టమైన అడవి, ఎటు చూసినా కొండలు, కాఫీ, తేయాకు తోటలతో అలరించే ఈ ప్రాంతం.. తొలకరి వేళ మరింత అద్భుతంగా దర్శనమిస్తుంది. కూజంగల్ నది జోరు, చిన్న చిన్న జలపాతాల హెూరు ప్రకృతిగీతాన్ని వినిపిస్తాయి. ఏనుగులు, జింకలు, నెమళ్లు, రకరకాల పక్షులు జీవవైవిధ్యాన్ని కళ్లముందుంచుతాయి. చూడాల్సినవి: వాల్పరాయ్‌కి 60 కిలోమీటర్ల దూరంలో ప్రముఖ షూటింగ్ లొకేషన్ పొల్లాచి ఉంటుంది. ఇక్కడికి వెళ్లే దారి పంటపొలాలతో అద్భుతంగా ఉంటుంది. దారిలో మరపురాని మలుపులు ఎన్నో ఉంటాయి. ఈ మార్గంలోని అలియార్ డ్యామ్ సందర్శనీయ స్థలం. అన్నామలై పులుల సంరక్షణ కేంద్రం.. చూడాల్సిన ప్రదేశం.

పులులు, చిరుతలు, ఏనుగులతో పాటు మరెన్నో జంతువులను ఇక్కడ చూడొచ్చు. చేరుకునేదిలా: వాల్పరాయ్.. కోయంబత్తూరుకు 108 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం నుంచి కోయంబత్తూరు రైళ్లున్నాయి. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో పొల్లాచి మీదుగా వాల్పరాయ్ వెళ్లొచ్చు. జలపాతాల సిరి సిర్సీ, కర్ణాటక దేశంలో అత్యధిక వర్షపాతం నమోదయ్యే ప్రాంతాల్లో కర్ణాటకలోని సిర్సీ ఒకటి. పడమటి కనుమల్లో, సముద్ర మట్టానికి 2,500 అడుగుల ఎత్తులో ఉంటుందీ ప్రాంతం. ఉత్తర కన్నడ జిల్లాలో ఉన్న సిర్సీని 'జలపాతాల కేంద్రం'గా అభివర్ణిస్తారు. ఈ పట్టణానికి 40 కిలోమీటర్ల పరిధిలో పేరున్న జలపాతాలు పదికిపైగానే



ఉన్నాయి. చిన్నాచితకా జలపాతాలు కోకొల్లలు. నదులు, వాగులు, సెలయేళ్లు పర్యాటకులకు కావాల్సినంత వినోదాన్ని పంచుతాయి. హుబ్లీ నుంచి సిర్సీకి వెళ్లే దారి పచ్చదనంతో కనువిందు చేస్తుంది. దారిపొడవునా

జింకల గుంపులు, నెమళ్ల గెంతులు చూడొచ్చు. కారుమబ్బులు కమ్ముకొచ్చిన వేళ.. కొండల మీదుగా చల్లని గాలులు వీస్తుండగా.. సిర్సీ అందాలు రెట్టింపవుతాయి. రెండు రోజులు ఉండగలిగితే.. ఈ పర్యాటక కేంద్రం చుట్టుపక్కల విశేషాలన్నీ చూసి రావొచ్చు. చూడాల్సినవి

16వ శతాబ్దంలో నిర్మించిన మరికాంబ దేవాలయం చూడదగినది. ఇక్కడి అమ్మవారి విగ్రహం కలపతో చేసినది కావడం విశేషం. ఇక్కడికి సమీపంలో గణపతి గుడి ఉంటుంది. 381 అడుగుల ఎత్తు నుంచి జాలువారే ఊంచల్లీ జలపాతం అద్భుతంగా ఉంటుంది. ఏ కాలంలో అయినా కనువిందు చేస్తుంది. బ్రిటిష్ అధికారి లిషింగ్టన్ గుర్తించడంతో దీనిని ఆయన పేరుతో పిలుస్తారు.

సిర్సీ పరిసరాల్లో ఉన్న మరో అద్భుతం సహస్రలింగ క్షేత్రం. శాలమల

నది ప్రవాహంలో వెయ్యికిపైగా లింగాలు కనిపిస్తాయి. ప్రతి లింగానికి ముందు నందిని కూడా చూడొచ్చు. సిర్సీకి 55 కిలోమీటర్ల దూరంలో ఉన్న మనోహరమైన ప్రదేశం యాణ. విభూతి జలపాతాలు ఇక్కడ ప్రధాన ఆకర్షణ. పచ్చని వృక్షాల మధ్య ఆకాశాన్నంటుతున్నాయా అన్నట్టుండే రాతి పర్వతాలు.. విచిత్రాకృతుల్లో ఆశ్చర్యం కలిగిస్తాయి.చేరుకునేదిలా: సిర్సీ.. హుబ్లీ నుంచి 105 కి.మీ. దూరంలో ఉంటుంది. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్టణం నుంచి హుబ్లీ వరకు రైళ్లో వెళ్లాలి. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో సిర్సీ చేరుకోవచ్చు. మేఘ సందేశం మధ్యభారతంలోని వింధ్య, సాత్పురా,

మైకాల్ పర్వతాలు కలిసే చోటున్న అమర్‌కంటక్ వర్షాకాల విడిదిగా పేరొందింది. వనసీమలో ఉన్న ఈ ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రం తొలకరి రాకతో సుందరంగా మారిపోతుంది. మధ్యప్రదేశ్ అనూప్పుర్ జిల్లా కేంద్రానికి 85 కి.మీ. దూరంలో ఉంటుంది. తీర్థరాజంగా పేరున్న అమర్‌కంటక్ నర్మదా నదికి పుట్టినిల్లు. నర్మద ఉద్గమ స్థానంలో మందిరం ఉంది. పరిసరాల్లో ఆలయాలు ఎన్నో ఉన్నాయి. చుట్టూ ఉన్న వనంలో కపిలధార, దూద్‌ధార వంటి జలపాతాలను చూడొచ్చు.

చేరుకునేదిలా: హైదరాబాద్ నుంచి జబల్‌పూర్‌కు నాన్‌స్టాప్ విమాన సర్వీసులు ఉన్నాయి. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో అమర్‌కంటక్ (228 కి.మీ.) చేరుకోవచ్చు. లి హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం నుంచి బిలాస్‌పూర్‌కు రైళ్లున్నాయి. అక్కడి నుంచి పెండ్రారోడ్ (105 కి.మీ.) వరకు రైలులో వెళ్లాలి. పెండ్రారోడ్ నుంచి బస్సులు, ట్యాక్సీల్లో అమర్‌కంటక్ (32 కి.మీ.) చేరుకోవచ్చు. మూడు గిరుల మధ్య అమర్‌కంటక్, మధ్యప్రదేశ్ అమర్‌కంటక్ సందర్శనకు మధ్యప్రదేశ్ పర్యాటక శాఖ హైదరాబాద్ నుంచి మూడు రోజుల ప్యాకేజీ నిర్వహిస్తోంది. హైదరాబాద్ నుంచి జబల్‌పూర్ వరకు విమానంలో తీసుకెళ్తారు. అక్కడి నుంచి ఏసీ వాహనంలో యాత్ర కొనసాగుతుంది. ప్యాకేజీ ధర: రూ. 7,350 (ఒక్కరికి) మరిన్ని వివరాలకు 98660 69000 నెంబర్‌ను సంప్రదించండి. మనసు వేగం పెరగనీ వేగమాన్, కేరళకేరళను తాకే దాకా దోబూచులాడే రుతుపవనాలు.. మలయాళసీమను చేరగానే ఊపందుకుంటాయి.

వనాలతో నిండి ఉన్న కేరళ.. మేఘాలను ఆగమేఘాల మీద ముందుకు నడిపిస్తాయి. అలా రుతురాగాల వేగాన్ని పెంచే ప్రదేశాల్లో ఒకటి వేగమాన్. ఎర్నాకులం, ఇడుక్కి సరిహద్దుల్లో, పశ్చిమ కనుమల్లో ఉండే ఈ ప్రాంతం.. కేరళ సౌందర్యానికి పట్టుగొమ్మలా కనిపిస్తుంది. కొండల మధ్య, సముద్ర మట్టానికి 3,400 అడుగుల ఎత్తులో ఉంటుంది. కొండవాలులో కాఫీ, తేయాకు తోటలు విస్తారంగా ఉంటాయి. వాటి మధ్యలో వంకలు తిరిగిన దారి.. కొత్త ఉత్సాహాన్నిస్తుంది. మరోవైపు పైన్ చెట్ల బారులు, చిన్నచిన్న జలపాతాలు పలకరిస్తూ ఉంటాయి. అందుకే వేగమాన్ చేరుకోగానే మనసు వేగం పెరుగుతుంది. కొండలన్నీ చకచకా ఎక్కేయాలనిపిస్తుంటుంది. చూడాల్సినవి:

లి వేగమాన్ సమీపంలో మూడు పర్వతాలున్నాయి. వీటి పేర్లు తంగల్, మురుగన్, కురిసుమాల. ఈ మూడు గిరులపై మూడు మతాలకు చెందిన మందిరాలు దర్శనమిస్తాయి. తంగల్ పర్వతంపై ఓ దర్గా ఉంది. మురుగన్ కొండపై సుబ్రహ్మణ్యస్వామి ఆలయం ఉంటుంది. కురిసుమాల పర్వతంపై చర్చిని చూడొచ్చు. లి వేగమాన్‌లో బోలెడన్ని రిసార్టులు ఉన్నాయి. కొండల్లో క్యాంప్‌లు కూడా నిర్వహిస్తుంటారు. ఇక్కడికి సమీపంలో నాలుగైదు జలపాతాలు. సన్‌రైజ్, సన్‌సెట్ వ్యూ పాయింట్లు ఉన్నాయి. ట్యాక్సీల్లో వెళ్లొచ్చు. ట్రెక్కింగ్ పాయింట్లూ బోలెడున్నాయి. చేరుకునేదిలా: వేగమాన్.. కొట్టాయం నుంచి 66 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం నుంచి కొట్టాయం వరకు రైళ్లున్నాయి. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో వేగమాన్ చేరుకోవచ్చు.

# చక్కని ఆరోగ్యం

## బార్లీతో వేసవి నుంచి ఉపశమనం



వేసవి తాపం నుంచి సేదదీరి, శరీరాన్ని చల్లబరుచుకునేందుకు అనేకమంది రకరకాల శీతల పానీయాలు తాగుతున్నారు. అయితే వాటికన్నా సహజసిద్ధంగా తయారు చేసుకునే బార్లీ నీటి పానీయం చాలా వేగంగా వేసవి తాపం నుంచి ఉపశమనాన్ని అందిస్తుందని నిపుణులు సూచిస్తున్నారు.

ఒక పాత్రలో లీటర్ మంచినీటిని తీసుకుని, ఆ నీటిలో గుప్పెడు బార్లీ గింజలను వేయాలి. 20 నిమిషాలపాటు ఈ నీటిని బాగా మరిగించాలి. దీంతో బార్లీ గింజలు మెత్తగా మారి, వాటిలోని పోషకాలన్నీ నీటిలోకి చేరతాయి. తర్వాత ఆ నీటిని చల్లార్చి వడపోసి, అందులో కొద్దిగా నిమ్మరసం లేదా తేనె కలుపుకోవాలి. ఈ నీటిని నిత్యం ఉదయాన్నే పరగడుపున తాగాలి. లేదా మధ్యాహ్నం ఎండకు బయటకు వెళ్లివచ్చిన వారు కూడా తాగవచ్చు. ఫ్రిజ్‌లో ఉంచి తాగితే శరీరానికి చల్లదనం కలుగుతుంది. అలాగే ఈ బార్లీ నీటిని తాగడం వల్ల ఇంకా అనేక లాభాలున్నాయి. బార్లీ నీటిని తాగితే శరీరంలోని వ్యర్థ, విష పదార్థాలన్నీ మూత్రం ద్వారా బయటకు వెళ్లిపోతాయి. మూత్రాశయం శుభ్రమవుతుంది. కిడ్నీలో రాళ్లు కరుగుతాయి. ముఖ్యంగా వేసవిలో మూత్ర సమస్యలతో బాధపడేవారికి బార్లీ నీళ్లు చక్కని ఔషధం. బార్లీ నీటిని తాగడం వల్ల శరీరంలో ఉన్న వేడి బయటకు పోయి, శరీరం చల్లబడుతుంది.

జీర్ణ సమస్యలైన గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం ఉండవు. కీళ్లు, మోకాళ్ల నొప్పులు తగ్గుతాయి. విరేచనాల సమస్యతో ఉన్నవారు బార్లీ నీటిని తాగితే మంచిది. బార్లీ నీటిని తాగడం వల్ల శరీరంలో ఉన్న చెడు కొలెస్ట్రాల్ కరుగుతుంది. రక్తం సరఫరా మెరుగుపడుతుంది. వడదెబ్బ తగలకుండా ఉండాలన్నా, ఎండలో తిరిగి వచ్చిన వారు అనారోగ్యం బారిన పడకుండా ఉండాలన్నా.. బార్లీ నీటిని తాగడం చాలా అవసరం.

## పరగడుపున ఒకటి తింటే ఏమి జరుగుతుందో తెలుసా....

అద్భుతాలు జరుగుతాయి అరటిపండు అంటే వయస్సుతో సంబంధం లేకుండా అందరు ఇష్టపడతారు. అరటిపండులో చా?రకాలు ఉన్నాయి. చెక్కరకేళి,దేశవాళీ,బొంత,కర్పూర,పచ్చ అరటిపండ్లు, పసుప?పచ్చవి, కేరళ అరటిపండ్లు, కొండ అరటిపండ్లు, అమృతపాణి ఇలా అనేక రకాల?ఉన్నాయి... పరగడుపున ఒకటి తింటే ఏమి జరుగుతుందో తెలుసా....అద్భుతాలు జరుగుతాయి. వీటిలో ఏ అరటిపండు తిన్నా అనేక ప్రయోజనాలు కలుగుతాయి. మన?తీసుకున్న ఆహారం సరిగ్గా జీర్ణం కావాలన్నా, మన శరీరంలో రక్తం సరిగ్గ?ఉండాలన్నా, మలబద్ధకం సమస్య లేకుండా ఉండాలన్నా అరటిపండు తినాలని చెప్పుత?ఉంటారు. అరటి పండులో ఉన్న ఔషధ గుణాల గురించి చాలా మందికి తెలియదుమాములుగా అన్ని పండ్ల వలెనె తెచ్చుకొని తింటూ ఉంటారు.

ఇప్పుడు అరటిపండ?మన శరీరానికి చేసే మేలును తెలుసుకుంటే ఆశ్చర్యపోతారు. అరటిపండులో పొటాషియం సమృద్ధిగా ఉండుట వలన ప్రతి రోజు మూడు అరటిపండ్లన?తింటే గుండె జబ్బులకు బై బై చెప్పేయవచ్చు. ఉదయం బ్రేక్ ఫాస్ట్ ల?ఒకటి,మధ్యాహ్నం భోజనంలో ఒక అరటి పండు, రాత్రి డిన్నర్ సమయంలో ఒక అరట?పండు క్రమం తప్పకుండా తింటూ ఉంటె చాలా మేలు చేస్తాయి. ఈ విధంగ?అరటిపండ్లను తినటం వలన రక్తపోటు నియంత్రణలో ఉండి గుండె జబ్బులు వచ్చ?అవకాశాలు తగ్గుతాయి. కాబట్టి ప్రతి రోజు మూడు అరటిపండ్లను తిని గుండ?జబ్బులను తరిమికొట్టండి... అరటిపండులో పీచు పదార్థాలు అధికంగా ఉంటాయి. ఇవి గుండెజబ్బుల్న?నివారించడమే కాకుండా ఎముకల ఆరోగ్యాన్నీ కాపాడతాయి.పొట్టలో ఆమ్లాలు ఎక్కువైతే ఓ అరటిపండు తినండని సూచిస్తున్నారు నిపుణులుఇవి ప్రకృతిసిద్ధ యాంటాసిడ్‌గా పనిచేస్తాయి...

వీటిలో ఉండే యాంటాసిడ్?ప్రభావం పొట్టలో పుండ్లను తగ్గిస్తుంది. జీర్ణసంబంధమైన సమస్యలకూ అరటిపండు మంచి ఔషధంలా పనిచేస్తుందిజబ్బుపడినవాళ్లు దీన్ని తింటే తొందరగా కోలుకుంటారు. అరటిపండులోని పొటాషియం శరీర కండరాల్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. డైటింగ?చేస్తున్నవాళ్లు ఒకపూట భోజనం లేదా టిఫిన్ మానేసి అరటిపండు, వెన్న తీసి?పాలు తీసుకుంటే శరీరానికి కావలసిన పోషకాలన్నీ అందుతాయి... ఇన్ని ప్రయోజనాలు ఉన్న అరటిపండును తిని ఎన్నో ఆరోగ్య సమస్యల నుండి బయట పడండి.

## ఉల్లిపాయ తొక్కలను పాడేస్తున్నారా....



మనం ప్రతి రోజు ఉల్లిపాయలను వాడుతూ ఉంటాం. కూరల్లో ఉల్లిపాయ లేనిద?గడవదు. అలాగే కొంత మంది పచ్చి ఉల్లిపాయను పచ్చడిలో నలుచుకొని తింట?ఉంటారు... ఉల్లిపాయ తొక్కలను పాడేస్తున్నారా....దానితో ఎన్ని లాభాలు ఉన్నాయో తెలుసా? మరి కొంత మంది మజ్జిగలో వేసుకొని త్రాగుతూ ఉంటారు. అయితే మన?ఉల్లిపాయ తొక్కలను పాడేస్తూ ఉంటాం. కానీ వాటిలో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాల?దాగి ఉన్నాయి. వాటి గురించి తెలిస్తే చాలా ఆశ్చర్యపోతారు. వాటి గురించ?వివరంగా తెలుసుకుందాం. ఉల్లి తొక్కలను రాత్రంతా నీటిలో నానబెట్టి మరుసటి రోజు ఆ నీటితో నొప్పుల?ఉన్న చోట రాస్తే నొప్పులు తొందరగా తగ్గుతాయి. ఈ నీటిని చర్మానిక?రాసుకొని అరగంట అయ్యాక స్నానము చేస్తే చర్మ సమస్యలు తగ్గిపోతాయి. ఒక గిన్నెలో నీటిని తీసుకోని ఆ నీటిలో ఉల్లిపాయ తొక్కలను వేస?కిటికీలు,గుమ్మాల వద్ద పెడితే దోమలు ఇంటిలోకి రావు. ఉల్లి ఘాటుకు దోమల?పారిపోతాయి... ఉల్లిపాయ తొక్కలను మెత్తని పేస్ట్ గా చేసి తలకు పట్టించి పావుగంట తర్వా?తేలికపాటి షాంపూతో తలస్నానం చేస్తే తలలో చుండ్రు తగ్గటమే కాకుండా జుట్ట?రాలే సమస్య కూడా తగ్గుతుంది. ఉల్లిపాయ తొక్కలతో సూప్ చేసుకొని త్రాగితే శరీరంలో చెడు కొలస్ట్రాల?తొలగిపోతుంది. దాంతో గుండె జబ్బులు రాకుండా చేయటమే కాకుండా అధిక బరువ?తగ్గే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ సూప్ యాంటీ బయోటిక్, యాంటీ ఫంగల?ఏజెంట్‌గా పనిచేయటం వలన ఇన్ ఫెక్షన్స్ రావు.

## నిద్ర తగ్గుతోందా..? అయితే ఈ సమస్యలు వస్తాయి.. చూసుకోండి..!



నిద్ర అనేది మనకు అత్యంత ఆవశ్యకమని అందరికీ తెలిసిందే. ప్రతి ఒక్కరు నిత్యం కనీసం 6 నుంచి 8 గంటల పాటు నిద్రపోవాలి. అదే పిల్లలు, వృద్ధులు అయితే 8 నుంచి 10 గంటల పాటు నిద్రపోవాల్సి ఉంటుంది. కానీ ప్రస్తుతం ఉన్న ఉరుకుల పరుగుల బిజీ జీవితంలో చాలా మంది నిద్ర సరిగ్గా పోవడం లేదు. దీంతో అనారోగ్య సమస్యలను కొని తెచ్చుకుంటున్నారు. అయితే నిద్ర తక్కువగా పోతే ఎలాంటి పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం.

రోజూ నిద్ర తక్కువగా పోతే పనిచేసే ఉద్యోగుల్లో చురుకుదనం పోతుందట. అలాగే యాక్టివ్‌గా పనిచేయలేరట. దీంతోపాటు డ్రైవింగ్ చేసేటప్పుడు నిద్ర వచ్చి యాక్సిడెంట్లు అయ్యేందుకు కూడా అవకాశం ఎక్కువగా ఉంటుందట. నిద్ర తక్కువగా పోవడం వల్ల ఏకాగ్రత కోల్పోతామని వైద్యులు చెబుతున్నారు. అలాగే పని చేయాలన్నా విసుగు చెందుతామట. రోజూ తగినన్ని గంటల పాటు నిద్రించకపోతే గుండె జబ్బులు వచ్చేందుకు అవకాశం ఎక్కువగా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు.

నిద్ర తగ్గితే అధికంగా బరువు పెరగడంతోపాటు డయాబెటిస్ కూడా వస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. నిద్ర తగ్గితే శృంగారంలో సరిగ్గా పాల్గొనలేరని, డిప్రెషన్ బారిన పడతారని, జ్ఞాపకశక్తి తగ్గుతుందని, వృద్ధాప్య ఛాయలు త్వరగా వస్తాయని కూడా వైద్యులు హెచ్చరిస్తున్నారు. కనుక ఎవరైనా సరే.. నిత్యం తగినన్ని గంటల పాటు నిద్రించాలని వైద్యులు సూచిస్తున్నారు.

## ఉలవలతో ఆరోగ్యం..



ఉలవలు నవధాన్యాలలో ఒకటి. ఎక్కువ పోషకాలుండటం వల్ల ఆరోగ్యాన్ని ఇస్తాయి. అందుకే బయట ఉలవచారు కొనాలంటే కాస్త ఖరీదే. అదే ఇంట్లో తయారుచేసుకుంటే మరింత మంచిది. పెరిగే పిల్లలకు మంచి టానిక్‌లా ఉపయోగపడుతుంది. అంతేకాక ఉలవలు ఆకలిని పెంచుతాయి. ఐరన్ వంటి ఖనిజ సంబంధ పదార్థాలున్న ఉలవలతో చాలా లాభాలున్నాయి. పొట్టు తొలగించటం, మొలకెత్తించటం, ఉడికించటం, వేయించడం ద్వారా ఉలవల్లోని పోషకతత్వాలు గణనీయంగా పెరుగుతాయి. కఫాన్ని పల్చగా మార్చి, వెలుపలకు తెస్తాయి. కళ్లల్లో నీరు కారటం, పుసులు కట్టడం వంటి సమస్యల్లో వాడవచ్చు. మూత్రాశయంలో తయారయ్యే రాళ్లను కరిగించి, వెలుపలకు రావడానికి ఉలవలు సహకరిస్తాయి. తరచూ ఎక్కిళ్లు వస్తుంటే ఉలవలు తగ్గిస్తాయి. ఉలవలను ఆహార రూపంలో తీసుకుంటే స్థూలకాయం తగ్గుతుంది. ఉలవలు వేడి కలుగజేస్తాయి గనుక ఇవి తీసుకునే సమయంలో శరీరంలో మంటగా అనిపిస్తుంటే మజ్జిగ తాగితే సరిపోతుంది. ఇక ముఖ చర్మం కాంతి లేకుండా తయారైతే ఉలవలతో ఫేస్ ప్యాక్‌గా వేస్తే చర్మం కాంతివంతంగా మారుతుంది. దీనిని నలుగు పిండిలా స్నానానికి సబ్బు బదులు వాడుకోవచ్చు. అంతేకాదు ఉలవలతో సూప్ తయారుచేసుకొని తీసుకుంటే వాపులతో కూడిన కీళ్లనొప్పిలో హితకరంగా ఉంటుంది.


## పచ్చిమిరపకాయలు రోజు తినాలి....



ఎందుకో తెలుసా? సాధారణంగా మనం ప్రతి రోజు వంటల్లో పచ్చిమిర్చిని వాడుతూనే ఉంటాం. చాల?మంది కూరల్లో ఎర్ర కారానికి బదులుగా పచ్చిమిర్చిని ఎక్కువగా వాడుత?ఉంటారు. కూరల్లో పచ్చిమిర్చిని వాడటం వలన వంటకు మంచి రుచి వస్తుందిఅయితే పచ్చిమిర్చి తినటం వలన ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి... పచ్చిమిరపకాయలు రోజు తినాలి....ఎందుకో తెలుసా? ఇప్పుడ?ఆ ఆరోగ్య ప్రయోజనాల గురించి వివరంగా తెలుసుకుందాం. పచ్చిమిర్చిలో విటమిన్ సి,విటమిన్ బి6, విటమిన్ ఎ, ఐరన్, కాపర్పొటాషియం, నియాసిన్, ఫైబర్, ఫోలేట్ వంటి పోషకాలు ఉంటాయి.


పచ్చిమిర్చిల?ఉండే విటమిన్ సి శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచటంలో సహాయపడుతుంది. పచ్చిమిర్చిని గింజలతో కలిపి తినటం వలన జీర్ణశక్తి మెరుగుపడ?అజీర్ణం,గ్యాస్,మలబద్ధకం వంటి సమస్యలు తొలగిపోతాయి. చాలా మంద?పచ్చిమిర్చిని ఉపయోగించినప్పుడు గింజలను తీసేస్తూ ఉంటారు. అలాంటి వార?గింజలు తీయకుండా తినటం అలవాటు చేసుకోవాలి... పచ్చిమిర్చి గింజల్లో ఫైటోస్టెరాల్ అనే పదార్థం సమృద్ధిగా ఉండుట వలన రక్?నాళాల్లో పేరుకుపోయిన కొవ్వును కరిగించటమే కాకుండా పేగుల నుంచ?కొలెస్ట్రాల్ రక్తంలోకి చేరకుండా చూస్తుంది. పచ్చిమిర్చిలో క్యాప్సెయిసిన్ సమృద్ధిగా ఉండుట వలన మెటబాలిజం రేటున?పెంచుతుంది. దాంతో క్యాలరీలు త్వరగా కరగటం వలన బరువు తగ్గే అవకాశాల?ఎక్కువగా ఉన్నాయి. పచ్చి మిరపకాయల్లో యాంటీ బాక్టీరియల్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఇవి చర్?సమస్యలను తొలగిస్తుంది.

## డయాబెటిస్ ఉందా..? క్యాప్సికం తినండి..!



డయాబెటిస్ ఉన్నవారు తమ జీవనవిధానంలో అనేక మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది. నిత్యం వ్యాయామం చేయడంతోపాటు ఆహారం విషయంలోనూ తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా కార్బొహైడ్రేట్లను తీసుకోవడం తగ్గించాలి. వాటి స్థానంలో తాజా పండ్లు, కూరగాయలను తినడం వల్ల డయాబెటిస్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. అలాగే క్యాప్సికంను కూడా వారు రోజూ ఆహారంలో తీసుకుంటే దాంతో షుగర్ పూర్తిగా నియంత్రణలో ఉంటుంది. క్యాప్సికంలో ఆల్ఫా గ్లూకోజైడేజ్, లైపేజ్ అనే రెండు ఎంజైమ్‌లు ఉంటాయి. ఇవి కార్బొహైడ్రేట్లు గ్లూకోజ్‌గా మారే ప్రక్రియను నెమ్మదింపజేస్తాయి. దీంతో కార్బొహైడ్రేట్లను తిన్న వెంటనే రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు పెరగకుండా ఉంటాయి. అలాగే క్యాప్సికంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఒత్తిడిని తగ్గిస్తాయి. మానసిక ప్రశాంతతను కలిగిస్తాయి. డయాబెటిస్ ఉన్నవారికి సహజంగానే ఒత్తిడి స్థాయిలు అధికంగా ఉంటాయి. కనుక ఒత్తిడి తగ్గాలంటే.. క్యాప్సికంను తినాలి. అలాగే క్యాప్సికం తినడం వల్ల శరీరంలో ఉన్న కొవ్వు త్వరగా కరుగుతుంది. దీంతో డయాబెటిస్ అదుపులో ఉంటుంది..!

## తిండితోనే బరువుకు కళ్లెం!



వజ్రాన్ని వజ్రంతోనే కోయాలి. ముల్లును ముల్లుతోనే తీయాలి. బరువును తిండితోనే కట్టడి చేయాలి! విచిత్రంగా అనిపించినా ఇది ముమ్మాటికీ నిజం. ఎందుకంటే నెమ్మదిగా భోజనం చేసేవారికి ఊబకాయం వచ్చే అవకాశం తగ్గుతున్నట్టు జపాన్ పరిశోధకుల అధ్యయనంలో తేలింది మరి. సాధారణంగా మనం భోజనం చేస్తున్నప్పుడు 'కడుపు నిండింది. ఆకలి తీరింది. ఇక తినటం చాలించాలి'

అనే సంకేతాలు మెదడుకు చేరటానికి సుమారు 20 నిమిషాలు పడుతుంది. అదే వేగంగా భోజనం చేశామనుకోండి. కడుపు నిండిందనే సంకేతాలు మెదడుకు అందే లోపే అవసరమైన దానికన్నా ఎక్కువ తినేసి ఉంటామన్నమాట. కాబట్టి నెమ్మదిగా.. కనీసం 30 నిమిషాల సేపు భోజనం చేయటం మంచిదని పరిశోధకులు సూచిస్తున్నారు. ఒక్కో ముద్దను 15–30 సార్లు బాగా నమిలి తినటం ద్వారా నెమ్మదిగా భోజనం చేసినట్టు అవుతుంది. అంతేకాదు, పోషకాలు కూడా బాగా ఒంట పడతాయి.

## ఊరగాయ మాంసం

కావల్సినవి:మటన్ (ఎముకల్లేనిది) – 800 గ్రా, నూనె – ముప్పావుకప్పు, టొమాటోలు – ఐదు (పేస్టులా చేసుకోవాలి), అల్లంవెల్లుల్లి పేస్టు – మూడు చెంచాలు, వెల్లుల్లి రెబ్బలు – పదిహేను, పచ్చిమిర్చి ముక్కలు – రెండు చెంచాలు, దాల్చినచెక్క – ఒకటి, లవంగాలు యాలకులు – ఐదారు చొప్పున, కారం – రెండు చెంచాలు, ధనియాల పొడి – రెండు చెంచాలు, పసుపు – చెంచా, కరివేపాకు రెబ్బలు – మూడు, మెంతికూర కట్ట – సగం (వేయించి పొడి చేసుకోవాలి), ఆవ ఆకులు – ఐదు (వేయించి పొడి చేసుకోవాలి), జీలకర్ర – రెండు చెంచాలు (వేయించి పొడి చేసుకోవాలి), ఉప్పు–తగినంత.

తయారీ:బాణలిలో చెంచా నూనె వేడిచేసి దాల్చినచెక్కా, యాలకులూ, లవంగాలూ వేయించుకోవాలి. నిమిషం తరవాత అందులో పచ్చిమిర్చి ముక్కలూ, టొమాటో గుజ్జూ, కొద్దిగా ఉప్పూ వేసి మంట తగ్గించాలి. టొమాటో గుజ్జులోని పచ్చివాసన పోయాక అల్లంవెల్లుల్లి పేస్టూ, పసుపూ, కారం, మరికొంచెం ఉప్పూ, ధనియాలపొడీ, వేయించిన మెంతికూర పొడీ, ఆవ ఆకులపొడీ, జీలకర్రపొడీ వేసుకుని బాగా కలిపి దింపేయాలి. నిమిషం తరవాత ఈ మిశ్రమంలో మటన్‌ముక్కలు వేసి వాటికి అవన్నీ పట్టేలా బాగా కలపాలి. ఇప్పుడు ఈ ముక్కల్ని బాణలిలో తీసుకుని రెండు చెంచాలు తప్ప మిగిలిన నూనె వేసి పొయ్యిమీద పెట్టాలి. అరగంటకు మటన్ ముక్కలు మెత్తగా అవుతాయి. అప్పుడు దింపేయాలి. మిగిలిన రెండు చెంచాల నూనెను వేడిచేసి వెల్లుల్లిరెబ్బలూ, కరివేపాకూ వేయించి మటన్ ముక్కలపై వేసేయాలి. అంతే ఊరగాయ మాంసం సిద్ధం.

# సినిమా



## కెన్యా అడవుల్లో విధ్వంసం సృష్టించబోతున్న మహేష్ బాబు.. లభించిన అనుమతులు

సూపర్ స్టార్ మహేష్ బాబు, స్టార్ డైరెక్టర్ రాజమౌళి కాంబినేషన్‌లో క్రేజీ ప్రాజెక్ట్ రూపొందుతున్న విషయం తెలిసిందే. ఈ చిత్రం కోసం మహేష్ బాబు అభిమానులే కాదు సినీ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.ఎస్ఎస్ఎంబీ 29 ప్రారంభమైన నాటి నుంచి ఈ సినిమా కథేంటి? నటీనటులు ఎవరు ? టెక్నీషియన్స్ ఎవరు ? బడ్జెట్ ఎంత, షూటింగ్ లొకేషన్స్ ఏంటి అంటూ మహేశ్ అభిమానులు తెగ చర్చించుకుంటున్నారు. అయితే ఇప్పటికే రెండు షెడ్యూల్స్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం త్వరలో మూడో షెడ్యూల్ జరుపుకోనుంది. జూలై రెండో వారం నుంచి ఈ షెడ్యూల్ కెన్యాలో ప్రారంభంకానున్నట్లు సమాచారం. కెన్యా షెడ్యూల్‌లో రాజమౌళి భారీ యాక్షన్ ఎపిసోడ్స్, ఛేజ్ సీక్వెన్స్‌లు చిత్రీకరించనున్నట్టు టాక్ నడుస్తుంది. కెన్యాలోని అటవీ ప్రాంతంలో నెలరోజుల పాటు ఈ షెడ్యూల్ జరగనుందట.. ఈ షెడ్యూల్ కోసం రాజమౌళి, మహేష్ బాబు, ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ ఇతర చిత్ర యూనిట్ మొత్తం కెన్యాకు త్వరలో పయనం కానున్నారు. ఇప్పటికే కెన్యాలో చిత్ర షూటింగ్‌కి అనుమతి లభించినట్టు చెబుతున్నారు. కెన్యా లోని ప్రఖ్యాత అంబోసెలి నేషనల్ పార్క్ లో కూడా రాజమౌళి కొన్ని కీలక సన్నివేశాలని తెరకెక్కించనున్నారని అంటున్నారు. ఇండియన్ సినిమాకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడమే లక్ష్యంగా రాజమౌళి ఈ ప్రాజెక్ట్‌ను భారీ ఎత్తున తెరకెక్కిస్తున్నారు. ఇక ఈ చిత్రంలో మహేష్ బాబు లుక్ సరికొత్తగా కనిపించనున్నట్టు తెలుస్తుంది. ఎస్ఎస్ఎంబీ 29 ఫోటోలు, సీన్స్, క్లిప్స్ ఎక్కడా లీక్ కాకుండా రాజమౌళి పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు రాజమౌళి. ఈ చిత్రానికి కీరవాణి సంగీతం, విజయేంద్ర ప్రసాద్ కథ అందిస్తున్నారు. 1000 కోట్ల బడ్జెట్ లో కెఎల్ నారాయణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 2027లో మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని భావిస్తున్నారు రాజమౌళి.





## ఆకట్టుకుంటున్న 'కన్నప్ప' ట్రైలర్.. మీరు చూశారా?

మంచు విష్ణు హీరోగా నటిస్తూ, భారీ బడ్జెట్‌తో తీసిన సినిమా 'కన్నప్ప'. ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్ లాల్ లాంటి స్టార్ హీరోలు ఇందులో అతిథి పాత్రలు చేశారు. మోహన్ బాబు, కాజల్ తదితరులు ఇతర పాత్రలు పోషించారు. జూన్ 27న థియేటర్లలోకి రాబోతున్న ఈ చిత్ర ఈవెంట్ తాజాగా కొచ్చిలో నిర్వహించారు. అక్కడే మోహన్ లాల్ చేతుల మీదుగా ఇప్పుడు ట్రైలర్‌ని రిలీజ్ చేశారు. ట్రైలర్ చూస్తుంటే విజువల్స్, బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ ఆకట్టుకున్నాయి. ప్రభాస్ స్క్రీన్ ప్రెజెన్స్ కూడా అభిమానులకు నచ్చేలా ఉంది. గతంలో వచ్చిన కంటెంట్‌పై వచ్చింది. ట్రైలర్‌ని మాత్రం ట్రోలింగ్‌కి స్కోప్ లేకుండా బాగానే కట్ చేశారు. అలానే స్టోరీ ఏంటనేది కూడా చూచాయిగా చెప్పేశారు కూడా. సినిమా ఎలా ఉండబోతుందనేది కూడా ట్రైలర్‌తో శాంపిల్ చూపించేశారు. ఓ గూడెంలో నివసించే తిన్నడు (మంచు విష్ణు).. చిన్నప్పటి నుంచి దేవుడిని పెద్దగా నమ్మడు. పెద్దయిన తర్వాత కొన్ని సంఘటనల వల్ల గూడెం నుంచి ఇతడిని వెలివేస్తారు. అదే టైంలో నెమలి (ప్రీతి ముకుందన్?)తో ప్రేమలో పడతాడు. తర్వాత శివుడు(అక్షయ్ కుమార్), రుద్ర(ప్రభాస్)ని భూమ్మీదకు పంపిస్తాడు. రుద్ర వల్ల తిన్నడు.. అతిపెద్ద శివభక్తుడు ఎలా అయ్యాడు? ఈ మొత్తం కథలో వాయు లింగం సంగతేంటి అనేదే స్టోరీలా అనిపిస్తుంది.

## మళ్లీ వాయిదా పడిన 'కుబేర' ట్రైలర్

%ఖబఎవతీఖ ుతీఖఅశ్రీవతీ% ఎ టాలీవుడ్ దర్శకుడు శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం కుబేరా. ధనుష్, నాగార్జున, రష్మిక మందాన్న ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా ట్రైలర్‌ను మొదటగా జూన్ 13న విడుదల చేస్తామని చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. అహ్మదాబాద్ విమాన ప్రమాదం జరగడంతో ట్రైలర్ విడుదల వాయిదా వేసి జూన్ 14న విడుదల చేస్తామని ప్రకటించింది. అయితే తాజాగా జూన్ 14న కూడా ట్రైలర్ విడుదలను వాయిదా వేసినట్లు తెలిపింది. ఈ సినిమా ట్రైలర్‌ను జూన్ 15న జరుగబోతున్న కుబేర గ్రాండ్ ప్రీ-రిలీజ్ ఈవెంట్లో విడుదల చేయబోతున్నట్లు తాజాగా ప్రకటించింది.



# విమాన ప్రమాదంలో.. ఏమాత్రం చెక్కు చెదరని 'భగవద్గీత'

అహ్మదాబాద్‌లో జూన్ 12న జరిగిన ఎయిరిండియా విమాన దుర్ఘటన.. ఎంతో మంది కుటుంబాల్లో తీరని విషాదాలు నింపింది. ప్రమాద సమయంలో 230 ప్రయాణికులతో పాటు ఇద్దరు పైలెట్లు, 10 మంది సిబ్బంది ఉండగా.. ఒకే ఒక్క ప్రయాణికుడు సజీవంగా బయటపడి మృత్యుంజయుడయ్యాడు. విమాన ప్రయాణికులు సజీవ దహనమైపోవటంతో పాటు విమానం కూలిన భవనంలోని వాళ్ల ప్రాణాలు కోల్పోవటం.. దేశం మొత్తాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. అయితే.. ఈ దుర్ఘటనలో కన్నీటి కథలు.. ఎన్నో భావోద్వేగ గాథలు వెలుగుచూస్తూ గుండెల్ని మెలిపెడుతున్నాయి. ఇలాంటి సమయంలోనే.. నెట్టింట ఓ వీడియో తెగ వైరల్ అయ్యింది. విమాన ప్రమాదం జరిగిన స్థలంలో భగవద్గీత దొరికిందని.. విమానం మొత్తం కాలిబూడిదైనా ఆ పుస్తకం మాత్రం చెక్కుచెదరకుండా అలాగే ఉంది అంటూ సోషల్ మీడియాలో వీడియోలు వైరల్ అయ్యాయి . అయితే.. ఇంత పెద్ద బ్లాస్ట్ జరిగి మనుషులంతా కాలి సజీవ దహనమైతే.. భగవద్గీత మాత్రం కాలిపోకుండా ఎలా ఉంది అనే కుతూహలం ఒకవైపు వ్యక్తమవుతుంటే.. మరోవైపు, అసలు ఆ భగవద్గీత ఎవరిదీ..? ఫ్లైట్‌లో ఎందుకుంది..? అని ప్రశ్నలు మొదలయ్యాయి. సాగర్ అమీన్ అనే వలంటీర్ విమాన ప్రమాదం గురైన స్థలంలో శిథిలాల తొలగింపు జరుగుతుండగా ఆ భగవద్గీతను కనిపెట్టారు. ఈలోపు.. ఆ గ్రంథం ఎవరనేదానిపై రకరకాల కథనాలు తెర మీదకు వస్తున్నాయి. ఆ భగవద్గీత జయశ్రీ పటేల్(27)కు చెందిందన్నది ఓ ప్రముఖ ఆంగ్ల వెబ్ సైట్ కథన సారాంశం.





అందులోని వివరాల ప్రకారం.. గుజరాత్ ఆరావళి జిల్లా కంభిసర్‌కు చెందిన జయశ్రీ పటేల్ శ్రీకృష్ణుడి పరమ భక్తురాలు. ఎప్పుడూ ఆమె తన వెంట కృష్ణుడి చిన్న విగ్రహం, భగవద్గీతను తీసుకెళ్తుందట. ఈ ఏడాది జనవరిలో ఆమెకు వివాహం అయ్యింది. భర్త లండన్‌లో ఉద్యోగం. దీంతో ఆమె అక్కడికి బయల్దేరింది. అలా వివాహం అయిన మొదటిసారి.. ఆమె ప్రయాణంలోనూ వాటిని తీసుకెళ్లిందని, ప్రమాదంలో మరణించిందని ఆమె కుటుంబ సభ్యులు కన్నీళ్లతో చెప్పినట్లు ఆ ఆంగ్ల మీడియా కథనం ఇచ్చింది. మరోవైపు ఆ భగవద్గీత ఓ ఎయిర్‌హోస్టెస్‌దంటూ మరో కథనం వైరల్ అవుతోంది.

# నో పవర్.. నో థ్రస్ట్.. గోయింగ్ డౌన్

అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్‌పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి లండన్‌కు బయల్దేరిన ఎయిరిండియా విమానం కొన్ని సెకెన్లలోనే కూలిపోయిన సంగతి తెలిసిందే. విమానం కూలిపోక ముందు కాక్‌పిట్‌లో ఏం జరిగింది అనేది మాత్రం ఇంకా పూర్తిగా బయటకు రాలేదు అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్‌పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి లండన్‌కు బయల్దేరిన ఎయిరిండియా విమానం కొన్ని సెకెన్లలోనే కూలిపోయిన సంగతి తెలిసిందే. విమానం కూలిపోక ముందు కాక్‌పిట్‌లో ఏం జరిగింది అనేది మాత్రం ఇంకా పూర్తిగా బయటకు రాలేదు అయితే విమానం కూలిపోయే సమయంలో ఏటీసీతో పైలెట్ మాట్లాడిన మాటలు ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. ఏటీసీతో ఎయిరిండియా పైలెట్ చివరి సంభాషణ వైరల్ అవుతోంది. 'విమానంలో పవర్ లేదు. నో థ్రస్ట్. గోయింగ్ డౌన్.. మేడే.. మేడే.. మేడే..' అని పైలెట్ సుమత్ ఏటీసీకి చెప్పారు. ఈ సంభాషణ ఏటీసీలో రికార్డు అయింది. థ్రస్ట్ అంటే విమానాన్ని ముందుకు నడిపే శక్తి. ఇది విమానం ఇంజిన్‌లు లేదా ప్రొపెల్లర్‌ల ద్వారా ఉత్పత్తి అవుతుంది. థ్రస్ట్ అనే పదానికి తెలుగులో నెట్టడం అనే అర్థం కూడా ఉంది. దీంతో ఈ విమాన ప్రమాదంలో ఇంజిన్ లేదా ప్రొపెల్లర్‌ల వైఫల్యం కీలక పాత్ర పోషించినట్టు అర్థమవుతోంది. మొత్తం 242 మంది ప్రయాణికులతో వెళ్తున్న విమానం ఒక్కసారిగా కూలిపోయి మంటల్లో చిక్కుకుంది. భారీ ప్రాణనష్టం సంభవించింది. విమానం ఓ మెడికల్ కాలేజ్ మీద పడింది. ఈ దుర్ఘటనలో మృతుల సంఖ్య 274కు చేరింది. ఈ ప్రమాదంపై కేంద్ర పౌరవిమాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు శనివారం ఢిల్లీలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ ఘటనపై దర్యాప్తునకు ఆదేశించారు.ద



**మే డే కాల్‌కు శతాబ్దానికి పైగా చరిత్ర!**

సివిల్ ఏవియేషన్ రంగంలో మేడే అనే పదాన్ని మొదట 1920లో వాడారు. లండన్‌లోని క్రోయ్‌డన్ విమానాశ్రయంలో రేడియో ఆఫీసర్‌గా పనిచేసిన ఫ్రెడరిక్ స్టాన్లీ మాక్‌ఫోర్డ్ ఈ పదాన్ని మొదట ఉపయోగించినట్లు రికార్డుల్లో ఉంది. ఇది ఫ్రెంచ్ పదమైన మైడెర్‌కు సమానార్థకం. ఫ్రెంచ్‌లో మైడెర్ అంటే సహాయం చేయండి (హెల్ప్ మీ) అని అర్థం. 1923 నుంచి అంతర్జాతీయ రేడియో కమ్యూనికేషన్ వాడే పైలట్లు, సముద్రయానం చేసే మెరైన్ సిబ్బంది ఈ మేడే పదాన్ని వాడటం మొదలుపెట్టారు. అధికారికంగా మాత్రం సివిల్ ఏవియేషన్ రంగం 1927 నుంచి ఈ పదాన్ని స్వీకరించింది. అత్యవసర సమయాల్లో మేడేతోపాటు ఎస్ఓఎస్ పదాన్ని కూడా వాడుతుంటారు. కానీ, మేడే పదమే బాగా ప్రాచుర్యంలో ఉంది.

**మేడే కాల్ వస్తే..!**

ఎవరైనా పైలట్ నుంచి ఏటీసీకి మేడే కాల్ వచ్చిందంటే ఆ విమానం కూలిపోయే ప్రమాదంలో ఉందని అర్థం. వెంటనే ఏటీసీ అధికారులు అత్యవసరం కాని సేవలన్నింటినీ నిలిపేసి ఆ విమానాన్ని కాపాడేందుకు ప్రయత్నం మొదలు పెడతారు. సహాయం కోసం మేడే కాల్ ఇచ్చిన పైలట్ తన విమానం ఏ ప్రాంతంలో ఉంది? ఎంత ఎత్తులో ఉంది? ఎలాంటి ప్రమాదంలో ఉంది? విమానంలో ఎంతమంది ప్రయాణిస్తున్నారు అనే విషయాలు కూడా అందించాల్సి ఉంటుంది. దాన్ని బట్టి సహాయ చర్యలు ఎలా చేపట్టాలన్నది ఏటీసీ అధికారులు నిర్ణయిస్తారు. ఈ మేడే సిగ్నల్‌ను సాధారణంగా 121.5 మెగాహెడ్జ్, 243 మెగాహెడ్జ్‌లో పంపుతుంటారు. ఈ ఫ్రీక్వెన్సీలను ఏటీసీ అధికారులు అనుక్షణం పరిశీలిస్తుంటారు. కాగా, జూన్ 12వ తేదీ మధ్యాహ్నం లండన్ వెళ్లాల్సిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కాసేపటికే కూలి.. పేలిపోయింది. ఘటనలో విమానంలో ప్రయాణికులు, సిబ్బందితో పాటు జనావాసాలపై కూలి మరో 24 మంది మొత్తం 265 మంది మరణించారు. విమానంలోని ఒకే ఒక్క ప్రయాణికుడు ప్రాణాలతో బయటపడ్డాడు. ప్రమాదానికి కారణాలను తెలుసుకునేందుకు ఈ కేసును ప్రత్యేక బృందం దర్యాప్తు జరుపుతోంది.

# అక్రమ వలసదారులు.. వెనక్కి తగ్గిన ట్రంప్?

అమెరికావ్యాప్తంగా అక్రమ వలసదారుల కోసం కొనసాగుతున్న తనిఖీలు.. అరెస్టులు ఒక్కసారిగా నిలిచిపోయాయి. ఈ విషయంలో కోర్టు పరోక్షంగా ప్రభుత్వ చర్యలకు మద్దతు ప్రకటించింది. అయినప్పటికీ లాస్ ఏంజెల్స్ నిరసనలతోనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెనక్కి తగ్గినట్లు సమాచారం. అక్రమ వలసదారుల్ని గుర్తించి వెనక్కి పంపించేందుకు ట్రంప్ ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. ఈ క్రమంలో బలవంతపు తనిఖీలు, అరెస్టులు చోటు చేసుకుంటున్నాయి. ఈ పరిణామంతో లాస్ ఏంజెల్స్‌లో ఉవ్వెత్తున నిరసన జ్వాలలు ఎగసిపడ్డాయి. క్రమంగా అవి మిగతా ప్రాంతాలకు విస్తరించాయి. అయితే తాజాగా.. హెూటళ్లు, రెస్టారెంట్‌లు, వ్యవసాయ సంబంధిత పరిశ్రమల్లో సోదాలను ఆపేయాలంటూ ఇమ్మిగ్రేషన్ – కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కి ఆదేశాలు వెళ్లాయి. ఈ విషయాన్ని న్యూయార్క్ టైమ్స్ ప్రముఖంగా ప్రచురించగా.. ముగ్గురు ఉన్నత అధికారులు సైతం ధృవీకరించారు. అంతకు ముందు.. ట్రంప్ గురువారం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ "వలసదారులు ఎక్కువగా పనిచేస్తున్న ఈ ప్రాంతంలో వ్యాపార కార్యకలాపాలకు ఆటంకం కలగకుండా త్వరలోనే ఓ ఉత్తర్వును జారీ చేస్తాను" అన్నారు. ఈ నేపథ్యంలో లాస్ఏంజెలెస్ ప్రాంతంలోని వ్యవసాయ పరిశ్రమలు, హెూటళ్లు, రెస్టరంట్‌లలో సోదాలు నిలిపివేయాలని ఆయన ఆదేశించినట్లు తెలుస్తోంది. అక్రమ వలసదారులను అరెస్టు చేసేందుకు ఐసీఈ అధికారులు గత శుక్రవారం లాస్ఏంజెల్స్‌లోని డౌన్‌టౌన్‌లో సోదాలు ప్రారంభించడంతో





ఈ నిరసనలు ప్రారంభమయ్యాయి. క్రమంగా దేశమంతటా విస్తరిస్తుండడంతో .. లాస్ఏంజెల్స్‌లో భారీస్థాయిలో నేషనల్ గార్డ్‌లను మోహరింపునకు ట్రంప్ ఆదేశించారు. దీంతో ఉద్రిక్తతలు మరింత తీవ్రతరమయ్యాయి. ఈ నేపథ్యంలో నిరసనకారులను అడ్డుకునేందుకు మరో 2వేల మంది నేషనల్ గార్డులను మోహరించాలని ట్రంప్ ఆదేశాలు జారీ చేశారు. ట్రంప్ చర్యలను కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ న్యూసమ్, లాస్ ఏంజెలెస్ మేయర్ కరెన్ బాస్‌తోపాటు స్థానిక పోలీసు అధికారులు వ్యతిరేకించారు. గవిన్ దీనిపై ఫెడరల్ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. అధ్యక్షుడి ఆదేశాలు చెల్లవని న్యాయస్థానం తేల్చిచెప్పింది. అయితే.. ఫెడరల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వును తొమ్మిదో యూఎస్ సర్క్యూట్ కోర్టు ఆఫ్ అప్పీల్స్ తాత్కాలికంగా నిలిపివేసింది. ట్రంప్ నిర్ణయానికి పరోక్షంగా మద్దతు పలికింది. కోర్టు నిర్ణయంతో నేషనల్ గార్డు సిబ్బందికి అడ్డంకి తొలగిపోగా.. నిరసనకారులను ఎక్కడికక్కడ అరెస్టు చేయాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. ఆపై ఈ నిర్ణయానికి తాత్కాలిక బ్రేక్ వేస్తూ మళ్లీ ఉత్తర్వులు జారీ చేసింది.

## జీ-7 సదస్సుకు హాజరుకానున్న ప్రధాని




**ఢిల్లీ:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. సైప్రస్, కెనడా క్రొయేషియా దేశాలలో ఐదురోజులపాటు పర్యటించనున్నారని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ శనివారం అధికారికంగా వెల్లడించింది. సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడోలైడ్స్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ ఆ దేశంలో జూన్ 15–16 తేదీల్లో పర్యటించనున్నారు. ఏపర్యటనలో భాగంగా సైప్రస్ అధ్యక్షుడితో ఆయన చర్చలు జరపనున్నారు. దీనితోపాటు వ్యాపారవేత్తలను ఉద్దేశించి కీలక ప్రసంగం చేయనున్నారు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింతగా పెంచుకోవడం, మధ్యధరా ప్రాంతంతో భారత్ సంబంధాల బలోపేతం, యూరోపియన్ యూనియన్‌లతో సంబంధాలను మరింత పటిష్టం చేసే విధంగా ఇరు దేశాల మధ్య ఒప్పందాలు జరగనున్నాయి. అక్కడి నుంచి ప్రధాని మోదీ నేరుగా కెనడాకు వెళ్తారు. ఆ దేశ ప్రధాని మార్క్ కార్నీ ఆహ్వానం మేరకు జూన్ 16–17న కననాస్కిస్‌లో జరగనున్న జీ–7 సదస్సుకు హాజరుకానున్నారు. ఈ సదస్సులో ప్రధాని మోదీ పాల్గొనడం వరుసగా ఆరోసారి. ఇందులో భాగంగా జీ–7 దేశాధినేతలతో సమావేశం కానున్నారు. జీ–7 దేశాలలోని అంతర్జాతీయ సంస్థల అధిపతులతో ఇంధన భద్రత, కీలక అంతర్జాతీయ సమస్యలు, సాంకేతికత, ఆవిష్కరణలు, ముఖ్యంగా ఏఐతో అనుసంధానం, క్వాంటమ్ సంబంధిత అంశాల గురించి చర్చలు జరపనున్నారు. ప్రయాణంలో భాగంగా జూన్ 18న మోదీ ఐరోపాలోని క్రొయేషియాకు వెళ్లనున్నారు. ఆ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి.

## ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతి



**భోపాల్ :** మధ్యప్రదేశ్‌లోని బాలాఘాట్ జిల్లాలో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో ముగ్గురు మహిళలు ఉన్నారని పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. బాలాఘాట్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారంటూ నిఘా వర్గాల నుంచి పోలీసులు, భద్రతా దళాలకు సమాచారం అందింది. దీంతో ఆ అటవీ ప్రాంతంలో వారు సంయుక్తంగా కూంబింగ్ నిర్వహించారు. ఆ క్రమంలో భద్రతా బలగాలను మావోయిస్టులు గమనించడంతో.. వారిపైకి కాల్పులకు తెగబడ్డారు. దీంతో భద్రతా బలగాలు వెంటనే ఎదురు కాల్పులు జరిపాయి. మరోవైపు ఛత్తీస్‌గఢ్‌లోని అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు నిరంతరాయంగా కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఆ క్రమంలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో వందల మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో అగ్రనేతలు సైతం ఉన్నారు. అయితే ఈ కూబింగ్‌ను తట్టుకోలేక కొందరు మావోయిస్టులు సరిహద్దు రాష్ట్రమైన మధ్యప్రదేశ్‌లోని పలు జిల్లాలోకి మావోయిస్టులు ప్రవేశించారంటూ నిఘా వర్గాల వద్ద స్పష్టమైన సమాచారం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆ యా జిల్లాల్లో భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఇంకోవైపు 2026, మార్చి మాసాంతానికి దేశంలో మావోయిస్టులను నిర్మూలిస్తామని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా స్పష్టమైన ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలో వారి నిర్మూలన కోసం కేంద్రం వ్యూహాత్మకంగా ఆడుగులు వేస్తోంది. అయితే తాము చర్చలకు సిద్ధమని ఈ నేపథ్యంలో ఆపరేషన్ కగార్ ఆపాలంటూ మవోయిస్టులు చేసిన విన్నపాన్ని అటు కేంద్ర ప్రభుత్వం కానీ ఇటు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కానీ పరిగణలోకి తీసుకోకపోవడం గమనార్హం.

## 'దాడులు కొనసాగితే.. టెహ్రాన్ శిథిలమవుతుంది'



**ఇంటర్నెట్ డెస్క్:** ఆపరేషన్ రైజింగ్ లయన్ పేరుతో ఇరాన్‌లోని అణుస్థావరాలపై ఇజ్రాయెల్ దాడులు చేస్తున్న సంగతి తెలిసిందే. దీంతో ఇరాన్ సైతం ఇజ్రాయెల్‌పై ప్రతిదాడులు చేస్తోంది. తొలుత భారీ సంఖ్యలో డ్రోన్లను టెల్‌అవీవ్‌పైకి పంపిన టెహ్రాన్..ఆ తర్వాత వందల సంఖ్యలో క్షిపణులను ప్రయోగించింది. దీంతో ఆగ్రహానికి గురైన ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కాట్జ్ ఇరాన్‌పై తీవ్రంగా మండిపడ్డారు. ఇరాన్ తమ దేశంపై క్షిపణులను ప్రయోగించడం కొనసాగిస్తే.. టెహ్రాన్ తగలబడిపోతుందని హెచ్చరించారు. పౌర నివాసాలపై దాడులు చేసి..వారికి హాని తలపెట్టాలని చూస్తే..ఆ దేశం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఖమేనీ తన చర్యలతో తన దేశంలోని ప్రజలను ప్రమాదంలోకి నెట్టేస్తున్నారని అన్నారు.

**టెహ్రాన్‌పై దాడులకు వైమానిక దళం సిద్ధం: ఐడీఎఫ్**

ఇరాన్‌లోని పలు లక్ష్యాలపై తిరిగి దాడులు చేయడానికి తమదేశ వైమానిక దళం సిద్ధంగా ఉందని ఐడీఎఫ్ తెలిపింది. ఈ మేరకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొంది. ఇందుకోసం ఐడీఎఫ్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఇయాల్ జమీర్, ఇజ్రాయెల్ వైమానిక దళ చీఫ్ మేజర్ జనరల్ టోమర్ బార్ పరిస్థితులను అంచనా వేస్తున్నట్లు సమాచారం. కాగా టెల్‌అవీవ్‌పై టెహ్రాన్ చేస్తున్న దాడుల్లో ముగ్గురు ఇజ్రాయెల్ పౌరులు ప్రాణాలు కోల్పోయారు.

**ఆపరేషన్ రైజింగ్ లయన్.. ఇరాన్ కీలక అధికారులు మృతి**

అమెరికా, ఫ్రాన్స్, యూకే స్థావరాలపై దాడులు చేస్తాం: ఇరాన్

తాము ఇజ్రాయెల్‌పై చేస్తున్న దాడులను ఆపడానికి అమెరికా, యూకే, ఫ్రాన్స్ వంటి దేశాలు ఇజ్రాయెల్‌కు సహకరిస్తే పశ్చిమాసియాలోని ఆయా దేశాల స్థావరాలను, నౌకలను లక్ష్యంగా చేసుకుంటామని ఇరాన్ హెచ్చరించింది. తమపై దాడులకు పాల్పడుతున్న టెల్‌అవీవ్‌కు వాషింగ్టన్ మద్దతునిస్తుందని ఇప్పటికే ఇరాన్ అధికారులు ఆరోపించిన విషయం తెలిసిందే. కాగా అవన్నీ తప్పుడు ప్రచారాలని అగ్రరాజ్యం కొట్టిపడేసింది. ఆపరేషన్ 'రైజింగ్ లయన్' పేరుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ గురువారం అర్ధరాత్రి భీకరమైన దాడులు చేసింది. ఈ దాడుల్లో ఇరాన్‌కు చెందిన పలు కీలక మిలిటరీ అధికారులు, అణుశాస్త్రవేత్తలు మృతి చెందారు. దీనికి ప్రతీకారంగా ఇరాన్ కూడా భారీ దాడులకు దిగింది. శుక్రవారం అర్ధరాత్రి టెల్ అవీవ్, జెరూసలెం లక్ష్యంగా ఇరాన్ మిస్సైళ్లతో విరుచుకుపడింది. ఆయా ప్రాంతాల్లో డజన్ల కొద్దీ క్షిపణి దాడులు చేసింది. శనివారం ఇరుదేశాలు మళ్లీ ఒకదానిపై ఒకటి డ్రోన్లతో విరుచుకుపడ్డాయి

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.